ప్రజాపక్షం
6th ANNIVERSARY
22nd October

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 27, సంచిక: 110 | శుక్రవారం | 04-10-2024 | హైదరాబాద్ | Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | ఖమ్మం : 12+8 | కరీంనగర్ : 12+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00


### పంచాయతీ ఓటర్ల తుది జాబితా..

గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు వేగవంతం చేసింది. ఇందు కోసం తాజాగా పంచాయతీల ఓటర్ల తుదిజాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. రాష్ట్రంలోని 12,867 గ్రామ పంచాయతీల్లో 1,13,722 వార్డులు ఉండగా, వాటిల్లో 1,67,33,584 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొంది. పంచాయతీ ఓటర్లలో 82,04,518 మంది పురుషులు ఉండగా మహిళా ఓటర్లు 85,28,573 మంది, ఇతరులు 493 మంది ఓటర్లు ఉన్నట్లు స్పష్టం చేసింది.



జైళ్ళల్లో కుల ప్రాతిపదికపై

## శ్రమ విభజన వద్దు

అగ్రవర్ణాలకు వంటపని, అణగారినవర్గాలకు కడిగేపనులా?

మూడు నెలల్లో జైలు నిబంధనలు మార్చాలి

11 రాష్ట్రాలకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు

**న్యూఢిల్లీ :** రాష్ట్రాల జైళ్ళలో కుల ఆధారిత వివక్షను ప్రోత్సహించే జైళ్ళ నిబంధనావళినిలోని నిబంధనలను సుప్రీంకోర్టు బుట్టదాఖలు చేసింది. మూడు నెలల్లోగా కొత్త నిబంధనలను రూపొందించాలని రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీచేసింది. దాదాపు 11 రాష్ట్రాలలోని జైళ్ళ నిబంధనావళిలో ఈ విధమైన వివక్షను ప్రోత్సహించే సూచనలు ఉన్నాయి. కులం ప్రాతిపదికపై ఖైదీలకు ప్రత్యేక వార్డులు కేటాయించే విధానం ఇప్పటివరకూ అమలు చేస్తున్నారు. ఒకే కులానికి చెందిన ఖైదీలను ఒకే చోట ఉంచుతున్నారు. పనుల కేటాయింపులోను, ఖైదీలను వేరు చేసి గ్రూపులుగా ఉంచడంలో కూడా ఈ కులం ఆధారిత నిబంధనలను అమలు చేస్తున్నారు. "ఈ విధమైన వివక్షను నివారించడానికి రాష్ట్రానికి సానుకూలమైన బాధ్యతలు నిర్వర్తించాలి" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ సారథ్యానగల ధర్మాసనం స్పష్టం చేసింది. జైళ్ళల్లో కడిగే పనులు, శుభ్రం చేసేపనులను అణగారిన కులాలకు, వంటలు చేసే పనులను అగ్ర కులాలకు కేటాయించడం తరువాయి 2లో

# శుభ్రం చేయొద్దా?

## మూసీని అడ్డంపెట్టుకుని ఎంతకాలం బతుకుతారు



- కెటిఆర్, హరీశ్‌రావు, సబిత, కెవిపి ఫాంహౌస్‌లను కూల్చేయొద్దా ?
- పేదలను అడ్డంపెట్టుకుని ధర్నాలు చేస్తున్నారు : మీ భరతం పడతాం
- మూసీనది ప్రక్షాళనపై అఖిలపక్షానికి సిద్ధం
- బిఆర్‌ఎస్ నేతలు దోచుకున్న సొమ్ములో రూ.500 కోట్లు 'మూసీ' పేదలకు పంచాలి
- పార్టీ మారినా ఈటలకు పాతవాసన పోలేదు
- ప్రధాని మాత్రం సబర్మతిని శుభ్రం చేసుకోవచ్చా?
- ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్‌రెడ్డి ధ్వజం

ప్రజాపక్షం/హైదరాబాద్

ప్రధాని నరేంద్రమోదీ సబర్మతి రివర్‌ను శుభ్రం చేసుకోవచ్చు. మనం మాత్రం మూసీని శుభ్రం చేసుకోవద్దా? అంటూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కెటిఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, కెవిపి రామచంద్రరావులకు చెందిన ఫాంహౌస్‌లను కూల్చేయవద్దా అని నిలదీశారు. 'ఒకే రాష్ట్రం ఒకే కార్డు' పేరిట పైలట్ ప్రాజెక్టు సికింద్రాబాద్‌లో గురువారం జరిగిన కుటుంబ డిజిటల్ కార్డుల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. దీనికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ నగర జిహెచ్‌ఎంసి మేయర్ విజయలక్ష్మి, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హాజరయ్యారు. బలిసినోళ్ల డ్రైనేజీ మొత్తం ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లలో కలుస్తోందని, ఆ నీటిని ఇప్పుడు హైదరాబాద్ నగర ప్రజలు తాగాలా? అని ప్రశ్నించారు. వారి ఫామ్ హౌస్‌లను కూల్చుతామనే పేదలను అడ్డుపెట్టుకొని ధర్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మూసీని అడ్డం పెట్టుకొని ఎంతకాలం బతుకుతారు, మీ భరతం పట్టడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కూల్చివేతలపై వెనక్కి తగ్గబోమని, ఇలాగే కొనసాగిస్తామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారం కోల్పోయాక బిఆర్‌ఎస్ నేతలు విచక్షణ లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 30 వేలమందికి ఉద్యోగాలు ఇచ్చామని, డిసెంబర్‌లోపు మరో 30 వేలమందికి ఇస్తామన్నారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్, వరద సమస్యను పరిష్కరించేందుకు తాము చర్యలు చేపడుతుంటే బావ, బావమరిది తమపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిరాయి మనుషులతో వారు చేసే హడావుడిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. పదేళ్లు బిఆర్‌ఎస్ నేతలు దోచుకున్న సొమ్ము వాళ్ల పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయని విమర్శించారు. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్‌ఎస్‌ను డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు చెప్పులు కూడా లేని వారికి, ఇప్పుడు వారి పార్టీ ఖాతాలోకి మాత్రం రూ.1,500 కోట్లు వచ్చాయని విమర్శించారు. ఈటల రాజేందర్ ఎంపిగా గెలిచావు కదా, మేం మూసీ అభివృద్ధి చేసుకోవద్దా?, ప్రధాని నరేంద్ర మోదీ సబర్మతిని శుభ్రం చేసుకోవచ్చా అని ప్రశ్నించారు. చిన్న పాటి వర్షంతో మునిగిపోతున్న తరువాయి 2లో

### ఫ్యామిలీ కార్డుతో ఎక్కడైనా రేషన్

సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఫ్యామిలీ కార్డు ఉంటే చాలు రేషన్ ఎక్కడైనా తీసుకోవచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఈరోజు నుంచి 119 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ చేపడుతున్నామన్నారు. కొంతమందికి రేషన్ కార్డుకి, ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు తేడా తెలియకపోవడం దురదృష్టకరమన్నారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో వివిధ శాఖల సమాచారమంతా ఒకే కార్డులో పొందుపరుస్తామన్నారు. 30 శాఖల సమాచారం ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ఒక్క క్లిక్‌తో అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. 'వన్ స్టేట్ వన్ కార్డు' విధానంతో ప్రభుత్వం ముందుకెళుతోందన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ కూడా పొందుపరుస్తామన్నారు. అమలులో సమస్యలు గుర్తించేందుకు ఈరోజు పైలట్ ప్రాజెక్టును చేపడుతున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టులో వచ్చే సమస్యల ఆధారంగా పరిష్కారాలతో ముందుకెళతామన్నారు. ప్రతీ నియోజకవర్గానికి ఒక ఆర్‌డిఓ స్థాయి అధికారిని పర్యవేక్షణ అధికారిగా నియమిస్తున్నామన్నారు.

పేదల ఇళ్లపై గడ్డపార దిగితే

### కాంగ్రెస్ సర్కార్ గద్దె కూలడం ఖాయం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ప్రజాపక్షం /హైదరాబాద్



పేదల ఇళ్లపై గడ్డపార దిగితే ...కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె కూలడంఖాయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గురువారం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ఈ రెండు పార్టీ దొందు.. దొందేనన్నారు. గత సిఎం కెసిఆర్ తరువాయి 2లో



### బిసి కులగణనకు సిద్ధంగా ఉన్నాం

ప్రభుత్వం నుంచి 'టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్' అందగానే ప్రారంభిస్తాం

రెండు నెలల్లో ప్రక్రియ పూర్తి

'ప్రజాపక్షం' ఇంటర్వ్యూలో బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ 03

సమంతపై వ్యాఖ్యలు

## వెనక్కి తీసుకుంటున్నా..

కెటిఆర్ విషయంలో తగ్గేదే లేదు : మంత్రి కొండా సురేఖ

కెసిఆర్‌ను కెటిఆర్ ఏదో చేశారంటూ మరో సంచలన వ్యాఖ్య



ప్రజాపక్షం/హనుమకొండ/గజ్వేల్

సినీ నటి సమంతపై తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని రాష్ట్ర అటవీ,పర్యావరణం,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం నగరంలో జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ తాను చేసిన వ్యాఖ్యలు నాగార్జున కుటుంబంతో పాటు సమంతను బాధ పెట్టినట్లు వస్తున్న వార్తలపై స్పందిస్తూ కేటీఆర్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం వల్లే తరువాయి 2లో

మంత్రి కొండా సురేఖపై

### నాగార్జున పరువు నష్టం దావా



**హైదరాబాద్:** సినీ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబాన్ని, వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నాగార్జున ఆమెపై పరువు నష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠ దెబ్బతీసేలా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ నాంపల్లి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మరోవైపు మంత్రి సురేఖ వ్యాఖ్యలపై చిత్ర పరిశ్రమ వర్గాలు మండిపడ్డాయి. బాధ్యతాయుతమైన పదవిలో ఒక మహిళా మంత్రిగా ఉండి, తరువాయి 2లో

రైతులందరికీ బేషరతుగా

## రుణమాఫీ చేయాలి

సిఎం రేవంత్‌రెడ్డికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి లేఖ

ప్రజాపక్షం /హైదరాబాద్



కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ భేషరతుగా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని కోరారు. ఈమేరకు గురువారం చాడ వెంకటరెడ్డి సిఎంకు ఓ లేఖ రాశారు. రైతుల రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వ విధించిన ఆంక్షల కారణంగా రుణమాఫీకి నోచుకోక లక్షలాది మంది రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు.అనేక కుటుంబాలు వేర్వేరుగా ఉంటు, ఆస్తులు సైతం పంపకాలు చేసుకుని బ్యాంకుల ద్వారా రుణాలు కూడ తీసుకోవడం జరిగిందన్నారు.అయితే ప్రభుత్వం మాత్రం రుణమాఫీకి సంబంధించి రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధన విధించడంఅసంబద్ధ నిర్ణయమన్నారు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం తరువాయి 2లో

ఇజ్రాయెల్ దుశ్చర్యను వ్యతిరేకిస్తూ.. పాలస్తీనాకు సంఘీభావంగా

## 7న వామపక్షాల నిరసన

ప్రజాపక్షం / హైదరాబాద్

గాజాలో ఇజ్రాయెల్ మారణకాండకు నిరసనగా ఈ నెల 7వ తేదీన 'నిరసన దినం' పాటించనున్నట్లు వామపక్ష పార్టీలు ప్రకటించాయి. గాజాలో ఇజ్రాయెల్ మారణకాండకు పాల్పడి ఈ నెల 7వ తేదీ నాటికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఆ రోజున నిరసన దినం పాటించాలని వామపక్ష పార్టీల కేంద్ర కమిటీలు పిలుపునిచ్చాయి. ఈ పిలుపు మేరకు ఇజ్రాయెల్ దుశ్చర్యకు వ్యతిరేకంగా, పాలస్తీనాకు సంఘీభావంగా రాష్ట్ర వ్యాపితంగా జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వామపక్షాల రాష్ట్ర కమిటీలు తెలిపాయి. ఈ మేరకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జెవి చలపతిరావు, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, సిపిఐ(ఎంఎల్) తరువాయి 2లో

సైబర్ నేరగాళ్ల

## నయా దందా

యువకులకు బంపర్ జాబ్ ఆఫర్..

ప్రజాపక్షం/హైదరాబాద్

సైబర్ నేరగాళ్లు తమ నేర పంథాను రాకెట్ కంటే స్పీడ్‌గా మార్చుకుంటూ పోతున్నారు. వెలుగు చూస్తున్న సైబర్ నేరగాళ్ల కొత్త కొత్త నేర పంథాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించేలోపే.. మరో కొంత నేర తంతుకు శ్రీకారం చుడుతున్నారు. ఇది తెలియని కొందరు అత్యాశకు పోయి వారి చేతిలో మోసపోతున్నారు. నేరం ఒకటి కాదు రెండు కాదు.. తరువాయి 12లో

## 'నిఘా' రాబందు!

పక్షి కాలికి జిపిఎస్ ట్రాకర్



ప్రజాపక్షం/భద్రాచలం

కాలికి జిపిఎస్ ట్రాకింగ్, కెమెరాతో తిరుగుతున్న రాబందును ఎట్టకేలకు చర్ల అటవీ అధికారులు గురువారం పట్టుకుని తమ ఆధీనంలో ఉంచుకున్నారు. దానికి జిపిఆర్‌ఎస్ ట్రాకింగ్, కెమెరా ఉండటం తీవ్ర అశ్చర్యానికి గురిచేస్తోంది. వివరాల ప్రకారం, భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని చర్ల మండలంలో గత మూడు రోజుల క్రితం ఒక రాబందు సంచరించింది. ఎక్కడి నుంచి వచ్చిందో గాని ఏకలవ్య విద్యాలయం గుట్ట ప్రాంతానికి చేరుకుని ఎగరలేక కూర్చిండిపోయింది. ఎన్ని కిలోమీటర్ల మేరా ప్రయాణించిందో గానీ ఎగరలేని పరిస్థితుల్లో అలిసిపోయి అక్కడ వాలింది. దీనిని గమనించిన స్థానికులు కోడి మాంసం, ఇతర ఆహారం, మంచినీటిని అందించారు. అది తింటున్న క్రమంలో రాబందును వీడియోలు, ఫొటోలు తీశారు. సేదతీరిన అది శక్తిని పుంజుకుని ఎగిరిపోయింది. కాగా అది ఎగిరిపోయిన కొద్ది సేపటి తరువాయి 12లో






రష్యా ప్రయోగించిన 'గ్లైడ్ బాంబ్'ధాటికి ధ్వంసమైన ఓఅపార్ట్‌మెంట్‌లో రెండు అంతస్థులు. ఉక్రేన్‌పై రష్యాదాడులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజాగా రష్యా ప్రయోగించిన 'గ్లైడ్ బాంబ్' ఉక్రేన్‌లోని రెండో అతి పెద్ద నగరమైన ఖర్కీవ్‌లో ఒక అపార్ట్‌మెంట్‌ను తాకింది. దీని ధాటికి అపార్ట్‌మెంట్ మూడు,నాలుగు అంతస్థుల్లో మంటలుచెలరేగాయి. భవనం పాక్షికంగా ధ్వంసమైంది.12 మంది గాయపడినట్టు స్థానిక మీడియా ప్రకటించింది. రష్యా సరిహద్దుకు సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఖర్కీవ్ ఉంది.



తైవాన్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలకు కారణమైన 'క్రథాన్' తుపాను గురువారం మధ్యాహ్నం 12.40 గంటల ప్రాంతంలో, సియాం గాంగ్ జిల్లా వద్ద తీరం దాటింది. కేంద్రీయ వాతావరణ పరిపాలనా విభాగం (సిడబ్ల్యుఎ) ప్రకటనను అనుసరించి, ఈ తుపాను గంటకు 8 కిలోమీటర్ల వేగంతో తైవాన్ నైరుతి దిశగా ప్రయాణిస్తున్నది. కాగా, తుపాను ప్రభావంతో గంటకు 126 నుంచి 162 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. తుపాను వల్ల ఇద్దరు మృతి చెందారు. ఆస్తి నష్టంపై ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు. కాగా, పింగ్‌టుంగ్ కౌంటీ, కవోషియుంగ్ ప్రాంతాల్లో సుమారు 51,000 ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని తైవాన్ పవర్ కంపెనీ (సిఎస్ఎ) ప్రకటించిది. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడానికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపింది.

# సెంట్రల్ బీరూట్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడి

## ఏడుగురు మృతి.. ఒక అపార్ట్‌మెంట్ పాక్షికంగా ధ్వంసం





**బీరూట్:** సెంట్రల్ బీరూట్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడి జరిపింది. ఈ ఘటనలో ఒక అపార్ట్‌మెంట్ పాక్షికంగా ధ్వంసంకాగా, ఏడుగురు మృతి చెందారు. వీరంతా హిజ్బొల్లా మద్దతుదారులుగా ఇజ్రాయెల్ ప్రకటించింది. పౌరులను లక్ష్యంగా చేసుకొని దాడులు జరుగుతున్నాయని లెబనాన్ ఆరోపించింది. తాజాగా దాడికి గురైన అపార్ట్‌మెంట్ బీరూట్ నడిబొడ్డున ఉంది. ఐక్యరాజ్య సమితి కార్యాలయం, ప్రధాన మంత్రి కార్యాలయం, పార్లమెంటు భవనాలకు సమీపంలో ఉన్న అపార్ట్‌మెంటుపై వైమానిక దాడి జరగడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కనీసం ముందస్తు హెచ్చరికలు కూడా లేకుండా ఇజ్రాయెల్ దాడులకు పాల్పడడాన్ని తప్పుపడుతున్నారు.

అయితే, హిజ్బొల్లా మద్దతుదారులు, కీలక వ్యక్తులు నివాసం ఉంటున్న ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకున్నామని, జనావాసాలపై దాడులు జరపడం లేదని ఇజ్రాయెల్ సైనికాధికారులు ప్రకటించారు. దక్షిణ లెబనాన్‌లో హిజ్బొల్లాతో జరిగిన దాడిలో ఎనిమిది మంది ఇజ్రాయెల్ సైనికులు మృతి చెందారని, ఆ వెంటనే సెంట్రల్ బీరూట్‌పై దాడి జరిగిందని అంటున్నారు. అంతేగాక, ఇరాన్ క్షిపణి దాడులకు పాల్పడిన తర్వాత, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులను మరింత ముమ్మరం చేసింది. అమీతుమీ తేల్చుకుంటామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు మరోసారి హెచ్చరించారు. ఇలావుంటే, యెమెన్‌లోని ఇరాన్ మద్దతుగల హౌతీ తిరుగుబాటుదాలురు బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత టెల్‌అవీవ్ వద్ద రెండు డ్రోన్లను ప్రయోగించారని ఇజ్రాయెల్ వర్గాలు పేర్కొన్నాయి. జనసమ్మర్ధంగా ఉండే మెట్రోపాలిటన్ ప్రాంతంలో ఈ డ్రోన్లను గుర్తించామని వివరించాయి. వాటిలో ఒకదానిని అక్కడే కూల్చివేశామని, మరొకటి మధ్యధరా సముద్రంలో కూలిందని ఈ వర్గాలు పేర్కొన్నాయి. ఇలావుంటే, మూడు నెలల క్రితం గాజా స్ట్రిప్‌లో జరిగిన వైమానిక దాడిలో హమాస్ సీనియర్ నాయకుడు రావి ముష్తాహా, మరో ఇద్దరు కమాండర్లను మృతి చెందారని ఇజ్రాయెల్ గురువారం పేర్కొంది. గత ఏడాది అక్టోబర్ ఏడున ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి సూత్రధారిగా ముష్తాహాను పేర్కొంటున్నారు. అయితే, అతని మరణ వార్తను హమాస్ ఇంకా ధ్రువీకరించలేదు. హమాస్ అగ్రనేత యాహ్యా సిన్వార్‌కు ముష్తాహా అత్యంత సన్నిహితుడు. సిన్వార్ ప్రస్తుతం గాజాలోని ఓ అజ్ఞాత ప్రాంతంలో ఉన్నాడని ఇజ్రాయెల్ అనుమానిస్తున్నది.

# భయాందోళనలో లెబనాన్ ప్రజలు



**బీరూట్ :** లెబనాన్‌పై వరుస దాడులతో ఇజ్రాయెల్ విరుచుకుపడుతున్నది. ఈ దాడుల నేపథ్యంలో లెబనాన్‌లోని ప్రజలు, ముఖ్యంగా బీరూట్‌వాసులు భయాందోళనలతో రోజులు వెళ్లదీస్తున్నారు. ఉత్తర ఇజ్రాయెల్‌పైకి లెబనాన్ సుమారు 250 రాకెట్లు ప్రయోగించిన కారణంగా, ప్రతీకార దాడులకు దిగినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించిది. హిజ్బొల్లా పట్టు ఉన్న ప్రాంతాల నుంచి దూరం వెళ్లిపోయిన వారిని తిరిగి రావద్దని కూడా హెచ్చరించింది. హిజ్బొల్లా బలంగా ఉన్న దక్షిణ బీరుట్లోని దహియా ప్రాంతంపైనా ఇజ్రాయెల్ దాడులను ముమ్మరం చేసింది. ఈ స్థావరాలపై మరిన్ని దాడులు తప్పవని ఇజ్రాయెల్ ప్రకటించడం, స్థానిక ప్రజల ఆందోళనను పెంచుతున్నది. లెబనాన్‌లోని మరిన్ని బలగాలనుపంపేందుకు ఇజ్రాయెల్ సమాయత్తమవుతున్నది సమాచారం. గత వారం బీరుట్‌లో జరిగిన దాడుల్లో హిజ్బొల్లా చీఫ్ ససన్ నస్రల్లా మృతి చెందగా, ఆమె కుమార్తె కూడా చనిపోయినట్టు చెప్తున్నారు. కాగా, నస్రల్లా అల్లుడు హసన్ జాపర్ అల్ ఖాసిర్ కూడా మృతి చెందాడని స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇలావుంటే, ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న పోరులో తమ పౌరుడు మృతి చెందినట్టు అమెరికా ప్రకటించింది. వాషింగ్టన్ మిచిగాన్‌లోని డియర్బోర్న్‌కు చెందిన కమెల్ అహ్మద్ జావేద్ మరణించాడని తెలిపింది.

# పొంచివున్న మూడో ప్రపంచ యుద్ధం

## డొనాల్డ్ ట్రంప్




**వాషింగ్టన్:** ఇజ్రాయెల్–ఇరాన్–లెబనాన్ పరిస్థితి చూస్తూవుంటే, మూడో ప్రపంచ యుద్ధం మొదలుకావడానికి ఎంతోదూరం లేదనిపిస్తున్నదని అమెరికా మాజీ అధ్యక్షుడు, ఈసారి అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ తరపున పోటీ చేస్తున్న డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. అక్కడ నెలకొన్న పరిస్థితులను నివారించడంలో విఫలమయ్యారంటూ అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధ్యక్ష పదవికి డెమోక్రాటిక్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అమెరికా వైస్‌ప్రెసిడెంట్ కమలా హారిస్‌ను కూడా ట్రంప్ విమర్శించారు. అమెరికాకు సరైన నాయకత్వం లే దని ఆయన విమర్శించారు. అసలు ఉనికిలోలేని ఒక వ్యక్తి తమకు అధ్యక్షుడిగా ఉన్నాడంటూ బైడెన్‌పై విమర్శలు సంధించారు. కమల కూడా ఎన్నికల్లో ఖర్చు చేయడానికి నిధుల సేకరణలో తీరకలేకుండా ఉన్నారని, ప్రపంచంలో చోటు చేసుకుంటున్న ఆందోళనకరమైన పరిణామాలను ఆమె పట్టించుకోవడం లేదని ట్రంప్ ఆరోపించారు. తాను అధ్యక్షుడిగా ఉన్న కాలంలో ఇరాన్ ఏ ఇతర దేశంపై దాడి చేసే సహసానికి పూనుకోలేదని వ్యాఖ్యానించారు.

# ఉగ్రసంస్థగా ఐఆర్‌జిసి

## భద్రతామండలిలో ఇజ్రాయెల్ డిమాండ్



**న్యూయార్క్:** ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ సెంటర్ (ఐఆర్‌జిసి)ని ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని భద్రతా మండలిలో ఇజ్రాయెల్ డిమాండ్ చేసింది. హత్యలు, మారణకాండతో ఐఆర్‌జిసి అరాచకాలు సృష్టిస్తున్నదని, ఉగ్రవాద కార్యకలాపాలను కొనసాగిస్తున్నదని సెక్యూరిటీ కౌన్సిల్‌లో ఇజ్రాయెల్ ప్రతినిధి డానీ డానన్ ఆరోపించారు. తమ దేశానికి చెందిన 101 మంది పౌరులు సుమారు ఏడాది కాలంలో హమాస్ చెరలోనే ఉన్నారని గుర్తుచేశారు. వారిని విడుదల చేసేవరకూ వెనక్కు తగ్గబోమని, గాజాలో తమ దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణి దాడి జరపడంపై భద్రతా మండలిలో చర్చ జరిగింది. తమ దేశంపై ఇరాన్ దాడికి వ్యతిరేకంగా ఇజ్రాయెల్ తీర్మానాన్ని ప్రవేశపెటిటంది. స్విట్జర్లాండ్ అధ్యక్ష వహించిన భద్రతా మండలిలో ఈ తీర్మానంపై ఐక్యరాజ్య సమితి సెక్రెటరీ జనరల ఆంటానియో గుటెరస్ ప్రసంగించారు. పశ్చిమాసియాలో శాంతి నెలకొనాలని, గాజా, లెబనాన్‌లలో కాల్పుల విరమణ జరగాలని ఆయన కోరారు. ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికా సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాయి. కాగా, గాజా, లెబనాన్‌లలో దురాక్రమణను నిలిపివేసేలా అంతర్జాతీయ సమాజం ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తీసుకురావాలని రష్యా పిలుపునిచ్చింది. లెబనాన్‌లో పేజర్లు, వాకీటాకీల పేలుళ్ల నుంచి, తాజాగా భూతల దాడుల వరకూ అనేక అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని రష్యా ఆందోళన వ్యక్తంచేసింది. ఇరాన్ ప్రతినిధి అమీర్ సయీద్ ఇర్వానీ మమాట్లాడుతూ ఇజ్రాయెల్‌కుఅమెరికా, బ్రిటన్ మద్దతు ఉందని ఆరోపించారు. ఈ మూడు దేశాల కారణంగానే పశ్చిమాసియాలో అశాంతి నెలకొందని విమర్శించారు. ఇజ్రాయెల్ సైన్యం హతమార్చిన హమాస్ నేత హనియేను తమ దేశ ప్రత్యేక అతిథిగాఆయన అభివర్ణించారు.సిరియా,లెబనాన్‌లపై ఇజ్రాయెల్ దురాక్రమణ చేస్తున్నదనని ఇర్వానీ ఆరోపించారు. ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులను కూడా ఆయనతన ప్రసంగంలో ప్రస్తావించారు. ప్రాంతీయ భద్రత తమకు అత్యంత కీలకమని,ఆక్రమంలోనే దాడి చేశామని వివరరించారు. ఐక్యరాజ్య సమితిలో లెబనాన్ ప్రతినిధి, ఆ దేశ ఉపాధ్యక్షుడు డాక్టర్ అమల్ ముదాల్ అలీ మాట్లాడుతూ ఇజ్రాయెల్ దాడులను ప్రముఖంగా ప్రస్తావించారు. ముందస్తు హెచ్చరికలు లేకుండా దాడులు చేస్తున్నదని, జనావాసాలపై బాంబులు కురిపిస్తున్నదని విమర్శించారు. యుద్ధాన్ని తాము కోరుకోవడం లేదన్నారు. తమపై జరుగుతున్న దురాక్రమణను ఆపాలని, 1996, 2006 నాటి ఊచకోతలు పునరావృతం కాకూడదన్నారు.1701 తీర్మానం ఖచ్చితంగాఅమలయ్యేలా ఐక్యరాజ్య సమితి చూడాలని కోరారు. ఇజ్రాయెల్ భూతల దాడుల వల్ల ఆందోళనకరమైన పరిస్థితులు నెలకొన్నాయని చైనా పేర్కొంది. ఇజ్రాయెల్‌ను నిలువరించకపోతే, ఆస్తిప్రాణ నష్టాలు జరుగుతాయని పేర్కొంది.

## 7న వామపక్షాల నిరసన

(మొదటి పేజీ తరువాయి)

లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ రాజా, ఆర్ఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి ఎ.జానకి రాములు, ఎస్‌యుసిఐ(సి) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.మురహరి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి బి.సురేందర్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సామ్రాజ్యవాద అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణపూరిత యుద్ధ దాడులతో పాలస్తీనా అతలాకుతలం అయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశ్యపూర్వకంగానే పాఠశాలలు, ఆసుపత్రులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ ఈ దాడులకు పాల్పడిందన్నారు. అత్యంత క్రూరమైన యుద్ధం వల్ల దాదాపు 41వేల మంది పాలస్తీయన్లు మరణించారని, వీరిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలు సమిధలయ్యారని తెలిపారు. వీరే కాకుండా భవనాలు, పాఠశాలల కింద మరో 10 వేల మంది సమాధి అయ్యారన్నారు. ఇజ్రాయెల్ పౌరులు హత్యలు, అత్యాచారాలు, దాడులు, కిడ్నాప్‌లు వంటి అత్యంత హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని, దాడులు ఆపాలని అంతర్జాతీయ న్యాయస్థానం కోరినప్పటికీ ఇజ్రాయిల్ పెడచెవిన పెట్టడం గర్హనీయమని వారు పేర్కొన్నారు.

## నాగార్జున పరువు నష్టం దావా

(మొదటి పేజీ తరువాయి)

మరో మహిళ పేరు ప్రస్తావించడం, రాజకీయాలతో సంబంధం లేని అక్కినేని కుటుంబాన్ని వివాదంలోకి లాగడం సరైనది కాదంటూ సామాజిక మాధ్యమాల వేదికగా వరుస పోస్టులతో నిరసన వ్యక్తం చేశారు. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్స్(మా) అధ్యక్షుడు మంచు విష్ణు స్పందిస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు.

## వెనక్కి తీసుకుంటున్నా..

(మొదటి పేజీ తరువాయి)

భావోద్వేగంతో మొన్న తాను గాంధీభవన్ లో మాట్లాడాల్సి వచ్చిందన్నారు. ఈ క్రమంలో కేటీఆర్ గతంలో వ్యవహరించిన తీరు, మహిళలను చులకనగా చూసిన విధానం, ఆయన క్యారెక్టర్ గురించి విమర్శలు చేయాల్సి వచ్చిందన్నారు. ఆ సందర్భంలో తనకు ఇంకెవరిపైనా ద్వేషంగానీ కోపంగాని లేవు అని, అనుకోని ఆ సందర్భంలో ఒక కుటుంబం గురించి విమర్శ చేయడం, అది అనుకోకుండా తన నోటి నుండి వచ్చిందన్నారు. ఆ కుటుంబం ట్వీట్ చూసిన తర్వాత తాను చాలా బాధపడ్డానని, తాను ఏ విషయంలోనైతే బాధపడుతున్నానో ఆ విషయంలోనే నేను ఇంకొకరిని నొప్పించాను అని తెలిసి రాత్రి నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటూ ట్వీట్ చేశాను అని వివరించారు. తనకు జరిగిన అవమానం, బాధ ఇంకొకరికి జరగకూడదని భేషరతుగా తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నానని, కానీ కెటిఆర్ విషయంలో తగ్గేదే లేదు అని స్పష్టం చేశారు. తన విషయంలో క్షమాపణ కెటిఆర్ చెప్పి తీరాల్సిందేనని, తను క్షమాపణ చెప్పకుండా నన్నే క్షమాపణ చెప్పాలనడం దొంగే దొంగ అన్నట్లుంది అని, కెటిఆర్ విషయంలో మాత్రం ఏ మాత్రం తాను వెనక్కి తగ్గేది లేదని చెప్పారు.

**ఇదిలా ఉండగా...** రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడిగా, గజ్వేల్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న కెసిఆర్ కనిపించకపోతుండగా, అధికారకాంక్షతో ఉన్న కేటీఆర్ ఆయనను అడ్డు తొలగించుకున్నాడేమో...? అన్న అనుమానం వస్తుందని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైన ఆమె తోటి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్న ప్రభాకర్ సమక్షంలో ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే గజ్వేల్ నియోజకవర్గంలో గత పది నెలలుగా కనిపించని కెసిఆర్ అసెంబ్లీలో సైతం అంతంత మాత్రం గానే పాల్గొన్నట్లు తెలిపారు. గజ్వేల్ ప్రాంతంలోని పేదలకు అందించాల్సిన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు కెసిఆర్ సమయం ఇవ్వని కారణంగానే ఇవ్వలేకపోతుండగా, గజ్వేల్ పోలీస్ స్టేషన్లో కేసిఆర్ కనిపించడం లేదని ఫిర్యాదు చేయాలని డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డికి సూచించారు.



## శుభ్రం చేయొద్దా?

(మొదటి పేజీ తరువాయి)

నగరాన్ని సంరక్షించేందుకు నడుం బిగించామన్నారు. మూసీ మురికి, దోమలతో అక్కడి ప్రజలు జీవచ్ఛవంలా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ఎంపి ఈటల రాజేందర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గర నుంచి ఏం తీసుకువస్తారో చెప్పాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కెటిఆర్, హరీశ్ రావులు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటల మాట్లాడుతున్నారని విమర్శించారు. పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదని విమర్శించారు. మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇళ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళ్దాం రండి, నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు, బిఆర్ఎస్, బిజెపి నాయకులు రావాలన్నారు. నగరంలో చెరువులు, ఆక్రమణల లెక్క తీద్దాం రండి, వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయని అన్నారు. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయన్నారు.

**మూసీపై అఖిలపక్ష సమావేశానికి సిద్ధం..** బిజెపి, బిఆర్ఎస్ నేతలకు సూచనలు చేస్తున్నామని, తాగునీరు అందించే చెరువుల్లో ఫాంహౌస్‌లు కట్టుకున్నారన్నారు. కెటిఆర్, హరీశ్ రావు సెక్రటేరియట్‌కు రావాలన్నారు. మూసీపై అఖిలపక్ష సమావేశానికి సిద్ధమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రభుత్వం పేదల కన్నీళ్లు చూడదలచుకోలేదని సిఎం రేవంత్ స్పష్టం చేశారు. మూసీ నిర్వాసితులకు ఎలా ఆదుకోవాలో సూచనలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ నగరంలో చెరువులు, నాలాలు అక్రమణలు ఎవరు నిర్మించారో తేల్చుకుందామన్నారు. అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేస్తామని, ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పాలన్నారు. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఈటల రాజేందర్ మీ నేతృత్వంలోనే నిధుల కోసం మోదీ వద్దకు వెళ్దామన్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కూడా రావాలన్నారు. కేంద్రం నుంచి రూ.25వేల కోట్లు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

**హైడ్రాపై అసెంబ్లీలో ఎందుకు చర్చించలేదు..** హైడ్రాపై అసెంబ్లీలో చర్చించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు హైడ్రాపై సూచనలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మూసీ పరీవాహక ప్రాంత పేదలకు 15 వేల ఇళ్ల కేటాయింపునకు ఆదేశాలు ఇచ్చామన్నారు. మూసీ మురుగులో బతుకుతున్న పేదలకు ఇళ్లు, రూ.25 వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జవహర్ నగర్‌లో 1000 ఎకరాలు ఉంది, రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇళ్లు కట్టిద్దామన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల కంటే ప్రత్యామ్నాయం ఏముందని ప్రశ్నించారు. కెటిఆర్, హరీశ్‌రావు, సబిత కుమారుల ఫామ్‌హౌస్‌లు కూల్చాలా? వద్దా? చెప్పండని ప్రశ్నించారు. ఫామ్‌హౌస్‌లు కూల్చుతారనే పేదలను అడ్డుపెట్టుకుని ధర్నాలు, దీక్షలు చేస్తున్నారని మండిపడ్డారు. నల్లచెరువులో, మూసీ నది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా అని ప్రశ్నించారు. 20 ఏళ్లు ప్రజల్లో తిరిగినవాన్ని తనకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డు పెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నేతల ఫాంహౌస్‌లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారని ఆరోపించారు. మూసీని అడ్డం పెట్టుకుని ఎంతకాలం బతుకుతారన్నారు. హైదరాబాద్‌లో మీ భరతం పడతామని సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

**మూసీతో విషం మింగుతున్న నల్లగొండ ప్రజలు..** మూసీతో నల్లగొండ ప్రజలు విషాన్ని మింగుతున్నారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు, అప్పులే, వీటితో తెలంగాణ నిండా మునిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆ తప్పులు, అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న వారు కంటోన్మెంట్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కొల్పోయిందని ఎద్దేవా చేశారు. పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు.

## గద్దె కూలడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చినా హామీలు నేరవేర్చలేక ప్రజల దృష్టి మళ్లీంచేందుకు కేంద్రంపై నిందలు మోపుతూ ధర్నాలు చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 400 హామీలు, 6 గ్యారంటీలను అమలు చేయలేక సిఎం రేవంత్‌రెడ్డి మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చుతూ పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ముందు చేయాల్సింది మూసీ సుందరీకరణ కాదని, హైదరాబాద్ నగరంలో గల్లీ గల్లీలో ఉన్న డ్రైనేజ్ సమస్య పరిష్కరించి , ఆ నీరు మూసీలో కలవకుండా చేయాలన్నారు. ఏలాంటి ముందస్తూ ప్రణాళికలు లేకుండా సుందరీకరణ పేరుతో ఇళ్లను కూల్చితే ఎట్టి పరిస్థితుల్లో బిజెపి అడ్డుకుని తీరుందన్నారు. కొత్తగా ఏర్పడిన ఏ ప్రభుత్వమైన ప్రజా రంజక పథకాలను చేపట్టి వాటిని అమలు చేయడం ద్వారా మంచి పేరు తెచ్చుకునే ప్రయత్నం చేస్తుందని, కాని కాంగ్రెస్ ప్రభుత్వం తమ చెమట చుక్కలను దారపోసి పైసా పైసా కూడబెట్టుకుని కట్టుకున్న ఇళ్లను నిర్ధక్ష్యంగా కూల్చివేస్తూ వారిని రోడ్డున పడేవేస్తోందంటూ అగ్రహం వ్యక్తం చేశారు. మూసీ సుందరీకరణకు బిఆర్ఎస్ బిజం వస్తే దానిని సిఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు భుజాన ఎత్తుకుని ప్రజలను భయాభంత్రులకు గురి చేస్తున్నారని విమర్శించారు. హైడ్రా అంటే రేవంత్‌రెడ్డి అని, రంగానాథ్ కేవలం అధికారి మాత్రమేనన్నారు. కూల్చివేత్తలు పూర్తిగా సిఎం ఆలోచనలేనన్నారు. హైడ్రా పేదలపై ప్రతాపం చూపడం కాదని, కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాలను అక్రమించుకుని నిర్మించుకున్న ఫామ్ హౌసలు, విల్లాలు విలాసవంతమైన భవనాలను కూల్చివేయాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

### అప్రజాస్వామికంగా మాట్లాడే నాయకులను బహిష్కరించాలి

అప్రజాస్వామిక వ్యాఖ్యలు చేయడం, ఇతర వ్యక్తిగత విషయాలపై ఎవరూ మాట్లాడిన బిజెపితో సహా ఏ పార్టీ నాయకులైన సరే వారిని పత్రికలు, మీడియా సంస్థలు బహిష్కరించాలని కోరారు. ఇలాంటి నాయకులు మాటలను ప్రధాన శీర్షికలుగా వార్తలు వచ్చినంత కాలం మార్పు రాదని, దీనిని మేధవులు, మీడియా ప్రతినిధులు గమనించాలని కేంద్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ విధానాన్ని కెసిఆర్ ప్రారంభించగా, దానిని మాజీ మంత్రి కెసిఆర్ కొనసాగించారని, ఇప్పుడు సిఎం రేవంత్‌రెడ్డి దానిని మరింత ముందుకు తీసుకు వెళ్లుతున్నారన్నారు. ఇది రాజకీయ నాయకు లకు మంచి సంప్రదాయం కాదని, దీనికి ఇప్పటికైనా స్వస్తి పలకాలని కోరారు.

## రుణమాఫీ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడి నాటి నుంచి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, దీంతో కుటుంబాలు వేరుగా ఉంటున్నా ఒకే రేషన్ కార్డు కలిగి ఉన్నారని, ఈ విషయాలన్ని తెలిసి కూడా ప్రభుత్వం ఈ నిబంధన పెట్టడంతో ఆ కుటుంబంలో ఒక్కరికి మాత్రమే రుణమాఫీ జరిగిందని, ఇది సరికాదన్నారు. ఇలాంటి కొర్రీలు పెడితే ప్రభుత్వానికే చెడ్డపేరు వస్తుందని దీనిని ముఖ్యమంత్రి గమనించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రుణమాఫీ చేస్తామని ఎవరూ రుణాలు చెల్లించవద్దన్నా అప్పుడు పిసిసి అధ్యక్షులుగా ఉన్న మీ మాటలను నమ్మి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల రుణాలకు వడ్డీ కట్టలేదని, దీంతో అప్పుతో పాటు వడ్డీ పెరిగి రూ.2 లక్షలు దాటిందని, వారికి కూడ రుణ మాఫీ కాకపోవడంతో రైతులందరూ బిక్కుబిక్కుమంటున్నారని చాడ వెంకటరెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. అదేవిధంగా బ్యాంకర్లు సైతం సకాలంలో సరైన వివరాలను వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయకపోవడం వల్ల కూడా చాలా మందికి రుణమాఫీ కాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీగా మీర్చిన హామీ ప్రకారం జిల్లాలలో కమిటీలు వేసి పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని,ఇందుకు ఇప్పటికైనా ఉమ్మడి కుటుంబం రేషన్ కార్డు ప్రాతిపదికన చూడకుండా బ్యాంకు, వ్యవసాయ అధికారులతో రైతుల పంట రుణాల మాఫీ విషయంలో ఇంకా లోతైన అధ్యయనం చేసి రైతుల రుణాలు మాఫీ చేయాల్సిందిగా చాడ వెంకటరెడ్డి తన లేఖ ద్వారా సిఎంను కోరారు.

## శ్రమ విభజన వద్దు

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగంలోని 15వ అధికరణలో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధమని తీర్పు స్పష్టం చేసింది. మానవత్వం మరచిపోయి అమానుషంగా ఖైదీలపట్ల ప్రవర్తించే పద్ధతులకు రాష్ట్రాలు బాధ్యత వహించాల్సి ఉంటుందని తీర్పు పేర్కొంది. షెడ్యూలు కులాలు, షెడ్యూల్డు తెగలు, గుర్తింపులేని తెగలపట్ల, సమాజ వృద్ధి ఫలాలకు దూరమైన నిర్లక్ష్యానికి గురైన వర్గాలకు చెందిన ఖైదీలపట్ల వివక్ష వలస కాలంనుండి నేటికీ కొనసాగుతున్నదని తీర్పు పేర్కొంది. ఎస్‌సి, ఎస్‌టిలకు వివక్ష నుండి రక్షణ ఇవ్వాలని రాజ్యాంగం పేర్కొందని, అణగారినవర్గాలకువ్యతిరేకంగా వివక్షకు కులాన్ని ఆయుధంగా వాడుకోకూడదని పేర్కొంది. జస్టిస్ జె.బి.పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా కూడా ఈ ధర్మాసనంలో సభ్యులుగా ఉన్నారు. జైళ్ళలోపల శిక్షలు అనుభవిస్తున్న ఖైదీలలో మానసిక పరివర్తన తీసుకురావడంలో భాగంగా ఈకుల వివక్ష పాటించే విషయంపై విచారణ సందర్భంగా వివక్ష నిర్మూలనకు పలు మార్గదర్శకాలను సుప్రీంకోర్టు ధర్మాసనం జారీ చేసింది.''ఈ విధమైన నిబంధనలన్నీ రాజ్యాంగ విరుద్ధం. ఈ తీర్పుకు అనుగుణంగా ఈ నిబంధనలలో మార్పులు తీసుకురావాలని అన్ని రాష్ట్రాలకూ మార్గదర్శకాలిస్తున్నాం''అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఒకే కులానికి చెందినవారినందరినీ అలవాటుగా నేరాలు చేసే వారిగా ప్రస్తావించినట్లయితే అలాంటి ప్రస్తావన చేసే నిబంధనలు, శాసనం రాజ్యాం గ విరుద్ధమవుతుందని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఈ తీర్పు చెప్పే సమయం కోర్టు జనంతో కిక్కిరిసిపోయింది. జైలు లోపల కులం ఆధారంగా వివక్ష చూపించి నిత్యం పలువురు ఖైదీలకు చెప్పే కొన్ని పనులను కూడా ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. మూడు నెలల్లోగా ఈ విధమైన పనులకు సంబంధించిన జాబితా తయారు చేసి మార్పులు చేర్పులు చేసేలా చూడాలని కూడా సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి ఆదేశించింది. అదేవిధంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సంతృప్తికరంగా అమలు చేశారా? లేదా? అనే విషయంపై కూడా ఒక నివేదిక ఇవ్వాలని కూడా ధర్మాసనం రాష్ట్రాలకు ఆదేశించింది. కులం ప్రాతిపదికపై వివక్ష చూపిస్తున్నట్లు, అందుకు అనుగుణంగానే జైళ్ళలోని నిబంధనల పత్రంలో ఉన్న నిబంధనలు ఉండటాన్ని సవాలు చేస్తూ మహారాష్ట్రలోని కల్యాణ్ నివాసి సుకన్య శాంత దాఖలు చేసిన ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపి గురువారంతీర్పు చెప్పింది. ఉత్తర ప్రదేశ్, పశ్చిమబెంగాల్ సహా 11రాష్ట్రాలతోపాటు కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఈ కుల ఆధారిత వివక్షపై వివరణ ఇవ్వాలని గడచిన జనవరిలో సుప్రీంకోర్టు ఆదేశించింది. కులం ఆధారంగా గుర్తించడంద్వారా కొన్ని రాష్ట్రాలలోని జైళ్ళల్లోని బ్యారక్స్‌లో శారీరక శ్రమ చేయించేందుకు పని విభజన చేస్తున్నారని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు.''వలసపాలకులున్నడు తయారు చేసిన జైలునిబంధనలు, ఆ చట్టాలు స్వాతంత్ర్యం వచ్చాక ఈనాడు కూడా జైళ్ళల్లో తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. రాజ్యాంగ చట్టాలు సమానత్వం, సమాన గౌరవాలను పాటించాలి'' అని చంద్రచూడ్ పేర్కొన్నారు. ''దాస్య విమోచన, సమానత్వం, కుల ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా పో రాటం వంటి భావనలను కూడా ఈ తీర్పులో పరిగణనలోకి తీసుకున్నాం'' అని ఆయన పేర్కొన్నారు.రాజ్యాంగంలోని 14వ అధికరణలో సమానత్వ హక్కు ప్రాతిపదికపై వివక్ష నివారణ చేసేందుకు ఈతీర్పుతో కోర్టు తనవంతు బాధ్యతలు నిర్వర్తిస్తోందన్నారు. ప్రత్యక్ష, పరోక్ష, మూస పద్ధతులలో అనుసరించే వివక్షరహిత సూత్రాలు కూడా క్రమంగా వివక్షకు దారితీస్తాయని ధర్మాసనం తీర్పులో విశ్లేషణ చేసింది. వీటిని నివారించాల్సిన బాధ్యతలు రాష్ట్రాలకు ఉన్నాయని తీర్పు స్పష్టం చేసింది.



# బిసి కులగణనకు సిద్ధంగా ఉన్నాం

ప్రభుత్వం నుంచి 'టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్' అందగానే ప్రారంభిస్తాం
రెండు నెలల్లో ప్రక్రియ పూర్తి
ఇప్పటికే 20 అంశాలతో ఫార్మాట్ రెడీ
అన్ని రకాలుగా సహకరిస్తామని సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు
'ప్రజాపక్షం' ఇంటర్వ్యూలో బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్

**హైదరాబాద్ :** ''రాష్ట్రంలో వెనుకబడిన కులాల (బిసి) కులగణనకు అంతా సిద్ధం చేశాం. ప్రభుత్వం నుంచి పరిశీలన అంశాలు (టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) అందగానే ప్రక్రియ ప్రారంభం అవుతుంది. బిసి కులగణన వివరాల సేకరణకు 15 రోజులు, వివరాల క్రోడీకరణకు 3 నుంచి 4 వారాలు పట్టే అవకాశం ఉంది. మొత్తం ప్రక్రియను 2 నెలలలోపు పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం'' అని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ టి.నిరంజన్ 'ప్రజాపక్షం'కు చెప్పారు. బిసి కులగణన తదితర అంశాలపై 'ప్రజాపక్షం' ప్రతినిధితో నిరంజన్ ఇంటర్వ్యూ ఈ కింది విధంగా కొనసాగింది.

**ప్రశ్న : బిసి కుల గణనకు ప్రాతిపదిక ఏమిటి?**

**నిరంజన్ :** బిసి కులగణన అంటే సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణ. అన్ని వివరాలను సేకరించే ప్రయత్నం జరుగుతోంది. అందులో భాగంగా బిసి కులగణనకు సంబంధించి 20 అంశాలతో ఒక ముసాయిదా ఫార్మాట్‌ను రూపొందించాం. ప్రభుత్వం నుంచి 'పరిశీలన అంశాలు' రాగానే వాటి ఆధారంగా ఆ ఫార్మాట్‌ను ఫైనల్ చేస్తాం. ఇతర రాష్ట్రాల్లో ఇప్పటికే చేపట్టిన బిసి కులగణనను అధ్యయనం చేశాం. కర్నాటకలో బిసి కులగణన చేపట్టినప్పటికీ నివేదిక సమర్పించలేదు. బిహార్‌లో కులగణన పూర్తి చేసి రిజర్వేషన్లు సైతం ప్రకటించారు. అయితే అక్కడ బిసి కమిషన్ ద్వారా కాకుండా ప్రభుత్వం జిఎడి ద్వారా చేపట్టడంతో దానిని ఆ రాష్ట్ర హైకోర్టు తప్పు పట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఎలాంటి న్యాయ వివాదాలకు తావు లేకుండా పూర్తిగా బిసి కమిషన్ ఆధ్వర్యంలోనే కుల గణన చేపడతాం.

**ప్రశ్న : బిసి కుల గణనను ఎప్పటి నుంచి ప్రారంభిస్తారు?**

**నిరంజన్ :** రాష్ట్రంలో త్వరలోనే బిసి కులగణన ప్రక్రియ ప్రారంభం అవుతుంది. దేశవ్యాప్తంగా బిసి కులగణన చర్చ జరుగుతుండగా, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో బిసి సంఘాల నుంచి ఈ డిమాండ్ తీవ్రంగా ఉంది. బిసి కులగణనకు ప్రభుత్వం సైతం కట్టుబడి ఉండడంతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకూ కుల గణన సేకరణకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇందు కోసం బిసి మేధోవర్గం నుంచి కూడా సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నాం.

**ప్రశ్న : కుల గణన కోసం ఎలాంటి కార్యాచరణను రూపొందించారు?**

**నిరంజన్ :** ఓటరు జాబితా సవరణకు ఇటీవల ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. దాని ద్వారా కూడా బిసి కుల గణనకు సంబంధించి వివరాలు సేకరించవచ్చు. అయితే ఇది అశాస్త్రీయంగా ఉంటుందని బిసి కమిషన్ భావిస్తోంది. అందుకే కొద్దిగా అలస్యమైనా పూర్తి శాస్త్రీయ విధానంలో, పారదర్శకంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. కమిషన్ యంత్రాంగం పరిమితంగా ఉంది. కుల గణనకు సంబంధించిన వివరాల సేకరణకు లక్షమంది సిబ్బంది పంచాయతీ రాజ్ శాఖలో సిద్ధంగా ఉన్నారు. ఇతర ప్రభుత్వ శాఖల సహాయం కోరుతాం. బిసి కులగణన వివరాలను ఉపాధ్యాయులైతే సవివరంగా నమోదు చేయగలరని, వారి సేవలను వినియోగించు కోవాలని నిర్ణయించాం. అయితే ఉపాధ్యాయులను ఇతర సేవలకు వినియోగించుకోరాదన్న సుప్రీం కోర్టు ఆదేశాలు ఉండడంతో ప్రత్యేక అనుమతి కోసం ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

**ప్రశ్న : బిసి కుల గణన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి సంఘాలు చేస్తున్న డిమాండ్‌పై కమిషన్ వైఖరి ఏమిటి?**

**నిరంజన్:** తెలంగాణలో మాత్రం బిసి కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలనే డిమాండ్ బిసి సంఘాల నుంచి తీవ్రమవుతోన్న మాట వాస్తవం. స్థానిక సంస్థల ఎన్నికల గడువు గత జనవరిలోనే ముగియడంతో వాటిని అత్యవసరంగా జరపాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే తప్ప కేంద్రం నుంచి అభివృద్ధి నిధులు విడుదలయ్యే పరిస్థితి లేదు. గత ఐదారు నెలలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.6వేల కోట్లకు పైగా నిధులు ఆగిపోయాయి. తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి, కార్యదర్శులు ఇప్పటికే బిసి కమిషన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. బిసిల అభిప్రాయం ప్రకారం కుల గణన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తాం



**ప్రశ్న:జనాభా లెక్కలు చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది కదా.. కేంద్రంతో కలిసి కులగణన చేపడతారా?**

**నిరంజన్ :** జనాభా గణన బాధ్యత అసలు కేంద్రానిదే. అయితే కేంద్రం జనాభా లెక్కలు చేపడతామని ప్రకటించింది తప్ప కేంద్రం ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. జనాభా లెక్కల సేకరణ ఉమ్మడి జాబితాలో ఉన్నప్పటికీ బిసిల కుల గణన అనేది ప్రత్యేక అంశమని, కేంద్ర జనాభా లెక్కలతో సంబంధం లేకుండా దీనిని బిసి కమిషన్ ఆధ్వర్యంలో చేపట్టాలని భావిస్తున్నాం.

**ప్రశ్న : కులగణన తరువాత బిసి రిజర్వేషన్లు పెరిగాయా.. తగ్గుతాయా?**

**నిరంజన్ :** గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే పట్టణ ప్రాంతాల్లో బిసి జనాభా అధికంగా ఉంటుంది. ఇదే క్రమంలో బిసి రిజర్వేషన్లకు 42 శాతానికి పెంచాలని బిసి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. బిసిల జనాభా ఆధారంగా రిజర్వేషన్‌లు పెరగవచ్చు లేదా తగ్గవచ్చు.. బిసి కులగణన పూర్తి అయిన తరువాతనే ఈ విషయంలో స్పష్టత వస్తుంది. ఈ విషయంలో ఊహాగానాలకు తావు ఇవ్వకూడదు.

**ప్రశ్న : బిసి కుల గణనలో ప్రజలను ఎలా భాగస్వాములను చేస్తారు?**

**నిరంజన్ :** బిసి కులగణన సేకరణకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో భాగంగా ముందుగా ఉమ్మడి జిల్లాల వారీగా బిసి కమిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తాం. ఇందుకు సంబంధించి ముందుగానే ఆయా జిల్లాల కలెక్టర్లకు నోటీసులు జారీ చేస్తాం. ఆ తర్వాతి రోజు సమావేశమైన అన్నివివరాలను తెలియజేస్తాం. ఆ తర్వాత బిసి కమిషన్ సభ్యులు బృందాలుగా వేర్వేరుగా కొత్త జిల్లాల్లో సైతం ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తాం. ఇదే సమయంలో బిసి కుల సంఘాలు సైతం ఆయా వర్గాలకు అవగాహన కల్పించాలి. అదేవిధంగా బిసి కులగణన వివరాల సేకరించే సమయంలో ప్రతి గ్రామంలో అన్ని బిసి సంఘాల నాయకులు దగ్గర ఉండి వివరాల సేకరణలో సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాం. తద్వారా పూర్తి పారదర్శకమైన నివేదిక రూపొందించేందుకు ఆస్కారం ఉంటుంది.

## రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి

డబ్ల్యుఎఫ్‌టియు (వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్)
ఆవిర్భావ సభలో ఎఐటియుసి
రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రపంచంలో కార్మికవర్గం హక్కుల్ని కాలరాయటానికి ప్రయత్నిస్తున్న సామ్రాజ్యవాద దేశాల కుట్రలను తిప్పికొట్టి కార్మిక హక్కుల్ని రక్షించుకోవడంతో పాటు ప్రపంచ శాంతిని కాపాడాలని డబ్ల్యుఎఫ్‌టియు ఇచ్చిన పిలుపులో అందరూ కలిసి రావాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్ కార్మిక వర్గాన్ని కోరారు. డబ్ల్యుఎఫ్‌టియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం ఆర్‌టిసి క్రాస్ రోడ్ వద్ద ఎఐటియుసి, సిఐటియు, ఎఐయుటియుసిల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.డి.యూసుఫ్ మాట్లాడుతూ ప్రపంచంలోని కార్మికుల, శ్రామికుల సంక్షేమం కోసం 1945 అక్టోబర్ 3వ తేదీన ప్రపంచ కార్మికవర్గం డబ్ల్యుఎఫ్‌టియు స్థాపించారని తెలిపారు. ఈ సంఘం నాయకత్వంలో ప్రపంచంలోని కార్మికుల అనేక సమస్యల పరిష్కారానికై పోరాటాలు నిర్వహించి సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ రోజు ప్రపంచంలో యుద్ధవాతావరణం నెలకొనివున్నది. యుద్ధాన్ని వెంటనే ఆపివేసి శాంతిని కాపాడాల్సిన అవసరముందని తెలిపారు. అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్యవాదం ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధ వాతావరణాన్ని సృష్టించి తన ఆయుధాలను యదేచ్ఛగా అమ్ముకోవటం కోసం అనేక మంది ప్రాణాల్ని బలితీసుకోవటం క్షమించరాని నేరమన్నారు. అలాగే పాలస్తీనా, ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న చెదురు, మదురు సంఘటనలను ఉపయోగించుకొని ఆ రెండు దేశాల మధ్య శాంతి నెలకొనేలా ప్రయత్నాలు చేయాల్సిన అమెరికా ఇజ్రాయిలుకు ఆయుధాలు సరఫరా చేస్తూ యుద్ధాన్ని ప్రపంచ యుద్ధంగా మార్చే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే భారతదేశంలో 100 సంవత్సరాలుగా పోరాడి కార్మికవర్గం సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కార్పొరేట్ల ఒత్తిడితో రద్దు చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వం వెంటనే ఆ చట్టాలను పునరుద్ధరించాలన్నారు. ఈ చట్టాల స్థానంలో తెచ్చిన 4 కార్మిక వ్యతిరేక కోడ్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కోడ్ల ఫలితంగా కార్మిక వర్గం పర్మినెంట్ ఉద్యోగాలను కోల్పోతుందని, 12 గంటలు పనిచేసే విధంగా కోడ్లలో పనిగంటలను పొందుపరిచారని, చట్టబద్ధంగా సమ్మె చేసే అవకాశం లేకుండా కోడ్లు ఉన్నాయని, బ్రిటీష్ హయాంలో కార్మిక వర్గం ఎలాంటి హక్కులు లేకుండా యాజమాన్యాల ముందు బానిసల్లాగా ఎలాగైతే పనిచేశారో అదే పరిస్థితులను మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అలాంటి పరిస్థితులను సృష్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కుల్ని కాపాడుకోవాలంటే పోరాటం, తప్ప వేరే మార్గం లేదని తెలిపారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రమ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర నాయకులు బొడ్డుపల్లి కిషన్, పి.వెంకటయ్య, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, ఎఐయుటియుసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులు ప్రసంగించారు.

## మంత్రి కొండా సురేఖపై ఫిర్యాదు

బిఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మంత్రి కొండా సురేఖపై పలువురు బిఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. కెటిఆర్‌తో పాటు సినీ ప్రముఖులపై మంత్రి సంచలన ఆరోపణలు చేయడంతో బిఆర్ఎస్ కార్పొరేటర్లు ఫిర్యాదు చేశారు. మహిళా కార్పొరేటర్లు మాట్లాడుతూ... కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. కొండా సురేఖ నిరాధారమైన ఆరోపణలు చేశారని, అందుకే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కెటిఆర్‌పై మంత్రి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మరో మూడు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గం నియామకం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రభుత్వం మరో మూడు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలక వర్గానికి నియమించింది. యాదాద్రి జిల్లా వలిగొండ, నల్గొండ జిల్లా హాలియా, మహబూబ్ నగర్ జిల్లా బడెపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలక వర్గానికి నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వీటితో కలుపుకుని ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 78 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాన్ని నియమించడం జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు అభినందనలుతెలిపారు.

## మరణించిన హైకోర్టు న్యాయవాదులకు ఐఎఎల్ సంతాపం





**ప్రజాపక్షం /హైదరాబాద్ :** అనారోగ్యంతో బాధపడుతూ హైకోర్టు న్యాయవాదులు మల్లు వెంకట్రామ్‌రెడ్డి, టి.ప్రసన్నకుమార్‌లు మృతి చెందారు. మల్లు వెంకట్రామ్‌రెడ్డి మూడు రోజుల క్రితం మరణించగా, ప్రసన్నకుమార్ కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆసుపత్రిలో చికిత్సపొందుతూ బుధవారం మరణించారు. వెంకట్రామ్‌రెడ్డి అంత్యక్రియలు గురువారం జరిగాయి. అంతకుముందు ఎల్.బి.నగర్ రాక్ టౌన్‌లోని ఆయన నివాసం వద్ద భౌతికకాయాన్ని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్, మల్లు కపోతం రెడ్డి, పలువురు న్యాయవాదులు సందర్శించారు. మల్లు వెంకట్రామ్‌రెడ్డి నల్లగొండ జిల్లా వాస్తవ్యులు. స్వాతంత్ర్య సమరయోధులు మల్లు స్వరాజ్యం, మల్లు వెంకటనర్సింహారెడ్డి సమీప బంధువు. దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో నిబద్ధతతో పనిచేస్తూ, కక్షిదారులకు వెంకట్రామిరెడ్డి సేవలు అందించారని ప్రభాకర్ గుర్తు చేశారు. ప్రసన్నకుమార్ అంత్యక్రియులు కూడా గురువారం జరిగాయి. ఆయన విద్యార్థి దశ నుంచి ఎఐఎస్ఎఫ్‌లో క్రియాశీలంగా పనిచేసి, తదనంతరం న్యాయవాద వృత్తిలో చేరి ఐఎఎల్ ఉమ్మడి రాష్ట్ర కమిటీలో సభ్యులుగా ఉన్నారని ప్రభాకర్ తెలిపారు. ఐఎఎల్ ఉద్యమంలో న్యాయవాద సమస్యలపై కృషి చేసేవారని కొనియాడారు. ఆయన మృతి ఐఎఎల్‌కు తీరని లోటు అని పేర్కొన్నారు. ఇరువురు న్యాయవాదుల కుటుంబాలకు ఐఎఎల్ తరుపున సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి



సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్
48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ
తాలు, తరుగు, తేమ పేరుతో రైతులను
మోసం చేసే వారిపై కఠిన చర్యలు
అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టాలి
సన్నాల పేరిట జరిగే గోల్‌మాల్‌ను కట్టడి
జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిల వీడియో కాన్ఫరెన్స్‌లో
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్ నుంచే సన్నాలకు ఎంఎస్‌పికి అదనంగా ఒక్కో క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తున్నదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత సీజన్‌లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులకు మూడు రోజుల్లో డబ్బులు ఇచ్చామని, ఈసారి 48 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. తాలు, తరుగు, తేమ పేరుతో రైతులను మోసం చేసే వారిని సహించవద్దని, అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టాలని అధికారులను సిఎం ఆదేశించారు. రైతులు ఎక్కడ కూడా దోపిడీకి గురికాకూడదని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును కలెక్టర్లు బాధ్యతగా స్వీకరించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు జిల్లాల నుంచి ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సివిల్ సప్లయిస్ ఎండి డిఎస్ చౌహాన్, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు ఈసారి రాష్ట్రవ్యాప్తంగా 7వేలకుపైగా కొనుగోలు కేంద్రాలు నెలకొల్పినట్లు సిఎం ప్రకటించారు. ఇప్పటికే గుర్తించిన కేంద్రాలు కాకుండా ఎక్కడైనా కొనుగోలు కేంద్రం అవసరమని కలెక్టర్లు భావిస్తే అక్కడ కొత్త కేంద్రం ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశించారు. రాష్ట్రంలో ఈ వానాకాలంలో 66.73 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారని, గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 140 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందని సిఎం చెప్పారు. సన్న వడ్లకు బోనస్ ఇవ్వడం ఇదే మొదటిసారి కావడంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి తప్పులు జరగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. సన్న వడ్ల సేకరణలో అప్రమత్తంగా లేకపోతే గోల్‌మాల్ జరిగే ప్రమాదముందని అధికారులను ముఖ్యమంత్రి హెచ్చరించారు. అటువంటి తప్పులు, అవకతవకలు జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రతి కేంద్రానికి ఒక నెంబర్ కేటాయించాలని, ఆ కేంద్రంలో కొనుగోలు చేసిన వడ్ల సంచులపైన ఆ నెంబర్ తప్పకుండా వేయాలని సూచించారు. దీంతో ఏ తప్పు జరిగినా, ఏ దశలో గోల్‌మాల్ జరిగినా ఎక్కడ జరిగిందో సులభంగా తెలుసుకునే వీలుంటుందని చెప్పారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా కట్టడి చేయాలని పోలీస్ అధికారులను సిఎం అప్రమత్తం చేశారు. అన్ని మార్గాల్లోనూ పకడ్బందీగా నిఘా ఉంచాలని, చెక్ పోస్టుల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. ప్రతి రోజు కలెక్టర్లు తమ జిల్లాలో జరుగుతున్న కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షించాలని, ప్రతి రోజు ఉదయం నేరుగా క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లి కేంద్రాలను పరిశీలించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన సమస్యలుంటే ఏ రోజుకారోజు పరిష్కరించాలని, సివిల్ సప్లయిస్ విభాగంలో 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు.

ఈ ఏడాది రాష్ట్రంలో వరి సాగు చేసిన విస్తీర్ణంలో 58 శాతం సన్న రకాలు సాగయ్యాయని, ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకంతో వచ్చే ఏడాది నుంచి సన్నాల దిగుబడి మరింత పెరుగుతుందని సిఎం ఆశాభావం వ్యక్తం చేశారు. క్రమంగా రాష్ట్రంలో వంద శాతం సన్న వడ్లు పండించే రోజులు వస్తాయన్నారు. దొడ్డు వడ్లకు మార్కెట్లో డిమాండ్ లేదని, ఎఫ్‌సిఐ వద్ద కూడా భారీగా నిల్వలున్నాయని, అందుకే సన్న రకపు వరి సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని సిఎం చెప్పారు. అన్ని జిల్లాల్లోనూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లకు ఇచ్చే విషయంలోనూ కలెక్టర్లు నిబంధనలను పాటించాలని చెప్పారు. డిఫాల్ట్ లేని మిల్లర్లకు ధాన్యం ఇవ్వాలని సిఎం సూచించారు.



## ఎన్నికలు ఉన్నందునే రామ్‌రహీమ్‌కు పెరోల్

**న్యూఢిల్లీ :** హర్యానా శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే రామ్ రహీమ్‌కు బిజెపి రాష్ట్ర ప్రభుత్వం పోలింగ్‌కు కొద్ది రోజుల ముందే పెరోల్ ఇచ్చిందని సిపిఐ జాతీయ కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ విమర్శించారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు వ్యక్తులను బెదిరించడం, బ్లాక్ మెయిల్ చేయడం, సంస్థల మద్దతు పొందే కళలో బిజెపి నిష్ణాతురాలు అని ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. అత్యాచారాలు, హత్యలు తదితర నేరాలలో శిక్ష పొందుతున్న దోషుల ద్వారా ఓట్లు పొందేందుకు రామ్ రహీమ్ వంటి వారికి పెరోల్ ఇవ్వడాన్ని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. యువ మహిళా రెజ్లర్లకు అండగా నిలబడిన హర్యానా ప్రజలు బిజెపికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అమర్ జీత్ కౌర్ విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
పోలీస్ శాఖ
ఎడిజిపి, ఒపిఎస్., గ్రేహౌండ్స్, తెలంగాణ, హైదరాబాద్.
C.No. 527-08/B1/S1/GHs/TG/2024 ఓపెన్ టెండర్ ప్రకటన తేదీ: .10.2024
సరఫరా చేయవలసిన ఆర్టికల్ పేరు: థర్మల్ ఇమేజర్స్ (మోనోక్యులర్), అవసరమైన సుమారు పరిమాణం: 09, బిడ్ ప్రారంభ తేదీ & సమయం: 04.10.2024న 11.00 గంటలకు, ముగింపు తేదీ & సమయం: 17.10.2024న 17.00 గంటలకు. మరిన్ని వివరాలు మా వెబ్‌సైట్ http://tgpolice.org లో అందుబాటులో ఉన్నాయి.
సం/- అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆపరేషన్స్, గ్రేహౌండ్స్, తెలంగాణ, హైదరాబాద్.
DIPR R.O. No. : 451-DP/CL/ADVT/1/2024-25 Date: 03-10-2024

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
చందానగర్ సర్కిల్ -21
NIT.No. 18/EE/GHMC/DIV-21/2024-25 (Item No.01 to 04), తేదీ: 03.10.2024
పని పేరు: పండుగ పనులు, అంచనా విలువ: రూ.8.450లక్షలు, బిడ్ స్వీకరణకు ప్రారంభ తేదీ & సమయం: 04.10.2024న సా.4.00గం.లకు, బిడ్ దాఖలుకు ఆఖరి తేదీ & సమయం: 07.10.2024న సా.4.00గం.ల వరకు, అధికారి పేరు & చిరునామా: శ్రీ కెవిఎస్ఎన్‌టి రాజు, ఇఇ, సర్కిల్-21, ఫోన్: 040-23033163.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చందానగర్ సర్కిల్-21, ఎస్ఎల్‌పి జోన్ : జిహెచ్ఎంసి
DIPR R.O. No. : 4872-PP/CL/ADVT/1/2024-25 Date: 03-10-2024

మణుగూరు పురపాలక సంఘ కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
ఆర్‌ఓసి. నెం. ఇ1/441/2024 ఆసక్తిగల అర్హులకు ఆహ్వాన ప్రకటన తేదీ: 03-10-2024
మణుగూరు పురపాలక సంఘంలో ఈ క్రింద పేర్కొన్న పనులకోసం ఆసక్తిగల ఏజన్సీల నుండి ధరల సమర్పణకు సీల్డు కవర్లలో సంసిద్ధతను వ్యక్తం చేసేవిధంగా అర్హులను ఆహ్వానించడమైనది. 1). 15వ ఆర్థిక సంఘం, జిల్లా ఖనిజ నిధి (డిఎంఎఫ్) తదితరాల కింద వివిధ అభివృద్ధి పనులు నిర్వహించడానికి, ప్రస్తుత మార్కెట్ ధరలను తెలియజేస్తూ రేట్ కొటేషన్‌ల నిమిత్తం సవివరమైన ప్రాజెక్టు నివేదిక ముసాయిదా (డిపిఆర్)ను తయారు చేయుట.
అభివృద్ధి పనులకు షరతులు : 1) పనితీరుకు సమానమైన, తగిన అనుభవంతో సలహాలు ఇచ్చే నిపుణులను మాత్రమే పరిగణనలోకి తీసుకోబడును. 2) సవివరమైన ప్రాజెక్టు నివేదిక ముసాయిదా (డిపిఆర్)ను నిర్దేశిత గడువు సమయంలో సిద్ధం చేసి, సంబంధిత విభాగం నుండి అనుమతి పొందాలి. 3) మార్గదర్శకాలకు, నిబంధనలకు అనుగుణంగా డిపిఆర్‌ను తయారు చేయాలి. సంబంధిత విభాగం ప్రస్తావించిన తనిఖీ జాబితాకు అనుగుణంగా మొత్తం సమాచారాన్ని సమకూర్చాలి. 4) సలహా నిపుణులు పేర్కొనే ధర మొత్తం అంచనా వ్యయం శాతానికి (%) అనుగుణంగా ఉండాలి. 5) నిర్ణీత ప్రకారం సీల్డు టెండర్లను ఆమోదించడం లేదా తిరస్కరించడానికి మణుగూరు పురపాలక సంఘం కమిషనర్‌కు పూర్తి అధికారాలు ఉన్నవి. ఇతర వివరాలు ఏమైనా తెలుసుకోవాలనుకుంటే మణుగూరు పురపాలక సంఘ కార్యాలయం పని గంటల సమయంలో సంబంధిత ఇంజనీరింగ్ విభాగాన్ని సంప్రదించగలరు. అర్హులైనవారు ఆసక్తి చూపించేందుకు ఉద్దేశించిన పత్రాలను ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి మూడు రోజుల గడువులోపు ఈ దిగువన పేర్కొన చిరునామాలో సమర్పించగలరు. చిరునామా : మణుగూరు పురపాలక సంఘం కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9849909514/9515159959.
సం/- కమిషనర్ మణుగూరు పురపాలక సంఘం
DIPR R.O. No. : 4890-PP/CL/ADVT/1/2024-25 Date: 03-10-2024

## రైతులు, రైతు అనుబంధ సంస్థలకు ప్రోత్సాహం

పచ్చని తెలంగాణగా తీర్చిదిద్దడమే
సిఎం రేవంత్ రెడ్డి లక్ష్యం
పామాయిల్ సాగులో సిద్దిపేట జిల్లా ముందుండాలి
రూ.31 వేల కోట్ల రుణమాఫీకి సర్కార్ చర్యలు
రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** రైతుల ఆర్థిక పరిపుష్టి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుండగా, రైతులు, రైతు అనుబంధ సంస్థలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు ముఖ్య అతిథులుగా పాల్గొని ర్యాలీగా వ్యవసాయ మార్కెట్ కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మరియు పాలక సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

అనంతరం రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు, రైతు అనుబంధ సంస్థలు ఇబ్బందులు ఎదుర్కోకూడదని, వ్యవసాయం సాఫీగా సాగాలని ఆకాంక్షించి రైతులకు రూ.2 లక్షల చొప్పున రూ.31 వేల కోట్ల ఋణమాఫీని అమలు చేస్తామని హామీ ఇచ్చారని, అందులో భాగంగా మొదటి విడతలో రూ.18 వేల కోట్లను మంజూరు చేసినట్లు చెప్పారు. త్వరలో మిగిలిన రైతులకు ఋణమాఫీ వర్తింప చేస్తామని తెలిపారు. ఏ పంటనైనా సునాయాసంగా పండించగల సత్తా ఉన్న తెలంగాణ రైతులు, దేశ చిత్రపటంలో తెలంగాణను పచ్చని రాష్ట్రంగా కనిపించేలా చేయగలరని కొనియాడారు. నూతన పాలక వర్గం నిరంతరం రైతుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, ఎమ్మెల్సీ రగోత్తం రెడ్డి, రాష్ట్ర మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మెట్టు సాయి, డీసీసీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూం రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోకస్

# పట్టణ వ్యవసాయంపై దృష్టి

వ్యవసాయంలో నష్టాలను, కష్టాలను తట్టుకోలేక ఎంతో మంది రైతులు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు తరలివెళ్లడం, పట్టణీకరణ వేగంగా పెరగడం వంటి కారణాలతో గ్రామాలు బోసిపోతున్నాయి. వ్యవసాయ రంగం కుంటుపడుతున్నది. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల ఉత్పత్తుల ధరలు విపరీతంగా పరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణ వ్యవసాయంపై నిపుణులు దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే పలువురు ఈ మార్గంలోకి అడుగుపెట్టారు. ఢిల్లీ కేంద్రంగా పని చేస్తున్న 'పీపుల్స్ రిసోర్స్ సెంటర్' అనే స్వచ్ఛంద సంస్థ రూపొందించిన కొత్త ముసాయిదా పాలసీ ప్రకారం, ఢిల్లీలో ఈ రకమైన వ్యవసాయం, అనుబంధ రంగాల ఉత్పత్తులు జోరందుకుంటున్నాయి. ప్రస్తుతం ఢిల్లీలో మాంసానికి ఉన్న డిమాండ్‌లో 60 శాతం, పాలలో 25 శాతం, కూరగాయల అవసరాల్లో 15 శాతం పట్టణ వ్యవసాయం ఆధారంగా అందుతున్నాయి. మన దేశం వేగంగా పట్టణీకరణ చెందుతున్నది, 2050 నాటికి దేశ జనాభాలో కనీసం 50 శాతం మంది నగరాలు లేదా పట్టణాల్లోనే ఉంటారని అంచనా. కాబట్టి, అర్బన్, పెరిఅర్బన్ వ్యవసాయం (యుపిఎ)కి మొగ్గు చూపక తప్పదు. నగరాలు, పట్టణాలు, వాటి పరిసర ప్రాంతాల్లోని భూమిని ఉపయోగించి చేసే వ్యవసాయం, దాని అనుబంధ రంగాల ఉత్పత్తులను పెంచక తప్పని పరిస్థితి నెలకొంది. నగరాలు, పట్టణాలకు దగ్గరగా ఉన్నప్పటికీ, వాటి కింద రాని ప్రాంతాలను వ్యవసాయ అవసరాలకు ఎంపిక చేసుకోవాలి. అక్కడ జరిగే ఉత్పత్తులకు డిమాండ్ ఎక్కువ.




మార్కెటింగ్ సమస్యలు తక్కువ. పట్టణ, పెరి అర్బన్ ప్రాంతాల్లోని వివిధ స్థలాలు, అనుసరిస్తున్న విధానాలు, సంస్థలు, వ్యవస్థలు, పర్యావరణ పరిస్థితులు, ఆర్థిక వ్యవస్థలు, పంపిణీ, మార్కెటింగ్, రీసైక్లింగ్ తదితర అంశాలన్నీ యుపిఎకు తోడ్పడతాయి. ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలోని ఆహారం, వ్యవసాయ సంస్థ 2020లో విడుదల చేసిన నివేదికను అనుసరించి జనాభా విస్ఫోటనం, వాతావరణ మార్పుల కారణంగా ఆహార కొరత తీవ్రమవుతుంది. అంతకు ముందు ఇంటర్నేషనల్ జర్నల్ ఆన్ ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం కూడా ఈ సమస్యలనే ప్రస్తావించింది. పట్టం ప్రాంతాల్లోని 50 శతం మంది మహిళలు, పిల్లలు సరైన పోషకాహారం లేకపోవడం వల్ల రక్తహీనతతో బాధపడుతున్నారని, రాబోయే రోజుల్లో వీరి సంఖ్య ఇంకా పెరుగుతుందని హెచ్చరించింది. ఈ రెండు అధ్యయనాలు, నివేదికలు కూడా పట్టణ వ్యవసాయ ఆవశ్యకతను ప్రముఖంగా పేర్కొన్నాయి. తాజాగా 'పీపుల్స్ రిసోర్స్ సెంటర్' సంస్థ సైతం పట్టణ వ్యవసాయం అవసరాన్ని మరోసారి గుర్తుచేసింది. నగరాలు, పట్టణాలు ఇప్పటికే అధిన జనసాంద్రతతో కిక్కిరిసిపోతున్నాయి. వ్యర్థాల తొలగింపులో సమస్యలు ఎదురవుతున్నాయి. సంవత్సరంలో ఎక్కువ భాగం నీటి కొరత తప్పడం లేదు. వర్షాలు పడినప్పుడు వరదలు, కాలుష్యం, వైరల్ జబ్బులు పెరుగుతున్నాయి.ఈసమస్యల నుంచి కొంతవరకైనా ఊరట లభించాలంటే, పట్టణ వ్యవసాయాన్ని ఆశ్రయించక తప్పదు. యుపిఎకు ఇంతకంటే సరైన సమయం మరొకటి లేదని నిపుణు లు స్పష్టం చేస్తున్నారు. పుణేలో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన పట్టణ వ్యవసాయం సత్ఫలితాలనిచ్చింది. అక్కడ ఇళ్లు, పాఠశాలలు, ప్రభుత్వ , ప్రైవేటు సంస్థల్లో తోటపనిని ప్రభుత్వం ప్రోత్సహించింది.కూరగాయలు,ఆకుకూరల పెంపకానికి సహాయసహకారాలు అందించింది. దీనితో పుణే నగరం, పరిసర ప్రాంతాల్లోనూ పచ్చదనం కనిపిస్తున్నది. అంతేగాక, కూరగాయల అవసరాలు కొంత వరకూ తీరుతున్నాయి. పుణే చేపట్టిన ప్రాజెక్టును మార్గదర్శకంగా తీసుకొని ఇతర నగరాలు, పట్టణాలు కూడా అలాంటి ప్రోత్సాహకారాలను అందించాలి. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, అందుకు తగినట్టుగా వ్యవసాయోత్పత్తులను పెంచుకోవాలి.







ఢిల్లీ ప్రభుత్వం 2041 సంవత్సరం నాటికి అమలు చేయాల్సిన ప్రణాళి కలకు సంబంధించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌లో యమునా తీరం వెంబడి ఉన్న సుమారు 8,000 హెక్టార్ల భూమిని ఎంపిక చేసింది.దానిని రెండు జోన్లుగా విభజించింది. నదికి ఆనుకున్న ప్రాంతాల్లో మానవ కార్యకలాపాలను, నివాసాలను పరిమితం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. హరిత విప్లవానికి బీజం వేసిన జౌంతి గ్రామ ప్రస్తుత పరిస్థితిని ప్రత్యేకంగా ప్రస్తావించింది.ఒకప్పుడు పచ్చని పొలాలతో అందంగా కనిపించిన జౌంతి ఇప్పుడు 'పట్టణ గ్రామం'గా మారపోయినవైనాన్ని ఢిల్లీ ప్రభుత్వం తన మాస్టర్ ప్లాన్‌లో ఉదహరించింది. అక్కడ ఒకప్పటి వ్యవసాయ భూములు ఇప్పుడు కాంక్రీజ్ జంగిల్స్‌గా మారిపోయాయి. మిగతా ప్రాంతాల్లోనూ ఇలాంటి పరిస్థితులు తప్పవని ఢిల్లీ ప్రభుత్వం ఆందోళన చెందుతున్నది. ఈ క్రమంలోనే మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది. అనుకున్న విధంగా ఈ ప్రణాళిక అమలైతే,ఢిల్లీలోవాయుకాలుష్యం కొంతైనా తగ్గుతుంది.

## వ్యర్థాల వినియోగం..

వాతావరణ ఆటుపోట్లు, పెట్టుబడి పాట్లు పీడిస్తున్న నేటి సాగు రంగంలో రైతులు నిలదొక్కుకోలేని పరిస్థితి. అయితే అతివృష్టి లేదంటే అనావృష్టి, అన్నీ బాగుంటే పండిన పంటకు ధర దక్కని దుస్థితి. ఇలాంటి పరిస్థితులలో పూర్తిగా పంటల సాగుపైనే ఆధారపడకుండా అనుబంధ రంగాలైన పశుపోషణ, జీవాలు, చేపలు, కోళ్ళ పెంపకాలను జోడిస్తే రైతులకు వివిధ రూపాలలో ఆదాయం సమకూరే అవకాశం ఉంది. దీనినే సమగ్ర వ్యవసాయం/సమీకృత వ్యవసాయం అంటారు. సమగ్ర వ్యవసాయంలో ఒక రంగం నుంచి వచ్చే వ్యర్థ పదార్థం మరొక రంగానికి వనరులుగా ఉపయోగపడుతుంది. సమగ్ర వ్యవసాయంలో వచ్చిన



పంట అవశేషాలు లేదా పశువుల పేడను కంపోస్టుగా వాడవచ్చు. అలాగే పాడి ఎక్కడైతే ఉందో అక్కడ బయోగ్యాస్ ప్లాంట్ను ఏర్పాటు చేసుకోవచ్చు. సమగ్ర వ్యవసాయంలో ఎక్కువ పచ్చిగడ్డి లభిస్తున్నట్లయితే సైలేజ్ లేదా మాగుడు గడ్డి కూడా తయారు చేసుకోవచ్చు.

## బియ్యం ఎగుమతులు ఇక వేగవంతం!



దేశం నుంచి వివిధ దేశాలకు బియ్యం ఎగుమతులు ఇక వేగవంతం కానున్నాయి. ఇన్నాళ్లూ కొనసాగిన బాస్మతీయేతర బియ్యం ఎగుమతిపై ఉన్న నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయడమే ఇందుకు కారణం. బాస్మతియేతర బియ్యం టన్నుకు 490 డాలర్లను కనీస ఎగుమతి ధర (ఎంఇపి)గా కేంద్రం స్థిరీకరించింది. తెల్ల బియ్యంపై ఎగుమతి సుంకాన్ని 20 శాతం తగ్గించింది. పొట్టు బియ్యం, ఉడకబెట్టిన బియ్యం, వరి ఎగుమతుల సుంకాన్ని 20 శాతం నుంచి 10 శాతానికి తగ్గించింది. ప్రపంచంలని మొత్తం బియ్యం ఎగుమతుల్లో 33 శాతం వాటాగా, 2023లో మన దేశం 17 మిలియన్ టన్నులు ఎగుమతి చేసింది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఉత్పత్తిదారుగా నిలిచిన భారత్, అతిపెద్ద బియ్యం ఎగుమతిదారుగానూ అవతరించింది. అంతర్జాతీయ విపణిలో బియ్యానికి సంబంధించి థాయ్‌లాండ్, వియత్నాం నుంచి భారత్‌గు గట్టిపోటీ ఎదురవుతున్నది. పాకిస్తాన్, కంబోడియా, అమెరికా సైతం బియ్యం ఎగుమతుల్లో మెరుగైన స్థానాన్ని ఆక్రమించాయి. మన దేశంలో బియ్యం ఎగుమతులను బాస్మతి, బాస్మతియేతర వర్గాలుగా విభజించారు.2023–24లో,బాస్మతి బియ్యం మొత్తం బియ్యం ఎగుమతులలో మూడింట ఒక వంతు (52.42 లక్షల టన్నులు)కాగా, బాస్మతీయేతర బియ్యం, పారాబాయిల్ రైస్, నాన్‌బాస్మతీ వైట్ రైస్ వంటి రకాలు కూడా ఎగుమతుల్లో అగ్రస్థానాన్ని ఆక్రమించాయి. తాజాగా ఎగుమతులపై నిషేధం ఎత్తివేయడం వల్ల, దేశీయ రిటైల్ ధరల్లో కొంత పెరుగుదల నమోదుకావచ్చు. ద్రవ్యోల్బణం కారణంగా ఇప్పటికే బియ్యం ధరలు పెరిగాయి. ప్రభుత్వ నిర్ణయంతో రైతులు ప్రయోజనం పొందనున్నారు. సోనామసూరి వంటి ప్రీమియం నాన్‌బాస్మతి వరి రకాలను పండించే రైతులు మెరుగైన ఎగుమతి అవకాశాలను అందిపుచ్చుకొని, ప్రయోజనం పొందవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాల కోసంబియ్యాన్ని కొనుగోలుచేయడానికి కేంద్రం అనుమతినివ్వడం కూడా రై తులకు ఉపయోపడే నిర్ణయం. నిషేధం ఎత్తివేతతో ఎగుమతిదారులసెంటిమెంట్ పుంజుకుంటుంది. కెన్యా, వియత్నాం, మలేషియా వంటి దేశాల్లో భారత్ నుంచి వెళ్లే బాస్మతియేతర తెల్ల బియ్యానికి ఎక్కువ డిమాండ్ ఉంది. గ్లోబల్ రైస్ మార్కెట్‌లోకి భారత్ తిరిగి ప్రవేశించడం వల్ల అంతర్జాతీయంగా ధరల స్థిరీకరణ సాధ్యమవుతుంది. ప్రత్యేకించి, ఇంతకు ముందు నిషేధం ప్రపంచ సరఫరాలకు అంతరాయం కలిగిన కారణంగా, ఇప్పుడు తిరిగి ఎగుమతులు గాడిలో పడతాయి. రైతులకు మేలు జరుగుతుంది. ఎగుమతి వృద్ధిని కొనసాగిస్తూ, దేశీయ ద్రవ్యోల్బణాన్ని నిరోధించే విధంగా కేంద్ర ప్రభుత్వం సమతుల్యతను పాటించినప్పుడే, ఈ నిర్ణయానికి అర్థం ఉంటుంది. అంతేగాక, దేశీయంగా వైవిధ్యమైన పంటలను ప్రోత్సహించడం ద్వారా, బియ్యం ఎగుమతుల ప్రభావం సామాన్యులపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.

## పోటీ కోసం జికె

(గ్రూప్స్‌కు సిద్ధమవుతున్న వారికోసం)

- ఆక్సిజన్ ను కలిగి ఉండే జీవులు సుమారు ఎన్ని బిలియన్ సంవత్సరాలు కిందట ఏర్పడి ఉంటాయని భావిస్తున్నారు? 350
- ధ్వని నాణ్యత దేనిపై ఆధారపడి ఉంటుంది?
  తరంగదైర్ఘ్యం
- కిందివాటిలో భారత్లో కుక్కమూతి ఆకారంలో ఉన్న భూభాగం ఏది?
  సిలాఓగురి
- గ్లోబుపై ఉన్న గళ్లను ఏమంటారు?
  గ్రిడ్
- సముద్రనీటి నుంచి ఉప్పును తొలగించి మంచినీరుగా మార్చడానికి వాడే ప్రక్రియ?
  రివర్స్ ఆస్మాసిస్
- మెరీడియన్స్ అంటే ఏమిటి?
  మధ్యాహ్న రేఖలు
- కోకో ఛానల్ వేటి మధ్య ఉంది?
  భారత్–మయన్మార్
- రామసేతు పొడవు ఎంత?
  32 కి.మీ
- 'దేవానామ్ ప్రియ' అనే బిరుదును పొందినవారు ఎవరు?
  అశోకుడు
- విటమిన్ బి12 ఉండే ఖనిజ ధాతువు ఏది?
  కోబాల్ట్
- పార్లమెంటులో సభ్యుడు కాని వ్యక్తి ప్రధానమంత్రిగా ఎంత కాలం పనిచేయవచ్చు?
  6 నెలలు
- ప్రపంచంలో విస్తీర్ణంలో భారత్ విస్తీర్ణ శాతం?
  2.42%
- లోక్‌సభకు ఎంతమంది ఆంగ్లో ఇండియన్లను రాష్ట్రపతి నామినేట్ చేస్తారు?
  2
- వృత్తాన్ని 360 degreesగా విభజించిన వ్యక్తి ఎవరు?
  హిప్పార్కస్
- క్రయోజెనిక్ ఇంజిన్లో వాడే ఇంధనం ఏది?
  ద్రవహైడ్రోజన్, ద్రవ ఆక్సిజన్
- కింది ఏ పండులో ఆస్కార్బిక్ ఆమ్లం అధికంగా ఉంటుంది?
  బత్తాయి.
- గుడ్ల నుండి బయటకు వచ్చిన చిన్న చేపలను ఏమంటారు?
  స్పాన్
- ఒక ఘన పదార్థాన్ని వేడిచేసినప్పుడు విస్తరించేది ఏది?
  పరిమాణం
- భారతదేశం నుంచి శ్రీలంక విడిపోయే ప్రాంతమేది?
  తల్లెమన్నార్
- 2011 ప్రకారం భారతదేశ వార్షిక జనాభా పెరుగుదల రేటు ఎంత?
  1.8%
- భారతదేశంలో మొదటగా సూర్యోదయం ఎక్కడ అవుతుంది?
  డాంగ్ (అరుణాచల్ ప్రదేశ్)
- తూర్పుపశ్చిమ దిశలను సూచించే గుర్తులు లేని రేఖాంశం ఏది?
  గ్రీనిచ్
- విలియం హాకిన్సను జహంగీర్ ఆస్థానానికి పంపిన ఇంగ్లండ రాజు ఎవరు?
  మొదటి జేమ్స్

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



### సిపిఐ హనుమకొండ జిల్లా సమితి డిమాండ్

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** హనుమకొండ న్యూశాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బకాయి నిధులు వెంటనే కేటాయించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. 31 డివిజన్ న్యూ శాయంపేటలో స్థానిక సమస్యలపై సిపిఐ హనుమకొండ జిల్లా సమితి బృందం ఆధ్వర్యంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హాస్పిటల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందా, లేదా అని, హాస్పిటల్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, హాస్పిటల్‌కి సంబంధించిన పరికరాలు, వైద్యం, మందు లకు సంబంధించిన సరఫరా ఎలా జరుగుతుంది అనే అంశాలపైడాక్టర్ ఇతర సిబ్బందితో సర్వే నిర్వహించారు.18 నెల నుండి హాస్పిటల్‌కి సంబంధించిన నిధులు రావట్లేదని, కొన్ని సందర్భాల్లో విద్యుత్ బిల్లులు కట్టకపోవడంతో అధికారులు కరెంట్ కట్‌చేసే పరిస్థితి కూడా ఏర్ప డిందని, హాస్పటల్ భవనం పైపెచ్చులు ఊడి కింద పడుతున్నాయని,ఇలా పలు సమస్యలు సిపిఐ బృందం దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు ఎశబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి, మాట్లాడుతూ న్యూ శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బకాయి నిధులు వెంటనే కేటాయించాలని, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, హాస్పిటల్ కి సంబంధించిన భవణాన్ని వెంటనే మరమ్మతు కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి మరమ్మతులు చేయాలని, స్థానిక ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పెండింగ్ బకాయిలపై నాన్చుడు ధోరణి సరికాదు

### సమస్యలపై విద్యాశాఖ పట్టింపేది?

### ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి




**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి :** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 10 నెలలు కావస్తున్నా విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రేవంత్‌రెడ్డి సర్కారు నిర్లక్ష్యం చేస్తోందని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖ తన వద్దే పెట్టుకుని వైఫల్యం చెందారని, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయకుండా విద్యా ర్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించాలని, విద్యారంగంపై సిఎం రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలకు.. చేస్తున్న విధానాలకు పొంతనలేదన్నారు. రాష్ట్రంలో నూతన జాతీయ విద్యావిధానం అమలు చేసే కుట్ర సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి మణికంఠరెడ్డి హాజరై మాట్లాడారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారని, వారి వైఖరి కారణంగా విద్యార్థి, యువత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవచ్చనే అనే భావనతో కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేశారన్నారు. కానీ నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకుల వలె వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌళిక వసతులు లేక చాలా పాఠశాలలు మూత్రశాలలు, మరుగుదొడ్లు సక్రమంగా లేని పరిస్థితిలో ఉన్నాయని, వర్షాలు పడితే కూలిపోయే శిథిలావస్థలో ఉన్నాయ న్నారు. సాంఘిక సంక్షేమ గురుకులాలలో ఉన్న విద్యార్థులు సమస్యలు వర్ణనాతీతమన్నారు. ఇటీవల విద్యార్థులే స్వచ్ఛందంగా ధర్నాలు, నిరసనలు తెలియజేసినా అధికారుల్లో చలనం లేదన్నారు. అధికారంలో రాగానే ఫీజు బకాయిలు విడుదల చేస్తామన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఎందుకు నాన్చుతున్నారని, పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిధులపై ఆధారపడి నడిచే కళాశాలల యాజ మాన్యాలు అప్పులు కట్టలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యా లయంలో పూర్తిస్థాయి ఉపకులపతులను నియమించకపోవడంతో విద్యార్థుల సమస్యలు ఎక్కువయ్యా యన్నారు. 15 రోజుల్లో నియమిస్తామని చెప్పిన విసిల నియామకం మూడు నెలలైనా లేదని, బడ్జెట్ లోనూ విశ్వ విద్యాలయాలకు సరిపడా నిధులు కేటాయించకుండా టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. బాసర ట్రిపుల్ ఐటీలోని సమస్యలను పరిష్కరిండంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.వెంటనే విద్యారంగంపై సమీక్షించి సమస్యలు పరిష్కరించాలనని, లేని పక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చరమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట చట్ల సమ్మయ్య, నగర అధ్యక్షుడు కేశబోయిన రాము, నగర నాయకులు సందీప్ రెడ్డి, బొల్లి సాయి తదితరులున్నారు.

### పాల్వంచ-కొత్తగూడెం పట్టణాల కార్పోరేషన్‌తో

## మరింత అభివృద్ధి



### పాల్వంచ నూతన ప్రెస్‌క్లబ్‌లో కూనంనేని

**ప్రజాపక్షం/భద్రాచలం :** పాల్వంచకొత్తగూడెం పట్టణాలను కలుపుతూ కార్పోరేషన్ ఏర్పాటు అయితే అభివృద్ధి సాధించవచ్చని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం పాల్వంచలో నూతనంగా నిర్మించి పాల్వంచప్రెస్‌క్లబ్‌లో తొలి ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన క్లబ్‌ను ప్రారంభించారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ విలేకరుల సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ వందల కోట్ల నిధులతో అవుటర్ రింగ్ రోడ్‌తో పాటు బైపాస్ రోడ్, వంతెనల పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. రాష్ట్రంలో రెండు పట్టణాలు కలిగిన నియోజకర్గాల్లో మూడవది ఈ నియోజకవర్గం అని అన్నారు. నియోజకవర్గంలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నటు, పట్టణంలో నూతనంగా అనేక సిసి రోడ్లు, డ్రైన్‌లు శంఖుస్థాపనలు చేస్తున్నామని, ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధంచేస్తున్నట్లు తెలిపారు. ఎన్‌ఎండిసి త్వరలో విస్తృత పరిచేందుకు చర్యలు తీసుకుంటామని, కేటిపిఎస్ 8వ దశ మరో యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా,రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నాయకులు సాయిబాబా, పూర్ణ చంద్రరావు, రాహుల్, అశోక్, నాగేశ్వరరావు,పాల్గొన్నారు.

## పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలి



### సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** శేర్‌లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. గురువారం శేర్లింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులతో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక పేద ప్రజల పేర్ల జాబితాతో కూడుకున్న వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ నిరుపేదలకు ఇండ్ల స్థలాల విషయంలో సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఇజ్జత్ నగర్, కానా మెంట్,శ్రీరామ్ నగర్,టెలికాంనగర్, గచ్చిబౌలి లింగంపల్లి, చందానగర్ ప్రాంతాలలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి తక్షణమే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, శేర్లింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు.కె చంద్రయ్య యాదవ్,కె వెంకటస్వామి,కె ఖాసీం, ఎస్ కొండలయ్య.జెట్టి శ్రీనివాస్ బి.నారాయణ చంద్రమ్మ బాలకృష్ణ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుదోవ పట్టించిన కార్మిక సంఘాలు క్షమాపణ చెప్పాల్సిందే

### ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణిలో లాభాల్లో వాటా ప్రకటన విషయం లో టిబిజికేఎస్ తో పాటు మరికొన్ని సంఘాలు వాస్తవాలు తెలుసుకోకుండా కార్మికులను తప్పుదోవ పట్టించడం తో పాటు ఎఐటియుసిపై దుష్ప్రచారం చేశాయని, వెంటనే కార్మికుల కు క్షమాపణ చెప్పాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి ఆర్జీవన్ ఏరియాలోని జిడికే వన్ ఇంక్లయిన్ లో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో వాటా 33శాతం పంపిణి విషయంలో ఎఐటియుసి అన్ని బావుల మీద కార్మికులకు వాల్‌పోస్టర్ల ద్వారా, గేట్ మీటింగ్‌లలో చార్ట్ ద్వారా వివరించడం జరిగిందని, ఈ విషయంలో ఏవైనా తప్పులుంటే దేనికైనా ఎఐటియుసి సిద్ధమని, అసత్య ప్రచారాలు చేసిన కార్మిక సంఘాల నాయకులకు సవాలు చేస్తున్నామని ఆయన పేర్కొ న్నారు. సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి ఎప్పుడు వాస్తవాలనే వెల్లడిస్తుందని ఆయన అన్నారు. సింగరేణి లో రానున్న రోజుల్లో తప్పనిసరిగా స్ట్రక్చర్, జెసిసి సమావేశాలు క్రమ పద్ధతిలో జరిగే విధంగా కృషి చేస్తూ ఎన్నికల ప్రణాళికను అమలు చేసే విధంగా సమస్యలపై పోరాడుతామని ఆయన తెలిపారు. చట్టబద్ధంగా కార్మికుల ఆదరణతో ఎన్నికైన ఎఐటియుసి గుర్తింపు సంఘంగా కంపెనీ రక్షణ కోసం,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని, అవసరమైతే చట్ట బద్ధంగా సమ్మెలు చేసి హక్కులు సాధిస్తామని, కేంద్రంలో, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పోరాటాలు ఎఐటియుసి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎఐటియుసి ఆర్జీవన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు మాట్లాడగా, ఏఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట్‌రెడ్డి, మానాల శ్రీనివాస్, ఎం.ఎ.గౌస్, నేరెళ్ళ తిరుపతి, గంగారపు చెంద్రయ్య, ఆర్ రాజేశ్వరరావు, ఎర్రగొల్ల చేరాలు తదితరులు పాల్గొన్నారు.




## నల్లమోతు పిచ్చయ్య పోరాట చరిత్ర అజరామరం

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**ప్రజాపక్షం/తల్లాడ:** తల్లాడ మండలం పినపాక గ్రామంలో గురువారం కామ్రేడ్ నల్లమోతు పిచ్చయ్య 37వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పాల్గొని పిచ్చయ్య స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ నల్లమోతు పిచ్చయ్య తెలంగాణ సాయుధ పోరాట యోధుడిగా,, బడుగు, బలహీన వర్గాలకు అండగా అనేక సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు. ప్రతిక్షణం ప్రజల పక్షాన నిలబడి మాట్లాడే వ్యక్తిగా చరిత్రలో నిలిచారని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా, కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకుడిగా అనేక పదవులు చేపట్టి పార్టీ, పేద ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని, ఆయనను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మద్దోజు శ్రావణ్‌చారి, రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నర్సింహారావు, నాయకులు పటాన్, మదార్ ఖాన్, తమ్మారపు వెంకటేశ్వర్లు, రాయప్ప పాల్గొన్నారు.



# హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో

# నువ్వా? నేనా?




- అధికార, విపక్షాల హోరాహోరీ ప్రచారం
- గురువారం రాత్రి 6గంటకు నిలిచిపోయిన 'మైక్‌ల మోత'
- అక్టోబర్ 5న 90 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్
- ఎన్నికల బరిలో...1031మంది అభ్యర్థులు

**చండీఘర్ :** హర్యానా రాష్ట్రంలో త్వరలో జరగబోతున్న అసెంబ్లీ ఎన్నికలలో అధికారం చేజిక్కించుకునేందుకు అధికార, విపక్షాలు హోరాహోరీగా ఎన్నికల ప్రచారం సాగిస్తున్నాయి. అక్టోబరు 5వ తేదీన (శనివారం) జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం రాజకీయ పార్టీల ముఖ్య నాయకుల ప్రచారం పతాకస్థాయికి చేరుకుని, గురవారం నాటితో ముగిసింది. భారతీయ జనతా పార్టీ (బిజెపి) హర్యానాలో అధికారాన్ని ఎలాగైనా చేజిక్కించుకోవాలని సర్వశక్తులు ఒడ్డింది. అధికార వ్యతిరేకతను దూరం చేసుకుని మరోసారి హర్యానాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఉవ్విళ్లూరుతోంది. అయితే దశాబ్దం కాలం తర్వాత కాంగ్రెస్ పార్టీ హర్యానాలో ఎలాగైనా అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని దృష్టి సారించింది. హర్యానాలో వందేళ్ల వయసు పైబడిన వృద్ధులు 8,821 మంది సహా రెండుకోట్ల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులుగా ఉన్నారు. గురువారం సాయంత్రం 6గంటల సమయానికి ఎన్నికల ప్రచారం ముగిసేందుకు ఎన్నికల సంఘం గడువు నిర్దేశించిన నేపథ్యంలో పోటీలో ఉన్న ముఖ రాజకీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్‌ఎల్‌డి)బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) మరియు జన్ నాయక్ జనతాపార్టీ (జెజెపి)ఆజాద్ సమాజ్‌పార్టీలు చిట్టచివరిసారిగా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు భారీ ప్రదర్శనలు, రోడ్‌షోలు నిర్వహించారు. హర్యానా రాష్ట్రంలో 90 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగనున్నాయి. అక్టోబర్ 5వ తేదీన ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై రాత్రి 6గంటల సమయం వరకు జరుగనుందని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ పంకజ్ అగర్వాల్ చెప్పారు. ఎన్నికల కోసం మొత్తం 20,629 పోలింగ్ బూత్‌లను ఏర్పాటుచేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. గురువారం రాత్రి 6గంటల తర్వాత ఏ రాజకీయ పార్టీ కానీ లేదా అభ్యర్థి కానీ ఎన్నికల ప్రచార బహిరంగ సమావేశాలు లేదా ర్యాలీలు నిర్వహించడానికి అనుమతించమని అగర్వాల్ చెప్పారు. అయితే గురువారం మహేంద్రఘర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత రాహుల్‌గాంధీ హాజరైన ఎన్నికల ప్రచార ర్యాలీలో సీనియర్ బిజెపి నాయకుడు, మాజీ ఎంపి అశోక్ తన్వార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఒక ఆసక్తికర పరిణామం అని రాజకీయ విశ్లేషకులు తెలియజేశారు. సిర్సా లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన ఈ మాజీ బిజెపి ఎంపి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి కొద్దిసేపటికి ముందు కూడా సఫిడొన్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన బిజెపి అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బిజెపి తన ఎన్నికల ప్రచారంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పనితీరు, సామర్థ్యాన్ని ప్రజలలో విస్తృతంగా ప్రచారంచేయడంపై దృష్టి సారించింది. అదే సమయంలో కాంగ్రెస్‌పార్టీ అవినీతి, రిజర్వ్వేషన్ వైఖరి, వంశ రాజకీయాలను ప్రజలలో ఎండగట్టే ప్రయత్నంచేసింది. అయితే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండూ మహిళ, యువత, రైతులు, పేదలను ఆకట్టుకునేందుకు మేనిఫెస్టోలు రూపొందించి ఆకర్షణీయ వాగ్దానాలు, హామీలు ఇవ్వడానికి పోటీపడ్డాయి. చివరి రోజు ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్‌గాంధీ, భూపిందర్ సింగ్ హుడా, బిజెపి తరపున యోగీ ఆదిత్యనాథ్, నాయబ్ సింగ్ సైనీ, జెజెపి నుంచి దుష్యంత్ చౌతాలా, ఐఎన్‌ఎల్‌డి తరపున అభయ్ సింగ్ చౌతాలా తదితర ముఖ్యులు ఆయా పార్టీల అభ్యర్థుల విజయం కోసం విస్తృత ప్రచారం సాగించారు.

బిజెపి తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన నాలుగు ర్యాలీలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో పదే పదే కాంగ్రెస్‌పార్టీని లక్ష్యంగా చేసుకుని విమర్శనాస్త్రాలు సంధించారు. రామ మందిరం గురించి తన ప్రసంగాలలో ప్రస్తావించి ఓటర్ల మనసు గెలుచుకునేందుకు ప్రయత్నించారు. నుహ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో నిరుద్యోగిత, అగ్నివీర్ పథకం, రైతుల సంక్షేమం గురించి చెప్పారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే తన ఎన్నికల ప్రసంగాలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నీ అబద్ధాలే చెబుతున్నారని, బిజెపి ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా నెరవేర్చడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా కాంగ్రెస్ పార్టీ పేదలు, దళితులు, యువత, రైతు వ్యతిరేక పార్టీ అని ఆరోపించారు.

హర్యానాలో ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కూడా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.2019లో జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి 40స్థానాలను గెలుచుకోగా కాంగ్రెస్ పార్టీ 31స్థానాలలో విజయం సాధించింది. అయితే బిజెపి జెజెపి, ఇండిపెండెంట్ ఎమ్మెల్యేల మద్ధతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది ఈసారి హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి జెజెపితో సంబంధాలు తెగతెంపులు చేసుకుంది. మార్చిలో ముఖ్యమంత్రి నయాబ్‌సింగ్ స్థానంలో మనోహర్‌లాల్ ఖత్తార్‌ను ప్రకటించింది. ఈ అసెంబ్లీ ఎన్నికలలో 1031మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాగా వీరిలో 101మంది మహిళా అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.

# ద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్న బిజెపి

## హర్యానా నుంచి అధికారపార్టీని తరిమికొట్టాలి : రాహుల్



**నుహ్ :** కులం, మతం, భాషా ప్రాతిపదికన బిజెపి ప్రజల్లో ద్వేషాన్ని వ్యాపింపచేస్తుందని, ఆ విధంగా తమ పార్టీ ఎప్పటికీ చేయబోదని ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారి పార్టీని తరిమికొట్టాలని హర్యానా ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం రాహుల్‌గాంధీ నుహ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పాల్గొన్నారు. నుహ్‌లో గత ఏడాది హింస చెలరేగిన విషయం తెలిసిందే. విశ్వహిందూ పరిషత్ ఊరేగింపు చేస్తుండగా, మరో గ్రూపు దాడి చేసింది. ఈ దాడిలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. కాగా, ఎన్నికల ప్రచారం ఆఖరిరోజున నిర్వహించిన బహిరంగసభలో పాల్గొన్న రాహుల్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రేమ, ద్వేషానికి మధ్య పోరాటం సాగుతోందన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ప్రజల మధ్య ప్రేమను పంచుతుంటే మరోవైపు బిజెపి ద్వేషాన్ని వ్యాపింపజేస్తుందని మండిపడ్డారు. సోదరభావం అతిముఖ్యమైనదని, అయితే బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ఎక్కడికి వెళ్లినా ద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా ఆ రెండూ ఏ రాష్ట్రానికి వెళ్లినా ఒక చోట భాష గురించి, మరొక చోట మతం గురించి, ఇంకొక చోట కులం గురించి మాట్లాడుతున్నారని రాహుల్ పేర్కొన్నారు. ద్వేషం అంతం కావాలన్నారు. భారత్ ద్వేషపూరిత దేశం కాదన్నారు. ప్రేమపూరిత దేశమని చెప్పారు. తాము దేశంలో ద్వేషాన్ని గెలవనివ్వబోమన్నారు. ద్వేషానికి విరుగుడు ప్రేమ మాత్రమే అని అన్నారు. తాము ప్రేమ గురించి మాట్లాడుతుంటే... బిజెపి నాయకులు మాత్రం ద్వేషం గురించి మాట్లాడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ ప్రతిని చేబూని ఇది పేదల, రైతుల, కార్మికుల హక్కులను రక్షిస్తుందని, కానీ బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు మాత్రం రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయని రాహుల్ దుయ్యబట్టారు. ఇప్పుడు పోరాటమంతా దీని గురించేనన్నారు. రాజ్యాంగం మిగిలి ఉండకపోతే పేదలకు ఏమీ ఉండదని, భూమి, డబ్బు, నీరు మాయమవుతాయన్నారు. అవన్నీ ఎంపిక చేసిన 20–25 మంది చేతుల్లోకి వెళ్తాయన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిన అశోక్ తన్వర్**

హర్యానా మరో రెండు రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనున్న వేళ భాజపాకు ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ అశోక్ తన్వర్ కాంగ్రెస్ గూటికి చేరారు. మహేంద్రగఢ్ జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన 'హస్తం' పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాహుల్ తన ప్రసంగాన్ని ముగించిన అనంతరం వేదికపై నుంచి అశోక్ తన్వర్ తమ పార్టీలో చేరుతున్న విషయాన్ని ప్రకటించారు. ఈ ఏడాది బిజెపిలో చేరిన తన్వర్.. తిరిగి సొంత గూటికి చేరుతున్నారని పేర్కొన్నారు. 2014–19 మధ్యకాలంలో హర్యానా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న తన్వర్.. 2019 నుంచి ఇప్పటివరకు నాలుగు పార్టీలు మారడం గమనార్హం.

# లడ్డూ వివాదంపై సుప్రీంలో విచారణ నేటికి వాయిదా

**న్యూఢిల్లీ :** తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో శుక్రవారం ఉదయం విచారణ జరగనుంది. ధర్మాసనం మరో కేసులో బిజీగా ఉన్నందున గురువారం జరగాల్సిన విచారణ వాయిదా పడింది. మరో కేసు విచారణ ఆపి లడ్డూ కేసు విచారణ జరపడం భావ్యం కాదని, శుక్రవారం ఉదయం 10.30 గంటలకు విచారణకు తీసుకోవాలని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ధర్మాసనాన్ని కోరారు. సోలిసిటర్ జనరల్ విజ్ఞప్తిని ధర్మాసనం అంగీకరించింది. శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించారనే ఆరోపణలపై దర్యాప్తునకు ఏపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్నే(సిట్) కొనసాగించాలా? లేదంటే స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలా? అని సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. దీనిపై ఏ విషయాన్నీ గురువారం చెప్పాలని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు సూచించింది. కోట్లమంది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ వివాదంపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ జరిపించాలని కోరుతూ... మాజీ ఎంపి సుబ్రహ్మణ్యస్వామి, టిటిడి బోర్డు మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత వైసిపి ఎంపి వైవీ సుబ్బారెడ్డి, విక్రమ్‌సంపత్ అనే భక్తుడు, సుదర్శన్ టివి ఎడిటర్ సురేష్ దాఖలుచేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై విచారణ చేపట్టిన జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతోకూడిన ధర్మాసనం ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేథ్యంలో గురువారం జరగాల్సిన విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.

# పంజాబ్‌లో రైతులు రైల్‌రోకో

## పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం



**హోషయార్‌పూర్/లూధియాన :** తమ డిమాండ్ల సాధనకోసం పంజాబ్‌లో రైతులు గురువారం రెండు గంటల పాటు రైల్‌రోకో చేశారు. 2021లో జరిగిన లఖింపూర్ ఖేరీ ఘటనలో బాధితులకు న్యాయం వంటి పలు డిమాండ్ల నెరవేర్చాలని రైతులు రైలుపట్టాలపై చేరుకోని ఆందోళన చేశారు. ఫలితంగా పలు రైళ్ల రాకపోకలపై ప్రభావం పడింది. సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చా నేతృత్వంలో నిర్వహించిన ఆందోళన మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రారంభమైంది. లఖింపూర్ ఖేరి ఘటనలో నలుగురు రైతులు సహా మొత్తం 8 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఘటన జరిగిన మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గురువారం రైతులు రైల్‌రోకో కార్యక్రమాన్ని చేపట్టారు. పంటలకు ఎంఎస్‌పి గ్యారంటీ చట్టం చేయాలని, రుణాలు మాఫీ చేయాలని, స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని లఖింపూరి ఖేరీ ఘటనలో బాధ్యులైన వారిని శిక్షించాలని ఆందోళనలో పాల్గొన్న రైతులు డిమాండ్ చేశారు. మృత్‌సర్‌లో రైతులు అమృత్‌సర్ – ఢిల్లీ మార్గంలో రైలుపట్టాలపైకి వచ్చి నిరసన తెలిపారు. రెండు నగరాల మధ్య నడిచే అనేక రైళ్లను దారిమళ్లించామని అధికారులు చెప్పారు. లఖింపూర్ ఖేరీ ఘటనలో బాధుతులకు న్యాయం చేయాలని కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) కన్వీనర్ సర్వన్ సింగ్ పంధేర్ డిమాండ్ చేశారు. సుదర్ఘీకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను నెరవేర్చకుండా రైతుల పట్ల ఉదాసీన వైఖరిని అవలంబిస్తున్నారని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. చెరకు రైతులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించాలన్నారు. ఇదిలా ఉండగా, హోషియార్‌పూర్‌లో భారతీయ కిసాన్ యూనియన్ (దౌబా) కార్యకర్తలు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్విందర్ సింగ్ నేతృత్వంలో మండియాల గ్రామంలోని హోషియార్‌పూర్ – జలంధర్ రైలు పట్టాలపైకి వచ్చి రైల్‌రోకో నిర్వహించారు. ఈ మార్గంలో నడిచే ప్యాసింజర్ రైలును నస్రాల రైల్వే స్టేషన్‌లో నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. కిసాన్ మజ్దూర్ హిట్కారీ సభకు చెందిన పలువురు సభ్యులు గ్రెయిన్ మార్కెట్ నుంచి బంఘూలాలోని రైల్వేస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జలంధర్ – జమ్ము రైల్ సెక్షన్‌పై ధర్నా చేశారు. దీంతో గూడ్స్ రైలును ముకేరియన్ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. అదే విధంగా కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ జిల్లా అధ్యక్షుడు పరమ్‌జిత్ సింగ్ భుల్లా నేతృత్వంలోని సభ్యులు తాండా రైల్వే స్టేషన్‌లో రైలు ట్రాక్‌పై ధర్నా నిర్వహించగా, గన్న సంఘర్ష్ కమిటీకి చెందిన వారు దాసుయా రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌లో బైఠాయించారు. లూధియానాలో, సాహ్నేవాల్, ఫిలింనగర్ రైల్వే స్టేషన్లలో రైతులు రైలు పట్టాలపై కూర్చున్నారు.

# నిషేధ ఉత్తర్వులు ఉపసంహరణ

## సుప్రీంకోర్టుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహ్‌తా వెల్లడి



**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో ఐదుగురు లేదా అంతకంటే మించిన వ్యక్తులు సెప్టెంబరు 30 నుంచి అక్టోబరు 5 వ తేదీ వరకు సమావేశం కావడంపై విధించిన నిషేధపు ఉత్తర్వులను ఉపసంహరించుకుంటున్నామని ఢిల్లీ పోలీసులు గురువారం సుప్రీంకోర్టుకు తెలిపారు. ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా జారీ చేసిన ఉత్తర్వుకు సంబంధించిన అంశాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిని అత్యవసర జాబితా కింద ప్రస్తావించారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహ్‌తా మాట్లాడుతూ ఢిల్లీ పోలీస్ కమిషనర్ జారీ చేసిన ఆదేశాన్ని ఉపసంహరించుకున్నారని తెలియజేశారు. చంద్రచూడ్ ధర్మాసనం ఈ విషయాన్ని వెంటనే సీనియర్ అడ్వకేట్ మేనకా గురుస్వామికి వెల్లడించింది. పలు సంఘాలు నిరసనలకు పిలుపు ఇవ్వడం సహా శాంతిభద్రతల సమస్యలను ప్రస్తావిస్తూ ఢిల్లీ పోలీస్ కమిషనర్ సెప్టెంబరు 30నుంచి అక్టోబరు 5వరకు ఐదుగురు లేదా అంతకుమించిన వ్యక్తులు దేశ రాజధానిలో సమావేశం కాకూడదని, అగ్నిసంబంధిత ఆయుధాలు, బ్యానర్లు, ప్లకార్డులు మొదలైనవి చేతబూని పికెటింగ్, ధర్నాలు ఏ బహిరంగ స్థలాలలో కూడా చేయకుండా నిషేధపు ఆజ్ఞలు జారీ చేశారు. సీనియర్ అడ్వకేట్ గురుస్వామి ఈ విషయాన్ని డివై.చంద్రచూడ్ నేతృత్వంలోని జెబి.పార్థివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ముందు వివరించారు. ఢిల్లీలో దసరా సీజన్‌పై ప్రస్తుతం అమలులో ఉన్నటువంటి నిషేధాజ్ఞల ప్రభావం అధికంగా ఉంటుందని విన్నవించారు. ఆమె మాట్లాడుతూ ఈ ఆర్డర్ కారణంగా రామ్‌లీలా జరగలేదని, దుర్గా పూజా ఉత్సవాలపై కూడా ఈ ప్రభావం ఎక్కువగానే ఉంటుందని ధర్మాసనానికి వివరించారు. ఢిల్లీ హైకోర్టుకు వెళ్లండి అని ధర్మాసనం తొలుత చెప్పింది. రోజూ ఇదే సమస్యను లేవనెత్తుతూ ఢిల్లీ హైకోర్టు ముందుకు అధిక సంఖ్యలో పిటిషన్లు వస్తునాయని సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహ్‌తా సుప్రీంకోర్టు ధర్మాసనానికి తెలియజేశారు. ప్రధాన న్యాయమూర్తి డివై.చంద్రచూడ్ సీనియర్ అడ్వకేట్ గురుస్వామిని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఆదేశాన్ని ఉపసంహరించుకున్నారని సీనియర్ పోలీస్ అధికారి తెలియజేశారని వివరించారు. సీనియర్ పోలీస్ అధికారి వెల్లడించిన ప్రకారం అక్టోబరు 2, అక్టోబరు 3 మధ్య రాత్రి నుంచే పాత ఆదేశాన్ని నిలిపివేయడం జరిగిందని వెల్లడించారు. ఈజారీచేసిన ఆర్డర్‌లో జమ్ము కశ్మీర్ ఎన్నికలు కొనసాగుతున్న నేపథ్యంలో ఢిల్లీ సరిహద్దు నుంచి వాహనాలు, వ్యక్తులు భారీ సంఖ్యలో వెళ్లకుండా నిరవధికంగా తనిఖీలు జరపాల్సిన ఆవశ్యకత ఉన్నదని ఢిల్లీ పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

# ఈశా ఫౌండేషన్‌పై దర్యాప్తు ఆపండి

## మద్రాస్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే




**న్యూఢిల్లీ :** మహిళలు సన్యాసం తీసుకునేలా ప్రేరేపిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈశా ఫౌండేషన్ తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఫౌండేషన్‌పై నమోదైన క్రిమినల్ కేసుల వివరాలను సమర్పించాలని తమిళనాడు పోలీసుల్ని మద్రాసు హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం మెట్లెక్కింది. దీనిపై తాజాగా కోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు ఆదేశాలను అనుసరించి ఫౌండేషన్‌పై తదుపరి చర్యలు తీసుకోవద్దని సుప్రీం ధర్మాసనం పోలీసుల్ని ఆదేశించింది. అలాగే ఆ స్టేటస్ రిపోర్టు వివరాలను తమకు సమర్పించాలని వెల్లడించింది. ఇక ఈ వ్యవహారంపై ఇద్దరు యువతుల తండ్రి దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను హైకోర్టు నుంచి సుప్రీం ధర్మాసనం ముందుకు బదిలీ చేసింది. కోయంబత్తూరులో ఆధ్యాత్మిక గురువు జగ్గీ వాసుదేవ్ నిర్వహిస్తున్న ఈశా యోగా కేంద్రంలో ఉంటున్న తన ఇద్దరు కుమార్తెలను అప్పగించాలని కోయంబత్తూరు వ్యవసాయ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ కామరాజ్ మద్రాసు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో.. తన ఇద్దరు కుమార్తెలు గీత, లత ఈశా యోగా కేంద్రంలో యోగా నేర్చుకునేందుకు వెళ్లి అక్కడే ఉండి పోయారన్నారు. ఈ విషయమై ఇదివరకే దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు.. పరిశీలించి నివేదిక దాఖలు చేయాలని కోయంబత్తూరు న్యాయమూర్తి ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఆ తర్వాత తమను ఇబ్బందికి గురిచేయకూడదని కుమార్తెలు సివిల్ కేసు వేశారని, దీంతో తాను, తన భార్య మానసికంగా ప్రభావితమైనట్లు పిటిషనర్ తెలిపారు. తమ కుమార్తెలను గదిలో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఈశా యోగా కేంద్రానికి వ్యతిరేకంగా తాను ఏ ఆందోళన చేయకూడదని, అలాచేస్తే చనిపోయేవరకు నిరాహారదీక్ష చేపడతానని తన రెండో కుమార్తె తెలిపిందన్నారు. తమ కుమార్తెలు అక్కడినుంచి బయటికొస్తే వారిని ఇబ్బందిపెట్టమని, ప్రత్యేక స్థలం ఇచ్చి వారి ఏకాంతాన్ని కాపాడతానని, కుమార్తెలను అప్పగించాలని కోరారు. విచారణలో భాగంగా జగ్గీ వాసుదేవ్ తన కుమార్తెకు వివాహం చేసిన ఫొటో చూసిన న్యాయమూర్తులు.. ఇతరుల పిల్లలను సన్యాసినులుగా ఎందుకు మార్చాలని అనుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ పరిణామాల వేళ.. ఫౌండేషన్ ప్రకటన విడుదల చేసింది. పెళ్లి చేసుకోమని కానీ, సన్యాసులుగా మారాలని కానీ తాము ఎవరినీ అడగమని స్పష్టం చేసింది. ఇవి ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయాలని పేర్కొంది. అలాగే హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ.. సుప్రీంను ఆశ్రయించింది. ఫౌండేషన్ తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ.. సుమారు 150 మంది పోలీసులు ఆశ్రమంలోకి ప్రవేశించి, ప్రతి మూల శోధించారని తెలిపారు. హైకోర్టు ఆదేశాలపై స్టే విధించాలని కోరిన నేపథ్యంలో.. పోలీసు చర్యలను ఆపాలని సుప్రీం ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను అక్టోబర్ 14కు వాయిదా వేసింది.

# అదనపు డిజిపిపై మూడంచెల దర్యాప్తు : కేరళ సిఎం విజయన్



**తిరువనంతపురం :** త్రిస్సూర్ పూరం పండుగ సంబరాల్లో అల్లర్లలో అదనపు డిజిపి ఎం.ఆర్.అజిత్‌కుమార్ పాత్రపై మూడు అంచెల దర్యాప్తుకు రాష్ట్ర క్యాబినెట్ ఆదేశించినట్లు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ అన్నారు. అందులో భాగంగా అల్లర్లలో అజిత్‌కుమార్ వైఫల్యంపై రాష్ట్ర పోలీస్ ఛీఫ్ ఆధ్వర్యంలో ఒక దర్యాప్తు, అల్లర్ల సందర్భంగా అక్రమాలు, నేరాలపై క్రైమ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో దర్యాప్తు , సంబురాల సందర్భంగా డ్యూటీలోని వివిధ పోలీసు అధికారుల వైఫల్యంపై ఇంటెలిజెన్స్ ఆధ్వర్యంలో మరో దర్యాపునకు ఆదేశించినట్లు ఆయన వివరించారు. క్యాబినెట్ సమావేశం ముగిసిన అనంతరం సిఎం విజయన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ పూరం అల్లర్లపై అజిత్‌కుమార్ ఇచ్చిన నివేదిక సమగ్రంగా లేనందును మూడంచెల దర్యాప్తునకు ఆదేశించినట్లు వెల్లడించారు. పండుగను ఉద్దేశ్యపూర్వంగా చెడగొట్టడం ద్వారా సామాజిక వ్యవస్థకు భంగం కలిగించేలా సంఘ్ పరివార్ జోక్యం చేసుకున్నట్లు నివేదికలో పేర్కొన్నట్లు చెప్పారు. ఏప్రిల్‌లో జరిగిన ఈ సంబరాల్లో పోలీసుల జోక్యం వివాదానికి దారి తీసింది. చరిత్రలో మొదటిసారిగా సంబరాలలో ప్రత్యేక ఆకర్షణ అయినటువంటి బాణాసంచా కాల్చడాన్ని తెల్లవారుజామున కాకుండా పట్టపగలు అనుమతించడంతో ప్రజలు నిరాశకు లోనయ్యారు. ఆర్‌ఎస్‌ఎస్‌తో అజిత్‌కుమార్ సమావేశమైనప్పటికీ ఎందుకు చర్య తీసుకోలేదని మీడియా అడిగిన ప్రశ్నకు దర్యాప్తు నివేదిక వచ్చిన తరువాత తగిన చర్య తీసుకుంటామని విజయన్ సమాధానం చెప్పారు.

# ఐటి పార్లమెంటరీ కమిటీ నుంచి వైదొలగిన జయాబచన్



**న్యూఢిల్లీ :** భారతీయ జనతాపార్టీ సభ్యుడు నిషికాంత్ దూబే అధ్యక్షతన కమ్యూనికేషన్స్ అండ్ టెక్నాలజీపై ఏర్పడిన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ నుంచి గురువారం సమాజ్‌వాదీ పార్టీ రాజ్యసభ సభ్యులు జయా బచన్ వైదొలిగారు. రాజ్యసభ సచివాలయం ఇక్కడ జారీ చేసిన ఒక బులెటిన్ ప్రకారం జయాబచన్‌ను కర్నాటక మాజీ ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై అధ్యక్షతన ఉన్నటువంటి కార్మిక, టెక్స్‌టైల్స్, స్కిల్ డెవలప్‌మెంట్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో సభ్యులుగా తీసుకున్నారని తెలియజేసింది. లేబర్‌పై ఏర్పడ్డ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఉన్నటువంటి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాకేత్ గోఖలేను జయాబచన్ స్థానంలో కమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పార్లమెంట్ కమిటీలోకి సభ్యులుగా తీసుకున్నారు. శశిథరూర్ అధ్యక్షతన ఏర్పడ్డ విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ కమిటీలో సభ్యులుగా ఉన్నటువంటి ఎ.ఎ.రహీమ్ (సిపిఐఎం), ఆర్.గిరిరాజన్‌లను హౌజింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ పార్లమెంటరీ కమిటీలోకి సభ్యులుగా తీసుకున్నారు. రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ జెడి(యు) సభ్యులు సంజయ్‌కుమార్ ఝా, బిజెపి సభ్యులు ధైర్యశీల్ పాటిల్‌లను వాటర్ రిసోర్సెస్ విభాగానికి సంబంధించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో సభ్యులుగా నామినేట్ చేశారు. సంజయ్‌కుమార్ ఝా రవాణ, పర్యాటక, సాంస్కృతిక పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి కూడా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

## అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు

# ప్రస్తుత తరమే కీలకం

## విద్యార్థులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉద్బోధ




**జైపూర్ :** భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే లక్ష్యానికి ప్రస్తుత తరమే కీలకమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.ఉదయ్‌పూర్‌లోని మోహన్‌లాల్ సుఖాడియా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి గురువారం ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్రపతి ప్రసంగిస్తూ స్వార్థం కంటే సేవా తత్పరతనే విద్యార్థుల్లో ప్రతిభ మరింత వికసిస్తుందన్నారు. విద్య కంటే గుణమే ముఖ్యమని బాబా సాహెబ్ అంబేడ్కర్ విశ్వసించారని, సద్గుణం, వినమ్రత లేని విద్యావంతుడే హింసాత్మక జీవికంటే ప్రమాదకారి అని అన్నారని గుర్తు చేశారు. ఆ వ్యక్తి పేదలకు హానీ చేస్తే, అతను స మాజానికి శాపంగా మారుతారని అన్నారు. మీరు ఎక్కడున్నార మీ స్వభావానికి నష్టం కలిగించే దా నిని అంగీకరించవద్దన్నారు. ఉన్నతమైన నైతిక వి లువలతో విద్యార్థులు వ్యవహరించాలని, అలాగే జీవితంలో ప్రతి కోణంలో నిజాయితీతో వ్యవహరించాలని సూచించారు. ఒక వైపు వ్యక్తిగత లక్ష్యాన్ని , మరోవైపు సమాజిక సంతులతను సమానంగా చూస్తూ ముందుకు సాగాలని రాష్ట్రపతి హితవు పలికారు.

# వినాయక దామోదర సావర్కర్ మాంసం భుజించేవారు

## కర్నాటక ఆరోగ్య మంత్రి దినేశ్ గుండురావు



**బెంగళూరు :** హిందూత్వ సిద్ధాంతకర్త వినాయక దామోదర సావర్కర్ మాంసం భుజించేవారని, ఆయన గోవధను వ్యతిరేకించలేదని కర్నాటక ఆరోగ్య మంత్రి దినేశ్ గుండురావు అన్నారు. సావర్కర్, చిత్పావన బ్రాహ్మణుడు అని, ఆయన మాంసాన్ని భుజించేవాడని, ఆయన మాంసాహారం తినేవారని, ఆయన గోవధకు వ్యతిరేకం కాదని, ఒక విధంగా ఆయన ఆధునికుడు అని అన్నరు. ఒకరకంగా ఆయన గొడ్డు మాంసం కూడా తినేవారని, ఒక బ్రాహ్మణుడిగా ఆయన మాంసాన్ని భుజించేవారని, మాంసాన్ని భుజించాలని బహిరంగ ప్రచారం చేసేవారని అన్నారు. మహాత్మాగాంధీ శాఖాహారి అని , ఆయన హిందు మతాన్ని విశ్వసించేవారని, కానీ ఆయన చర్యలు భిన్నంగా ఉండేవారని, ఆమె ప్రజాస్వామ్య పురుషుడు అని తెలిపారు. జిన్నా మరో అతి వ్యవహారమని, ఆయన గట్టి ముస్లిం మత విశ్వాసి అని, ఆయన వైన్ తాగేవారని, పంది మాంసం తినేవారని, కానీ ఆయన ద్విజీ సిద్ధాంతం తరువాత ముస్లింలకు ఆరాధ్యుడిగా మారారని వివరించారు. కానీ, జిన్నా మతమూఢుడు కాదని, సావర్కర్ మాత్రం మతమౌఢ్యుడు అని విమర్శించారు. తాను ఈ వ్యాఖ్యలు మహాత్మాగాంధీ హత్యపై జరిగిన చర్చ సందర్భంగా ఆరోగ్యకరమైన చర్చాగోష్ఠిలో అన్నట్లు దినేశ్ గుండురావు వివరణ ఇచ్చారు. గాంధీ, సావర్కర్ మధ్య వైరుధ్యాలను చెప్పేటప్పుడు అలా మాట్లాడాడని, మహాత్మా గాంధీ ఎలా మతపరమైన వ్యక్తి, సావర్కర్ ఎలా నాస్తికుడు అని మంత్రి అన్నారు. సావర్కర్ సిద్ధాంతాన్ని గోడ్సే అనుసరించారని, అందుకే గాంధీని హత్య చేసినా చింతించలేదని, పైగా తాను దేశం కోసం గొప్ప పని చేశానని భావించాడని అన్నారు. అదే మతోన్మాదంలోని సమస్య అని అన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
ప్రజాపక్షం
PRAJAPAKSHAM
శుక్రవారం, అక్టోబరు 04

## మోదీ ఏమి కోరుకుంటున్నారు?

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు దట్టమవుతున్న నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యుద్ధోన్మాది ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జరిపిన చర్చలు ఎటువంటి ఫలితమివ్వలేదు – యుద్ధం ఆపుతామని నెతన్యాహు హామీ యివ్వలేదు, కనీసం అటువంటి ఆశాభావమైనా వ్యక్తం చేయలేదు. యూదుల నూతన సంవత్సరం రోష్ హషనా సందర్భంగా మోదీ ఇజ్రాయెల్ ప్రజలకు, ప్రత్యేకించి యూదులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాని గాజా, లెబనాన్‌లలో అమాయక ప్రజలను పొట్టనబెట్టుకున్న దురాక్రమణ యుద్ధాన్ని ఆపుచేయాలని నెతన్యాహును మన ప్రధాని కోరినట్లు కూడా లేదు. ఎక్స్‌లో మోదీ ఇలా తెలిపారు : ''మన ప్రపంచంలో టెర్రరిజానికి స్థానం లేదు. ప్రాంతీయ యుద్ధ విస్తరణను నిరోధించటం, సురక్షితంగా బందీలందరి విడుదల సాధించటం కీలకం. సాధ్యమైనంత త్వరగా శాంతి – సుస్థిరత పునరుద్ధరణ కోసం జరిగే ప్రయత్నాలను భారత్ బలపరుస్తుంది.'' 'యుద్ధం సమస్యలను పరిష్కరించదు –సంభాషణలు, చర్చలే అందుకు మార్గం' అని ఇటీవల కాలంలో చెబుతున్న హితవును ఈ సందర్భంలో మోదీ చెప్పారో లేదో తెలియదు. సంవత్సర కాలంగా గాజాలో, ఇటీవల లెబనాన్‌లో ఇజ్రాయెల్ సాగిస్తున్న మానవహననాన్ని, దురాక్రమణను ఆపుచేయాలనీ చెప్పలేదు. టెర్రరిజానికి మన ప్రపంచంలో తావులేదన్నది ఆయన తొలి వాక్యం. అది హమస్, హిజ్‌బొల్లాలకు ప్రత్యక్ష ప్రస్తావన. ఇజ్రాయెల్ ప్రభుత్వం వాటిని టెర్రరిస్టు సంస్థలుగా పదేపదే ముద్ర వేసింది. మిలటరీ చర్య ద్వారా టెర్రరిస్టులను రూపుమాపే ఇజ్రాయెల్ పంథాకు అది పరోక్ష మద్దతులాగా ఉంది.

గత సంవత్సరం అక్టోబర్ 7న కొందరు ఇజ్రాయెలీలను బందీలుగా నిర్బంధించిన, అమాయక పౌరులను హత్యచేసిన హమస్ చర్య సమర్థనీయంకాదు. ఆ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు ఇజ్రాయెల్ ప్రయత్నించి ఉండాల్సింది. ఆ ప్రయత్నాలు జరగనంతమాత్రాన సైనిక చర్య ద్వారా గాజా ప్రాంతంలోని పాలస్తీనీయులను –స్త్రీ, బాల, వృద్ధుల విచక్షణ లేకుండా బాంబులతో ఇజ్రాయెల్ క్రూరంగా చంపివేయటాన్ని మానవత్వమున్న ఎవరూ సమర్థించరు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ 2023 అక్టోబర్ 24న భద్రతామండలి సమావేశంలో చేసిన వ్యాఖ్యలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తాయి: ''హమస్‌దాడులు శూన్యంలో నుండి పుట్టుకురావటంలేదని గుర్తించటం కూడా ముఖ్యం. పాలస్తీనా ప్రజలు 56 సంవత్సరాలుగా ఆక్రమణలో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఆవాసాల నిర్మాణం ద్వారా తమ భూభాగం నిలకడగా ఆక్రమణకు గురికావటం, హింసకు నిలయం కావటాన్ని పాలస్తీనా ప్రజలు చూశారు. వారి ఆర్థిక వ్యవస్థ ధ్వంసం చేయబడుతున్నది. వారి ప్రజలను వెళ్లగొడుతున్నారు, ఇళ్లు కూల్చివేస్తున్నారు. తమ దయనీయ స్థితికి రాజకీయ పరిష్కారం కోసం వారి ఆశలు అంతరిస్తున్నాయి. అయితే పాలస్తీనా ప్రజల సాధకబాధకాలు హమస్ భయానక దాడులను సమర్థించజాలవు. ఆ భయానక దాడులు పాలస్తీనా ప్రజలను సమష్టిగా శిక్షించటానికి సమర్థన కాజాలవు''. ఈ వ్యాఖ్యలనే కావచ్చు హమస్ పట్ల గుటెర్రస్ పక్షపాతంగా నిందిస్తూ ఇజ్రాయెల్ తాజాగా ఆయన తమ దేశంలో అడుగు పెట్టటాన్ని నిషేధించింది.

యుద్ధ విస్తరణను మానుకోవాలని మోదీ చేసిన సూచనకు నెతన్యాహు ఏమి బదులు చెప్పారో మనకు తెలియదు. చెవి ఒగ్గలేదని భావించవచ్చు. ఎందుకంటే, ఐరాస విజ్ఞప్తులను, ఇంటర్నేషనల్ కోర్టు ఆఫ్ జస్టిస్ (ఐసిజె), ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు (ఐసిసి) నిర్ణయాలను వారు ధిక్కరించారు. అమెరికా ద్వంద్వ ప్రమాణాలు మనకు తెలుసు. అది పెద్ద ఎత్తున ఆయుధాలు సరఫరా చేస్తున్నది. అయినా యుద్ధస్థాయి తగ్గింపునకు అధ్యక్షుడు బైడన్ విజ్ఞప్తికి నెతన్యాహు విలువ ఇవ్వలేదు.యుద్ధ క్షేత్రాల విస్తరణకాంక్షనే ఆయన వ్యక్తం చేశారు.

ఇరాన్ క్షిపణి ప్రయోగాలకు బలమైన ప్రతి చర్య తప్పదని ఇజ్రాయెల్ హెచ్చరించిన నేపథ్యంలో ప్రధాని మోదీ నెతన్యాహుతో సంభాషించారు. మరోవైపున భారత్ క ంపెనీల నుండి ఇజ్రాయెల్‌కు ఆయుధాల విక్రయం పెరుగుతున్నది. అంతర్జాతీయ వ్యవహారాల్లో కీలకమైన పాత్ర పోషించేందుకు భద్రతామండలిలో శాశ్వతస్థానం కోరుతున్న భారత్, 'విశ్వగురు' నాయకత్వంలో నిర్ణయాత్మక చర్యలకన్నా ధర్మోపదేశాలకే పరిమితం కావటం ఆయన బలహీనతకు చిహ్నం. అలీనోద్యమాన్ని అంతర్జాతీయ శక్తిగా కొనసాగించి ఉంటే వర్ధమాన ప్రపంచం చాలామేరకు ఇండియాకు అండగా నిలబడేది.

# మావోయిస్టులు ఈ దేశ పౌరులు కాదా?



కూనంనేని సాంబశివరావు
శాసనసభ్యులు,
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

శ్రీశ్రీ తన కవితలో
''సిందూరం, రక్త చందనం,
బందూకు, సంధ్యారాగం,
పులి చంపిన లేడి నెత్తురూ,
ఎగరేసిన ఎర్రని జెండా,
రుద్రాలిక నాయక జ్వాలిక,
కలకత్తా కాళికా నాలిక,
కావాలోయ్ నవ కవనానికి''

అని విప్లవపోరాటాన్ని ఉద్వేగపరుస్తూ నవ కవనానికి నాందిగా నిప్పు కణికల్లాంటి పద గుంభనంతో శక్తిమంతమైన ప్రేరణ కలిగించారు. ఈనాడు పులి చంపిన లేడి నెత్తురు అనగా రాజ్యహింసలో ప్రాణాలు కోల్పోతున్న అభాగ్యులు, అమాయకులు, అలాగే ప్రశ్నించే యోధులు, అన్యాయంపై తిరుగుబాటే జీవితంగా ఎంచుకున్న విప్లవవీరులు నక్సల్స్, మావోయిస్టులు, ఇంకా గోవింద్ పన్సారే, కల్బుర్గీ, దబోల్కర్, గౌరిలంకేశ్వర్ లాంటి అనేక మంది ప్రశ్నించేయోధులు, కవులు, రచయితలు, మేధావులు రాజ్యహింసకు, రాజ్య కుట్రలకు బలై తమ నెత్తుటి ధారల ద్వారా సమాజ చైతన్య కిరణాలుగా మారుతున్నారు. రాజ్యం, ప్రభుత్వం ''లేడి నెత్తురుని రుచి మరిగిన పులి'' లాగా ప్రశ్నించేవారిపై విరుచుకపడుతూ సమాజంలో భయానక వాతావరణం కల్పిస్తుంటే, రక్షించేవాడే భక్షిస్తుంటే రాజ్యాంగం ద్వారా ఎన్నికై రాజ్యాంగాన్ని కాపాడాల్సినవాడే రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తూ నరమేధం సాగిస్తూ నోరులేని గిరిజనులు, దళితులు, అణగారిన వర్గాలను నిర్మూలించే కార్యక్రమం పెట్టుకుంటే దేశం ఏమైపోతుంది, ఏటువైపు నడుస్తుంది, అన్నార్తులను, అనాథలను కాపాడేది ఎవరు? అందుకే శ్రీ శ్రీ గర్జించిన విధంగా లేడి నెత్తురు నవ కవనానికి నాంది పలకడమే కాకుండా ఏదో ఒకరోజు అసమానతలు లేని సమసమాజ నవోదయానికి ఎర్రబావుటాలై వెలుగు దారి చూపెట్టక తప్పదు. నేడు ఒడిస్సా, బీహార్, చత్తీస్‌ఘడ్, ఝార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లోని దండకారణ్యం ప్రాంతంలో ఈ విధమైన ఆటవిక పాలనను పాలకులు కొనసాగిస్తున్నారు.

సాక్షాత్తు దేశ హోంమంత్రి అమిత్‌షా గత నెల ఆగస్టు 24వ తేదీన 2026 మార్చి నాటికి మావోయిస్టు కార్యకలాపాలను నిర్మూలిస్తామని రాయ్‌పూర్‌లో ప్రకటించారు. ఆ ప్రేరణతోనే చత్తీస్‌ఘడ్‌లోని దంతెవాడ సరిహద్దులో 2024 సెప్టెంబర్ 3న ఎన్‌కౌంటర్‌గా చెప్పబడుతున్న ఘటనలో తొమ్మిది మంది మావోయిస్టులను చంపారు. వెనువెంటనే సెప్టెంబర్ 5న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం పరిధిలో 6గురు మావోయిస్టులు పోలీస్ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. మొత్తంగా ఒక్క 2024లోనే చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోనే 136 మంది మావోయిస్టులు చంపబడ్డారు. సేఫ్ జోన్‌గా భావించి అటు నుండి వచ్చి తెలంగాణలోని భద్రాద్రి ప్రాంతంలో తలదాచుకుంటున్న వారిని నిర్మూలించే కార్యక్రమంలో భాగమే కరకగూడెంలో జరిగిన ఎన్‌కౌంటర్.

రాజ్యహింసలో భాగంగా అది ఏ ప్రభుత్వమైన గానీ 1996 నుంచి 2018 వరకు దాదాపు 15 వేల మంది మావోయిస్టులను హతం చేశారు. ఈ కాలంలో నక్సల్ దాడుల వలన కానీ, పోలీసుల పొరపాట్లవల్ల కానీ దాదాపు 4000 మంది సామాన్య పౌరులు మరణించారు. నక్సల్స్ అయినా, సామాన్యులైనా మరణించిన వేలాది మంది మృతులు, హతులలో ఎక్కువ భాగం పేద, దళిత, ఆదివాసులు ఉన్నారనే విషయం వాస్తవం. నిరుద్యోగం, ఆకలి బాధలు, అణిచివేతలు, సామాజిక అవమానాలు, పేదరికం, భూమి సమస్య, చాలీచాలని వేతనాలు, కండ్ల ముందు కనపడే దౌర్జన్యాలు, అక్రమాలపై ఆవేశంతో కూడిన వర్గ కసే పేదవారు నక్సల్‌గా మారడానికి కారణం. దీనిని సామాజిక సమస్యగా భావించకుండా శాంతిభద్రతల సమస్యగా చిత్రీకరిస్తూ అణిచివేత, నిర్మూలన కార్యక్రమాలకు ప్రభుత్వాలు శ్రీకారం చుట్టడం ఆటవిక రాజ్యాంగాన్ని తలపిస్తుందే గాని, ప్రజాస్వామ్యం భావన మచ్చుకైనా కలగడం లేదు. ఈ విధమైన నిర్మూలన కార్యక్రమాలు మొదలెట్టి రాజ్యాధికారం, పోలీసు వ్యవస్థ ద్వారా మరెంత మంది నిండు ప్రాణాలు బలితీసుకుంటారు? బలైనవారి భార్య, బిడ్డలు, తల్లిదండ్రులు, వారి ఆక్రందనలు పాలకుల చెవులకు వినపడవా? వారి వేదనలు, బాధలు కనపడవా? కమ్యూనిస్టులు, మావోయిస్టులు, ప్రశ్నించేవారు దేశ ద్రోహులా? వారిని చంపడానికి ఏ చట్టాలు వర్తిస్తున్నాయి? దేశంలో ఈనాటి సమన్యాయం నినాదం వెనుక ఉన్నది కమ్యూనిస్టులు కాదా? భారత దేశంలోని విప్లవాలకు, సామాజిక ఉద్యమాలకు పెద్ద దిక్కుగా భాసిల్లినటువంటి చండ్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, ఇతర కమూనిస్టు పార్టీ నాయకులు ఇంద్రజిత్‌గుప్తా, భూపేష్‌గుప్తా, హీరేన్‌ముఖర్జీ, గురుదాస్‌దాస్‌గుప్తా భారతదేశ పార్లమెంటులో ఉత్తమ పార్లమెంటేరియన్లుగా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ విముక్తి కోసం ప్రాణాలర్పించిన 4500 మంది యోధులను అందించినది కమ్యూనిస్టు పార్టీ కాదా? తెలంగాణ మరియు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, అలాగే దేశంలోని అనేక ప్రాంతాల్లోని పేద ప్రజల కొరకు భూ పోరాటాలు, వెట్టి చాకిరి విముక్తి కొరకు, కుల విచక్షణకు వ్యతిరేకంగా ఉద్యమాలు ప్రారంభించింది దేశంలోని కమ్యూనిస్టులు కాదా? ఇంకా దేశం కోసం, తెలంగాణ సమాజం కోసం సర్వస్వం త్యాగం చేసిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్యలాంటి యోధులను అందించినది కమ్యూనిస్టు పార్టీ కాదా? దేశంలోని ప్రతి ప్రగతిగామి చట్టం రూపకల్పన కమ్యూనిస్టుల పోరాట ఫలితం కాదా? ల్యాండ్ సీలింగ్ లాంటి చట్టాల సాధన, 8 గంటల పని హక్కుగానీ, అటవీ హక్కుల చట్టం గానీ, రైతాంగ చట్టాలు గానీ, విద్యావ్యవస్థలో మార్పులు గానీ, సాంస్కృతిక విప్లవాలకుగానీ, తమ కవిత ద్వారా అగ్ని ధారలు కురిపించిన కవులకు ప్రేరణ కల్పించింది కమ్యూనిజం కాదా?

నక్సల్స్ తప్పు చేస్తే చట్ట ప్రకారం శిక్షించవచ్చు. ఏ తప్పు చేయనటువంటి వరవరరావు, సాయిబాబా లాంటి మేధావులను కూడా జైళ్లలో నిర్బంధిస్తున్నారు కదా? బెయిల్ వచ్చిన వరవరరావును కూడా బయటికి రాకుండా ఇప్పటికీ అడ్డుకుంటున్నారు కదా? కేంద్ర విజిలెన్స్ సంస్థల ద్వారా ప్రొఫసర్ హరగోపాల్, జర్నలిస్టు వేణుగోపాల్ లాంటి వారిపైన కూడా ఊపా చట్టాలను ఉపయోగిస్తూ నిర్బంధాలకు గురిచేస్తున్నారు కదా? మంచైనాచెడైనా కోర్టులను ఉపయోగించుకోకుండా నిర్మూలన కార్యక్రమం తలపెట్టడం వెనుక వున్న రహస్య ఎజెండా ఏంటి? డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విరచిత రాజ్యాంగం ప్రసాదించిన పౌరహక్కులను, ప్రశ్నించే గొంతులను అణచివేసే అధికారం మీకు ఏ కొత్త రాజ్యాంగం ఇచ్చింది. మావోయిస్టులుగానీ, మరేనక్సల్స్, కమ్యూనిస్టులు అయినా గానీ, ప్రశ్నించేవారు ఎవరైనా గానీ దేశ ద్రోహులా? రామకృష్ణ, గణపతి, గణేష్ ఇంకా అనేకమంది బాగా చదువుకున్న మేధావులు తమ కుటుంబాలను త్యాగం చేసి అడవిబాటను ఎంచుకున్నారు. వారి మార్గం తప్పు కావచ్చు, వారి ఆవేశం న్యాయమైనదే. ముక్కుపచ్చలారని రామకృష్ణ కుమారుడు మున్నాను కూడా ఇటీవలే ఎన్‌కౌంటర్ పేరుతో హతం చేసిన అంశాన్ని గుర్తు చేస్తున్నాను. కమ్యూనిస్టు పార్టీకి, నక్సల్స్‌కు విధానపరమైన విభేదాలున్నా ప్రశ్నను అణిచివేయడం, ప్రశ్నించే వారిని హననం చేయడాన్ని కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా నలమల్ల గిరిప్రసాద్‌గారు ఉన్న కాలంలో అక్రమ కేసులతో జైళ్లలో మగ్గుతూ, ఎటువంటి అండదండలు లేని వారిని విడిపించడం కొరకు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక లీగల్ సెల్‌ను, పౌరహక్కుల సంఘాన్ని ఏర్పాటు చేయడాన్ని గుర్తుచేస్తున్నాను.

ప్రభుత్వాలు ఆటవిక విధానం ద్వారా మనుషులను మృగాలుగా గావించి చంపటంలో వాటి లక్ష్యం ఏమిటి? దండకారణ్యంలో వున్న సహజవనరులను బహుళజాతి సంస్థలు, బడాకార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికనే విమర్శను త్రోసిపుచ్చలేము. పోలీసు యంత్రాంగమే గాకుండా చత్తీస్‌ఘడ్ లాంటి రాష్ట్రాలలో సల్వాజుడుం లాంటి ప్రైవేట్ ఆర్మీని తయారు చేయడం, గ్రీన్‌హంట్ పేరుతో, ఇప్పుడు ఆపరేషన్ కంగారు పేరుతో వేలాది మందిని చంపుకుంటూ రాక్షసానందం పొందలేరు. చరిత్రలో అణివేతలకు పాల్పడిన రాజుల, చక్రవర్తుల, రాజ్యాలు కూలిపోయాయి. రాజ్యహింస ఏనాడూ విజయం సాధించలేదు. అమిత్‌షా చెప్పినట్లుగా 2026 నాటికి మావోయిస్టులను గానీ, ప్రశ్నించే వారిని గానీ మీరు హతం చేయవచ్చు, సంతోషపడవచ్చు. కానీ, మనిషి ఆలోచనలు, భావాలు, ఆవేదనలు, ఆకలి బాధలు నిరంతరం ఉంటాయి. వాటినుంచే విప్లవాలు పుడుతాయి. కూలిపోయిన సమాజం నుంచి చైతన్య పోరాటాలు విలసిల్లుతాయి. సమాజం ఉన్నంత కాలం ప్రశ్న వుంటుంది. ప్రజలలో భావాలుంటాయి. ప్రశ్న శాశ్వతం. ప్రశ్నను చంపలేరు. భావాలను అణచలేరు. అంతిమంగా ప్రజలే విజేతలు. ప్రపంచంలో హిట్లర్, ముసోలియన్ దగ్గర నుంచి నిజాం రాజు లాంటి వారెందరో కొంతకాలం మాత్రమే ప్రజలను అణచగలిగారు. అణిచివేయబడిన ప్రజలే ఉవ్వెత్తున ఉద్యమంగా మారి నియంతలను మట్టికరిపించిన చరిత్రలెన్నో – మనకండ్లముందే బంగ్లాదేశ్, శ్రీలంక పరిణామాలు చూశాం.

**మావోయిస్టు సోదరులకు సూచన:**

నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారా ప్రజా ప్రభుత్వం స్థాపించాలనే లక్ష్యంగా గల మీ హక్కును ప్రశ్నించలేము. కానీ ఒక సూచన. ప్రజలను సన్నద్ధం చేసి, చైతన్యపరచకుండా విప్లవబాటను ఎంచుకోవడంలో వృధా త్యాగాలు మిగులుతాయి. అలాగే హింసకు ప్రతి హింసే సమాధానంగా ప్రభుత్వ రాజ్యహింసకు బలం చేకూర్చే విధంగా కోవర్టుల పేరుతో సామాన్యులను హతమార్చడం (ఇటీవలే రాధ అనే మహిళను కోవర్టు అనే పేరుతో హతమార్చడం జరిగింది), పోలీసు అధికారులు, క్రింది స్థాయి పోలీసులను హతమార్చడం వలన ప్రజా సానుభూతిని కోల్పోతున్నారు. క్రింది స్థాయి పోలీసులు కూడా పేదవారే. వారి కుటుంబ సభ్యుల వేదనను కూడా అర్థం చేసుకోవాలి. 2010 ఏప్రిల్ 6న దంతెవాడ జిల్లాలో 76 మంది పోలీసులు చంపబడటం, ఆ గతంలో 8 మంది మావోయిస్టులు కూడా మరణించారు. అలాగే 1997 జనవరి 11న కరకగూడెం పోలీస్ స్టేషన్‌పై జరిపిన దాడిలో దాదాపు 18 మంది పోలీసులు మరణించారు. పోలీసులంతా పేద వర్గాలే.

ప్రజల సానుభూతిని కోల్పోకుండా మద్దతును పొందే విధంగా మన చర్యలు ఉండాలి. అలాగే ప్రభుత్వ బలగాలు, సైన్యం, పోలీసులతో కూడిన రాజ్యంపై తిరుగుబాటు చేసే క్రమంలో మన ప్రజాబలాన్ని మనకున్న ప్రజాసైన్యం బలాన్ని కూడా అంచనా వేసుకోవాలి. 1947 సెప్టెంబరు 11న రైతాంగ సాయుధ పోరాటానికి రావి నారాయణరెడ్డి, మఖ్దూం మొహిద్దీన్, బద్దం ఎల్లారెడ్డిలు ఇచ్చిన పిలుపు 1948 సెప్టెంబరు 17 వరకు అద్భుత ప్రజా విజయంగా భావించవచ్చు. అంతిమంగా నిజాం నవాబు నుండి తెలంగాణ విలీన ప్రక్రియ దిగ్విజయంగా జరిగింది. సాయుధ పోరాటం ఆ తదుపరి దాదాపు 1952 వరకు కొనసాగిన క్రమంలో ప్రజా మద్దతు కొరవడటం, వేలాదిమంది అసువులుబాయటం గుర్తు తెచ్చుకోవాల్సిన అవసరమున్నది. అందువలన సరైన సమయంలో సరైన ఎత్తుగడలను లెనిన్ చూపిన మార్గంలో అనుసరించి ముందుగా ప్రజాశ్రేణులను బలమైన ఉద్యమాలలోకి తీసుకురావలసిన అవసరముంటుంది. ఓబిసిలు, దళితులు, గిరిజనులు, ఉద్యోగ, కార్మిక, అసంఘటిత, కనీస వేతనం పొందని కోట్లాది మందిలో రైతాంగం, వ్యవసాయ కూలీలులాంటి వర్గాల్లో పట్టును సాధించుకొని విప్లవ పరివర్తన సాధనకు కృషి చేయవలసిన అవసరముంది. ఆ సమయంలో పాలక వర్గాల వైఖరి విప్లవ శక్తుల పోరాట రూపాన్ని నిర్ణయిస్తుంది. ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా 1964లో కమ్యూనిస్టు పార్టీలో చీలిక దేశానికి తీవ్రమైన నష్టం కలిగించింది.

కమ్యూనిస్టులందరూ కలవాల్సిన సమయం ఉత్పన్నమయింది. ఈ దేశంలో పేద ప్రజలు, అణగారిన వర్గాలు, వామపక్ష మేధావులు కమ్యూనిస్టుల ఏకీకరణకు ఎదురు చూస్తున్నారు. ఆ రోజు మరెంతో దూరంలేదని ఆశిద్దాం.

# మానవాళితో భూగోళానికి అవిభాజ్య బంధం !

అడవుల్లో ఉండే జంతు వృక్షజాలం మానవాళికి వెలకట్టలేని మేలును చేస్తున్నది. మానవ ప్రమేయం లేకుండా స్వతంత్రంగా అడవులలో జీవించే వృక్ష జంతుజాలాన్ని వన్యప్రాణులుగా పిలుస్తారు. వన్యప్రాణుల్లో భారీ ఏనుగులు, జిరాఫీలు, రైనోలతో మొదలు పక్షులు, క్రిమికీటకాలు, సూక్ష్మజీవులు వస్తాయి. దేశవ్యాప్తంగా వన్యప్రాణులను అటవీ సంపదగా కాపాడుకుంటూ, జీవ వైవిధ్యాన్ని పదిలపరుచుకోవాలనే అవగాహన సమాజంలో కల్పించడానికి ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంధ కార్యకర్తలు కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. వన్యప్రాణులను ఆహారంగానే కాకుండా జంతు అవయవాలు, కలప అక్రమ వ్యాపారం కోసం చట్టాలను ఉల్లంఘిం చి వేటాడటం/నరకడం జరుగుతున్న మాట కఠిన వాస్తవం. ప్రతి ఏటా భారత ప్రభుత్వం అక్టోబర్ 2 నుండి 8 వరకు ప్రపంచ వన్యప్రాణి వారోత్సవాలను ప్రతిష్టాత్మకం గా చేబడుతున్నది. అడవుల నరికివేతను కట్టడి చేస్తూ, జాతీయ ఉద్యానవనాలు, జీవావరణ నిల్వలు, వన్యప్రాణి అభయారణ్యాలు ఏర్పాటు చేయడం ద్వారా జీవ వైవిధ్యం కాపాడబడి, పర్యావరణ పరిరక్షణకు ఊతం ఇస్తుందన్న అవగాహన కలిగి ఉండాలి. 68వ ప్రపంచ వన్యప్రాణి వారోత్సవాలు2024 థీమ్‌గా ప్రజల ను భూగోళంతో కలపడం : డిజిటల్ విలక్షణత, వన్యప్రాణుల పరిరక్షణ అనబడే అంశం తీసుకోబడింది.

ఈ వారోత్సవాలలో వన్యప్రాణి పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు, చట్టాల అమలులో పటిష్టత, అవసరమైన నూతన చట్టాల రూపకల్పన, జీవ సంరక్షణ అవస రం, అభాయారణ్యాల ఏర్పాటు, జాతీయ ఉద్యానవనాల స్థాపన, అడవుల నరివేతను వ్యతిరేకించడం వంటి అంశాలలో లోతైన చర్చలు జరుగుతుంది.

ఇండియా అడవుల్లో 91,797 రకాలైన జంతుజాతులు, 46,340 రకాల వృక్షజాతులు ఉన్నాయి. వీటికి తోడుగా 2,634 రకాల చేపల జలజాతుల సంపద మన దేశంలో ఉన్నది. ప్రపంచంలోని జీవజాతుల్లో 80 శాతం వరకు జీనవైవిధ్యం కలిగిన జంతు సంపద మన దేశంలోనే ఉంది. వీటిలో క్షీరదాలు, పక్షులు, సరిసృపాలు, ఉభయచరాలు లాంటి జీవుల అపారసంపద మన అడవులకు, మానవాళికి ఎనలేని సేవలందిస్తున్నాయి. ఉత్తరాన హిమాలయాల నుండి దక్షిణాన కేరళ అడవుల వరకు అపార జీవ వైవిధ్యంతో అటవీ గొర్రెలు, మేకలు, పులు లు, చిరుతలు, అడవి దున్నలు, గేదెలు, అటవీ పిల్లులు, జింకలు, లంగూర్స్, కోతులు, గాడిదలు, ముళ్ళ పందు లు, దుప్పులు, కుందేళ్లు, నక్కలు, ముంగీసలు, హైనాలు, గబ్బిలాలు, కుక్కలు, పలు రకాల పాములు, మొసళ్లు, ఒంటెలు, ఏనుగులు, సింహాలు, తాబేళ్లు, బల్లలు, వైవిధ్యభరిత 2000 రకాల




పక్షులు, ఖడ్గమృగాలు, అపార క్రిమికీటకాలు లాంటి అసంఖ్యాక జంతుజాలం మన అడవుల సౌందర్యాన్ని ఇనుమడింపజేస్తున్నాయి. మన జాతీయ జంతువుగా టైగర్, జాతీయ పక్షిగా నెమలి గుర్తించబడినవి.

జీవ సమతుల్యతకు, పర్యావరణ పరిరక్షణకు, ఆహా ర చక్ర గమనానికి, జీవ వైవిధ్య పరిపుష్టికి, వృక్ష రాజ్య విస్తరణకు, పర్యావరణ శుద్ధికి, వన్య జంతువు సంతాన స్థిరాభివృద్ధికి, పలు రకాలైన కాలుష్యాల కట్టడికి, వృక్షజంతుజాలల వైవిధ్యానికి కాపాడటానికి, పర్యాటకరంగ అభివృద్ధికి, క్రీడలు(ఫిషింగ్, వేట) పరిశోధనలు మొదలగు అంశాలకు వన్యప్రాణుల సంరక్షణ అత్యంత అవసరమని గమనించాలి. వన్యప్రాణుల పరిరక్షణతో పలు అటవీ ఉత్పత్తులైన ఔషధాలు, తేనె, పట్టు, వెంట్రుకలు, ఈకలు, తోలు, చర్మాలు, దంతాలు (చనిపోయిన తరువాత) వంటివి లభిస్తాయి. వన్యప్రాణుల నుండి వంట చెరుకు, కలప, పండ్లు, కాయలు, పువ్వులు, జిగురు లాంటి ఉత్పత్తులు కూడా ప్రత్యేక్షంగా లభిస్తాయి. మన సంస్కృతితో భాగంగా ఏనుగు శిరస్సుగల గణపతి వెంట ఎలుక, దుర్గమాత వెంట పులి, సరస్వతి వెంట నెమలి, శ్రీరాముని వెంట వానరులు, ధైర్యసాహసాలకు ప్రతీకగా సింహం, శివుని మెడలో నాగుపాము వంటి జంతువుల సాహచర్యంతో వన్యప్రాణి ప్రాముఖ్యతలను ఆధ్యాత్మిక పాఠంగా బోధిస్తున్నాయి.

**వన్యప్రాణి పరిరక్షణ సవాళ్లు:**

వన్యప్రాణులతో మానవాళికి ప్రాణ భయం, వాహనాల ధ్వంసం, సాధుజంతులపై దాడి, పంటచేను విధ్వంసం, క్రిమికీటకాలతో పంట తెగుళ్ళు వంటి నష్టాలు కూడా ఉన్నాయి. అడవుల నరికివేత, పోడు వ్యవసాయం, ప్రకృతి వైపరీత్యాలు (అడవులు కాలిపోవడం, భూకంపాలు, వరదలు, తీవ్ర కరువు లాంటి), పారిశ్రామికీకర ణ, డ్యాముల నిర్మాణం, రోడ్లు వేయడం, రైలు మార్గా లు, జలాశయాల రూపకల్పన, అక్రమ సంపాదనకు జంతు వేట, అటవీ సంపద దుర్వినియోగం, పర్యావరణ కాలు ష్యం, భూతాపం, ఓజోన్ పొర పలుచబడడం లాంటి కారణాలతో అటవీ జంతు జాలానికి ప్రమాదం పొంచి ఉన్నది. వనానికి అందాన్నిచ్చే దట్టమైన వృక్షాలు, అనేక రకాల జంతు జాతులు సకల మానవాళికి జీవవైవిధ్యం కల్పిస్తూ అపూర్వ సేవలు అందిస్తున్నాయి. జీవవైవిధ్యానికి విఘాతం కలిగితే కరోనా లాంటి విశ్వ మహమ్మారులు విజృంభిస్తాయని మన ఎదుర్కొంటున్న చేదు అనుభవాలు తెలుపుతున్నాయి. భూమిని నివాసయోగ్యం గ్రహంగా కాపాడుకున్నపుడే భవిష్యత్ తరాలు పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యకర వాతావరణంలో నివసించగలుగుతారు. జీవకోటి సమతుల్యత, జీవ వైవిధ్య సాధనకు వన్యప్రాణులను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని గుర్తించాలి.

# పాలకులకు కనిపించని ప్రయాణికుల అవస్థలు

దేశంలో అత్యంత కీలక సేవారంగం అయిన భారతీయ రైల్వే వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నట్లుగా కనిపిస్తున్నది. కరోనాకాలంలో రద్దు చేసిన అనేకప్యాసింజర్, సూపర్ ఫాస్టు రైళ్లు పునరుద్ధరించకపోగా కొన్ని ప్యాసింజర్ రైళ్లను సూపర్ ఫాస్టులుగా పేరు మార్పిడి చేసిన రైల్వే అధికారులు అదనపు చార్జీలు తీసుకుంటున్నారు. అత్యధికమంది ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగపడుతున్న రైల్వేరంగం ఎడల కేంద్ర ప్రభుత్వానికి ఎంత మాత్రం శ్రద్ధ కనిపించడంలేదు. కోట్లాదిమంది వినియోగించుకుంటున్న రైల్వేను కేంద్ర ప్రభుత్వానికి ఎప్పుడు వదిలించుకోవాలనే కోరిక సర్వం బడా కార్పొరేట్ శక్తులకు అప్పగించాలనే శ్రద్ధ మాత్రమే ఉన్నట్లు అర్థమవుతోంది. బడుగు బలహీన వర్గాలు, పేదప్రజల అవసరాలను తీర్చే వైపున కాకుండా సంపన్నులు మాత్రమే ప్రయాణించే విధంగా రైళ్లను ఏర్పాటు చేస్తున్నట్లుగా కనిపిస్తున్నది. వందేభారత్ ట్రైన్లు, ఎసి రైళ్లను పెంచడం ద్వారా సాధారణ ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేకుండా పోయింది. అత్యధికమంది ప్రజలు వినియోగించుకోనే అవకాశాన్ని లేకుండా చేయటం భారతీ య రైల్వే వ్యవస్థను నిర్వీర్యం చేయడమే కాకుండా రైల్వేలను దివాళా తీయించి అప్పుడు పూర్తిగా ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లుగా కనిపిస్తున్నది. ప్రైవేటురంగంలో వందే భారత్ లాంటి రైళ్లను అధికంగా ప్రవేశపెట్టడం తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర పరిధిలో సరిపడే విధంగా రైళ్లు లేకపోవటం వల్ల ప్రజల అవస్థలను పాలకులు పట్టించుకున్న పాపాన పోవడంలేదు. రైల్వే వ్యవస్థను మెరుగు పరచడానికి రైళ్లను పెంచాలి. దూరప్రాంతాలకు వెళ్లే రైళ్లలో జనరల్ బోగీలను పెంచాలి. అంతర్గత ప్రాంతాలలో ప్యాసింజర్ రైళ్ల సంఖ్యను పెంచాలి. పండగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజల అవసరాలు అధికంగా ఉంటున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం మరింత మెరుగైన చర్యలు తీసుకోవడం ద్వారా రైల్వేలకు ఆదాయాన్ని పెంచడానికి పూనుకున్నట్లు అవుతుంది. దక్షిణ భారతదేశంలో గొప్పగా జరుపుకు నే పండుగలలో ముఖ్యమైన పండుగగా ఉన్న విజయదశమి, దీపావళి, సంక్రాంతి లాంటి పండుగల సమయంలో ప్రజలరద్దీ అధికంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో తగిన విధంగా రైళ్లను పెంచి రవాణా సౌకర్యాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాల్సిన కేంద్రప్రభుత్వం ఏ మాత్రం పట్టించు కోకపోవడంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి.




తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదుతో పాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు దసరా సెలవులు ఇవ్వడంతో సొంత ఊర్లకు, బంధువుల ఇండ్లకు పోతుంటారు. ఉపాధి కోసం వచ్చిన వారు, ఉద్యోగాలు చేసేవారు ఈ సమయంలో ఆంధ్ర నుంచి తెలంగాణకు,అక్కడి నుండి ఇక్కడికి వెళ్లడం, ప్రజల ప్రయాణాలు అధికంగా ఉంటుంన్నాయి. గత వారం రోజులుగా సికింద్రాబాదు నుంచి విజయవాడ వెళ్ళే రైళ్లు అన్నీ కిక్కిరిసి పోతున్నాయి. కేవలం రెండు జనరల్ బోగీలు ఉంటే దానికోసం వందల సంఖ్యలో ప్రయాణికులు ఎగబడుతున్న పరిస్థితి. అందులో కాలుపెట్టే జాగలేని పరిస్థితి నెలకొంది. ప్రయాణంకోసం పూటలు పూటలు స్టేషన్ లో ప్రజలు పడిగాపులు పడుతున్నారు. అంతేకాకుండా ప్రతి రిజర్వేషన్ డబ్బా కు ఇద్దరు ముగ్గరు టిసిలు, పోలీసు సిబ్బంది ఉండి రిజర్వేషన్ల డబ్బాలలో వయోవృద్ధులు, అనారోగ్యాలతో బాధపడుతూ ఉండేవారు, చిన్నపిల్లల తల్లులనుమానవీయకోణంలో కూడా చూడకుండా అడ్డుకుంటున్నా రు. కేంద్ర ప్రభుత్వం సంపన్నుల కోసం మధ్యతరగతి వారి కోసమే కాకుండా దినకూలీలు పేదవాళ్లకు ఉపయోగపడే విధంగా రైల్వేలను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం కాజీపేట ప్రాంతంలో రైల్వేలో మూడో లైన్ ఏర్పాటు చేస్తున్న సమయంలో శాతవాహన, కృష్ణ, ఇంటర్సిటీ, గోల్కొండ లాంటి ఎక్స్ ప్రెస్,సూపర్ ఫాస్టు లు ,పలు ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం వలన ఉద్యోగులు, వివిధ రకాల పనులకు వెళ్లి బ్రతుకుతున్నవారు సాధారణ ప్రయాణికులు అత్యధికంగా రైళ్లను వాడుతున్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను పడుతున్నారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రాంతంలో ప్రజలు ఇంకా తీవ్రంగా అవస్థలను పడుతున్నారు. ప్రజల అవసరాల ను దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ అధికారులు, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. కరోనా కాలంలో రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను అన్నింటినీ పునరుద్ధరించాలి. ప్యాసింజర్ రైళ్లనే సూపర్ ఫాస్టులుగా పేరు మార్చి చార్జీలను రెట్టింపుచేసి వసూలు చేస్తున్నారు. సూపర్ ఫాస్టు, ఎక్స్‌ప్రెస్‌లలో అదనంగా జనరల్ బోగీలు ముందు, వెనుక పెంచాలి. ప ండుగ సమయంలో ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాలి.

జి.అనురాధ, 9959632366
ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షురాలు.

# డిజె సౌండ్ బాక్సులు నిషేధం సబబే

లేఖ

డిజె బాక్స్ శబ్దాల హోరులో డాన్స్ చేస్తూ చేస్తూ ఉన్న పాటునే కొంతమంది యువకులు కుప్పకూలి మరణించే వార్తలు ఈ మధ్య కాలంలో చూస్తున్నాం. వీటికి కారణాలు గుండెపోటు అని వైద్యులు నిర్ధారించారు. ఈ ఎటాక్ అధికశబ్ద ఫలితమే. దీనికి స్పందిస్తూ హైదారాబాద్ నగరంలో డిజె సౌండ్ బాక్సులను నిషేధించడం చాలా మంచి నిర్ణయం. నిషేధిత నిర్ణయాలు తీసుకున్న అధికారులు అభినందనీయులు.

**డబ్ల్యుహెచ్ఒ ఏమి చెబుతుంది:** ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) జీవులకు ప్రమాదం కలిగించే ఎటువంటి శబ్దాన్నయినా శబ్దకాలుష్యమే అని అరవై ఐదు డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్దాన్ని శబ్ద కాలుష్యంగా పరిగణించాలని తెలిపింది. శబ్దతీవ్రతను డెసిబెల్స్(డిబి) ప్రమాణాలలో కొలుస్తారు. ఇది నివాస ప్రాంతాలలో 55 డిబి వరకు, ట్రాఫిక్‌లో 70 డిబి వరకు ఉండొచ్చని తెలిపింది. వృద్ధులు, పిల్లలు ఎక్కువగా ఈ కాలుష్యానికి గురవుతారు. పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యానికి ముప్పును కలిగించడమేగాక వారి విద్యాభ్యాసంపైనా, ప్రవర్తనపైనా ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. బిగ్గర శబ్దం మానవులలో శాశ్వత వినికిడిలోపాన్ని, అల్జీమర్స్ వ్యాధులను, అధిక రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధులు, జీర్ణకోశ వ్యాధులు, ఒత్తిడి, చిరాకు, కోపం వంటి మానసికమైన సమస్యలను కలుగజేస్తాయి. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉంది. అధిక శబ్దాలు కలిగించే కారకాల చుట్టుప్రక్కల పరిసరాలలో వివిధ రకాల పనులు చేసే వారు ఏకాగ్రతపై ప్రభావం చూపి చేసేపనిలో నాణ్యత తగ్గుతుంది. పాఠశాల చుట్టూ అధిక శబ్దం చేసే కారకాలు ఉంటే విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టలేరు. రాత్రివేళల్లో జనావాసాలలో ప్రజలకు నిద్రాభంగం కలుగుతుంది. పెద్ద శబ్ధానికి గురికావడం వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, ఒత్తిడి వంటివి కలుగుతాయి.

ఈ కాలుష్యం మూలాన ప్రజలలో ఎనిమిది శాతం గుండెపోటు, రెండు శాతం రక్తపోటు కలుగజేస్తాయని, ఇంకా సాధారణ శబ్దానికి మించి ఒక డెసిబుల్ పెరుగుదల గుండె, మెదడు వ్యాధుల ప్రభావాన్ని 0.17 నుండి 0.66 శాతం పెంచుతుందని అంతర్జాతీయ అధ్యయన నివేదికలు తెలుపుతున్నాయి. జీవవైవిధ్యం దెబ్బతింటుంది.

**శబ్ద కాలుష్య కారకాలు :** శబ్ద కాలుష్యం పల్లెలలో కంటే పట్టణాలు, నగరాలలో ఎక్కువగా ఉంటుంది. ఈ శబ్ద కాలుష్యం ప్రధానంగా మూడు రకాలైన ప్రాంతాలలో అధికంగా ఉంటుంది. ఈ మధ్యన వివాహాలకు, వేడుకలకు, ఉత్సవాలలో వినియోగిస్తున్న డి.జె స్పీకర్లు నుండి తీవ్రమైన శబ్దం చాలా హానికరం. వీటి వాడకం ప్రభుత్వం నిషేధించింది. ఇంకా బుల్లెట్ బైక్ లలో ఒరిజినల్ సైలెన్సర్లను తొలగించి విపరీత శబ్దాలు చేసే సైలెన్సర్లను బిగించడం వలన రోత పుట్టే శబ్దాలు, జెనరేటర్లు, మైనింగ్, భవన నిర్మాణాలు, బాణాసంచలు, రైళ్ళు , విమానాల నుండి వచ్చే శబ్దాలు ఈ కాలుష్యానికి కారకాలుగా నిలుస్తున్నాయి.

**పరిష్కారాలు :** ముందుగా డి.జె బాక్సు వినియోగించే వారిపై చర్యలు తీసుకోవాలి. వాహనాలలో అధిక తీవ్రత కలిగిన హారన్లు, ఆటోలు, ట్రాక్టర్లలో లౌడ స్పీకర్ల వినియోగం నిషేధించాలి. బోధనాసంస్థలు, ఆసుపత్రులు మొదలైన బహిరంగ ప్రదేశాల్లో హారన్ మోగించడాన్ని నిషేధించాలి. వాణిజ్య, ఆసుపత్రి పారిశ్రామిక భవనాలలో, తగినంత ధ్వనినిరోధక వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. సంగీత వాయిద్యాల ధ్వనిని కావాల్సిన పరిమితులకు నియంత్రించాలి.

దట్టమైన చెట్టులు శబ్దకాలుష్య నివారణలో ఉపయోగపడతాయి. వీటిని రోడ్లు, పరిశ్రమల ఆవరణంలో పెంచాలి. అటవీ, పర్వత, మైనింగ్ ప్రాంతాల్లో పేలుడు పదార్థాలను ఉపయోగించరాదు. చట్టాలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజలు సామాజిక బాధ్యతతో శబ్ద కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేయాలి.

డిజెఎం రావు,
8247045230

## సిఎంఆర్ కుంభకోణంపై సిబిసిఐడి విచారణ : సిపిఐ డిమాండ్



**ప్రజాపక్షం/ఖమ్మం :** సిఎంఆర్ రైస్ కుంభకోణంపై సిబిసిఐడి విచారణ నిర్వహించి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గురువారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో సిఎంఆర్ రైస్ విషయంలో అధికారులు రైస్ మిల్లర్లు కుమ్మకై రూ.400కోట్ల ప్రజా ధనాన్ని మింగేశారని ఆయన ఆరోపించారు. అధికారులు, మిల్లర్లు కుమ్మక్కవుతున్న ప్రభుత్వం ఉదాసీన వైఖరిని అవలంభిస్తుందని ప్రసాద్ తెలిపారు. లేవి బియ్యం విషయంలో మిల్లర్లకు సానుకూలంగా పెద్ద మొత్తం ప్రజల సొమ్మును చెల్లిస్తున్నారని దీని వెనుక పెద్ద కుంభకోణం దాగి ఉందని దశాబ్ద కాలంగా సాగుతున్న ఈ కుంభ కోణానికి సంబంధించి సిబిసిఐడి చేత విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. అవినీతికి పాల్పడిన రైసు మిల్లుల ఎదుట కూడా ఆందోళన చేపడతామని ఆయన తెలిపారు.

## ప్రజాసంఘాలతో పార్టీ బలోపేతం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య




**ప్రజాపక్షం/మణుగూరు :** ప్రజాసంఘాల నిర్మాణంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశానికి కొత్తపల్లి సీతారాములు అధ్యక్షత వహించగా అయోధ్య హాజరై మాట్లాడుతూ పార్టీ పుట్టి డిసెంబర్ 26 నాటికి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కారం కోసం పాటుపడాలని, దీని కోసం గ్రామస్థాయి నుంచి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మీ నారాయణ, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, పట్టణ కార్యదర్శి దుర్గల సుధాకర్ మాట్లాడారు. సమావేశంలో జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య, ఎఐటియుసి మణుగూరు మండల కార్యదర్శి గద్దం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి కామిశెట్టి రామారావు, మాజీ ఎంపిపి ఎడారి రమేష్, కార్యవర్గ సభ్యులు తోట రమేష్ జక్కుల రాజబాబు, ఆదర్ల రాములు, కన్నెబోయిన ప్రసాద్, వజ్రా వెంకటేశ్వర్లు, వరలక్ష్మి , కనితి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పనులపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/తిరుమలయపాలెం :** గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం పట్ల అలసత్వం వహిస్తే చర్యలు ఉంటాయని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తిరుమలాయపాలెం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. గ్రామపంచాయతీలో అవసరం ఉన్న పనులను ముందే గుర్తించి గ్రామ సభ ద్వారా తెలియజేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆమె కోరారు. స్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్, నర్సరీ తదితర ప్రభుత్వ ఆస్తులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద కమ్యూనిటీ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిఒ పి.సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సుజాత గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో విధులకు హాజరు కావాలి

అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కలెక్టరేట్ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కలెక్టరేట్ విభాగాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌లోని అన్నివిభాగాలలో పెండింగ్, రన్నింగ్ ఫైల్స్ వివరాలను తెలుసుకుని సకాలంలో వాటి డిస్పోజల్‌కు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టరేట్‌లో విధులు నిర్వహించే కలెక్టరేట్ సిబ్బంది సకాలం లో విధులకు హాజరు కావాలని, అదేవిధంగా సాయంత్రం విధులు ముగించే సమయంలో కూడా లాగ్ఔట్ తప్పనిసరిగా కావాలని బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన తెలిపారు. సమావేశంలో కలెక్టరేట్ ఎఒ అరుణ, సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రాజెక్టు సర్వే

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం ఖమ్మం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఖమ్మం నియోజక వర్గ పరిధిలో ఫ్యామిలీ డిజిటల్ సర్వే నిర్వహణపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కార్పోరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి ఖమ్మం నగరంలోని 54వ డివిజన్, రఘునాథపాలెం మండలంలోని రాములుతండా గ్రామ పంచాయతీలో సర్వే పకడ్బందీగా నిర్వహించాలని దీని కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి రెండు ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి పది ప్రాంతాలలో సర్వే ప్రారంభించామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఒక పట్టణ, గ్రామీణ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో మాత్రం రెండు గ్రామీణ ప్రాంతాలలో సర్వే జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సర్వే బృందం ఇంటింటికి తిరుగుతూ కుటుంబ వివరాలు సేకరించాలన్నారు. ఈవివరాల ప్రకారం ప్రత్యేక ఐడితో కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందించనున్నట్లు తెలిపారు. ఒక కుటుంబానికి ఒక ఐడితో పాటు ప్రతి కుటుంబ సభ్యుడికి ఒక ఐడి కేటాయింపు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలు అర్హులైన లబ్దిదారులకు సరైన సమయంలో అందించేందుకు ఈ కార్డులు ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. రేషన్‌కార్డుల జారీకి, ఫ్యామిలీ డిజిటల్ సర్వేకు సంబంధం లేదని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం తహసీల్దార్లు సిహెచ్ స్వామి, లూథర్ విల్సన్, కార్పోరేషన్ సహాయ కమిషనర్ సంపత్ కుమార్, రఘునాథపాలెం ఎంపిడిఒ అశోక్‌కుమార్, ఎంపిఒ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం

జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. జిల్లాలో ఉన్న గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై సమీకృత కలెక్టరేట్‌లో గురువారం అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతివారం జిల్లా అధికారులు మూడు సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేసి భోజన నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి కె.సత్యనారాయణ, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి , జిల్లా ఇంచార్జి మైనార్టీ సంక్షేమ అధికారి కె.సత్యనారాయణ, ఆర్‌సిఒ లు కత్తి వెంకట్రామయ్య, కె.నాగేశ్వరరావు, ఇఇలు పి.విన్సెంట్‌రావు, ఎస్ఎస్ రాంకోటి తదితరులు పాల్గొన్నారు.

### కచ్చితమైన వివరాలలో డిజిటల్ కార్డు సర్వే

**భద్రాచలం :** డిజిటల్ కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో చేపట్టే సర్వే కచ్చితమైన వివరాలతో పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్



వి పాటిల్ అన్నారు. ఐదు నియోజకవర్గాల్లో సాగుతున్న సర్వేలో కలెక్టర్ పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో ఏడు గ్రామాలు, మూడు మున్సిపాలిటీలలో వార్డులు ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాలో 2443 కుటుంబాల సర్వే నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్డులో కుటుంబ యజమానికి పేరు, పుట్టిన తేదీలు, కుటుంబ యజమానితో ఉన్న సంబంధం నమోదు చేయాలన్నారు. చనిపోయిన వారి వివరాలు, పెళ్లి చేసుకుని వెళ్లిపోయిన వారి వివరాలు తొలగించాలన్నారు. కొత్తగా వివాహమైన వారి వివరాలు, పిల్లల వివరాలు నమోదు చేయాలన్నారు.

# డెత్ సర్టిఫికెట్ల కేసులో విచారణ ప్రారంభం

**ప్రజాపక్షం/వైరా :** ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురితమైన డెత్ సర్టిఫికెట్లతో రిజిస్ట్రేషన్ కథనంతో నిఘా సంస్థలు విచారణ ప్రారంభించాయి. పల్లిపాడు గ్రామంలో పర్యటించిన నిఘా సంస్థలు వాస్తవాలను తెలుసుకునేందుకు గ్రామంలో విచారించారు. అక్కడ నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చిన పలు విభాగాల అధికారులు రిజిస్ట్రార్‌ను కలిసి ఫేక్ డెత్ సర్టిఫికెట్లతో రిజిస్ట్రేషన్ ఏ విధంగా జరిగింది. దానికి సంబంధించి డాక్యుమెంట్లు చూపించాలని అడగడంతో ప్రస్తుతం ఉన్న సబ్ రిజిస్ట్రార్ రామచంద్రయ్య వారికి డాక్యుమెంట్‌కి సంబంధించిన జీరాక్స్‌ను అందజేశారు. అనంతరం ఫేక్ డెత్ సర్టిఫికెట్లు పెట్టడంతో పాటు అమాయకులను మోసం చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై కూడా ఆ విభాగాల అధికారులు విచారణ చేసినట్టు సమాచారం. అదేవిధంగా ఇప్పటికే జిల్లా పోలీస్ విభాగం ఫేక్ రిజిస్ట్రేషన్‌లో తప్పుడు బర్త్ సర్టిఫికెట్లు ఓ ఐఎఎస్ క్యాడర్‌లో ఉన్న అధికారి జారీ చేసే సర్టిఫికెట్లు సృష్టించడం పట్ల పెద్ద ఎత్తున విచారణ చేపట్టనున్నట్లు సమాచారం.

ప్రజాపక్షం ఎఫెక్ట్



### రిజిస్ట్రేషన్ పేరుతో మమ్ములను వేధించారు

గంధం నగేష్, అంజలి దంపతులు

వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రైటర్ కిరణ్ అతనికి ఏజెంట్లుగా ప్రవర్తిస్తున్న వేలాద్రి వెంకన్న మమ్మలను వేధించి ఇబ్బందులకు గురి చేశారని గంధం నగేష్, అంజలి దంపతులు తెలిపారు. జులై 18 2024న గంధం నగేష్ పేరు మీద పల్లిపాడు గ్రామంలో ఉన్న ఇంటిని రిజిస్ట్రేషన్ చేశారు. ఆ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి డాక్యుమెంట్ రైటర్ కిరణ్ అతను ఏజెంట్లు వేలాద్రి వెంకన్న రిజిస్ట్రేషన్‌తో పాటు లోను ఇప్పిస్తామని చెప్పి రూ.1.20లక్షలు డబ్బులు తీసుకున్నారని, ఆ తర్వాత మమ్మలను తీవ్ర ఇబ్బందులు గురి చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపక్షంతో గంధం అంజలి భర్త నగేష్‌తో కలిసి మాట్లాడుతూ నా భర్తకు మాటలు సరిగా రావని, వేలాద్రి వెంకన్న ఇద్దరు మా ఇంటికి వచ్చి మీ ఇంటిని రిజిస్ట్రేషన్ చేపించడంతో పాటు మీకు లోన్ ఇప్పిస్తామని చెప్పి రిజిస్ట్రేషన్‌కు రూ.1.20లక్షలు డబ్బులు అవుతాయని మేము చేపిస్తాము లోన్ వచ్చిన తర్వాత మాకు ఇవ్వండి అంటూ ఎంటి ప్రాంసరీ నోటు చెక్కులపై సంతకాలు పెట్టించుకున్నారని, మమ్మల్ని డబ్బులు కోసం తీవ్రంగా వేధించారని మనోవేదనకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయకులైన మాతో ఆడుకుంటూ ఆర్థికంగా ఇబ్బందులు గురి చేసి మోసం చేసిన ఆ ముగ్గురిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కఠినంగా శిక్షించాలని మరోసారి ఇలాంటి మోసపూరిత వ్యవహారాలు ఎక్కడ జరగకుండా చూడాలని వారు కోరారు. సబ్ రిజిస్టర్ ఆఫీస్ అంటేనే మా కనుసైగల్లో నడుస్తుందని మేము చెప్పిందే వేదం అంటున్న డాక్యుమెంట్ రైటర్ కిరణ్‌కు ఆయన ఏజెంట్లు వేలాద్రి వెంకన్నపై అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మేము పోలీసులు కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని గురవాయి గూడెం గ్రామ పరిధిలో బుధవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు సుమారు 70 ఎకరాలు పైబడి నేలకు అరగడంతో విషయం తెలుసుకున్న డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి సందర్శించారు. కూసుమంచి గ్రామంలో ఎరువులు, పురుగు మందుల దుకాణాలను కుసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి డీలరు పిఒవైస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల అమ్మకాలను చేయాలని, లైసెన్సు, స్టాక్ బోర్డు, మరియు ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. స్టాక్ బోర్డును రైతులుకి అర్థమయ్యేలా తెలుగులో ప్రదర్శించాలని సూచించారు. ఏ డీలర్ అయినా ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు విత్తన చట్టం, ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్, ఇన్సెక్టిసైడ్స్ ఆక్ట్ మొదలైన వాటికి లోబడి వ్యాపారం చేయాలని, నియమాలను అతిక్రమించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కుసుమంచి రెవెన్యూలో గత రాత్రి గాలులతో కూడిన వర్షానికి దెబ్బతిన్న వరి పొలాలను సందర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మానస, రైతులు బొల్లంపల్లి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి సాయం అందజేత



**ప్రజాపక్షం/బూర్గంపాడు :** కృష్ణసాగర్ పంచాయతీలోని బత్తులనగర్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిన సోడె వెంకటేష్‌కు సోంపల్లి బీట్ ఆఫీసర్ సోడే శ్రీరామ్ గురువారం ఆర్థికసాయం అందజేశారు. ఫారెస్ట్ బేస్ క్యాంప్ కుటుంబాన్ని పరామర్శించి రూ.25వేల విలువ గల ఇంటికి అవసరమైన వంట సామాగ్రి, కిరాణా వస్తువులు, విద్యుత్ వస్తువులు ఫ్యాన్లు, లైట్లు, సర్వీస్ వైరు, నిత్యవసర వస్తువులు, కుటుంబ సభ్యులందరికీ దుస్తులు, మంచాలు, పిల్లలకు బ్యాగ్స్ బుక్స్‌లను అందజేశారు.

## తప్పిదాలకు తావులేకుండా సర్వే

**ప్రజాపక్షం/భద్రాచలం :** డిజిటల్ కార్డు సర్వేలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా జరగాలని జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్ అన్నారు. గురువారం ఆయన సర్వే తీరును పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు, ఇల్లెందు మండల పరిధిలోని పూబల్లి గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బందికి ఆయన తగు సూచనలు చేశారు. నిర్ణీత సమయంలో పైలెట్ ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు. ఇంటి యజమానిగా మహిళ పేరు ఉండాలని, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డిఓ మధు, మున్సిపల్ కమిషనర్ డాకు సింగ్, ఇల్లెందు మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 754 of 2024**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA - Branch** ... Disputant

AND

**DEVARAKONDA SRIDHAR & Others** ... Opponents

1. Mr. DEVARAKONDA SRIDHAR, S/o. RAMULU, Age: 36 years, Occ: BUSINESS, R/o. H.No. 4-81/B, MAHABOOPALLY, KOMPALLI, JAYA SHANKAR BHUPALPALLY.
2. Mr. KASARAPU RAJU, S/o. CHOKKARAO, Age: 35 years, Occ: ARTISAN GRADE-II, O/o. K.T.P.P, CHELPUR, R/o. H.No: 2-46/2, SHYAMNAGAR, KARKAPALLY, LAXMAREDDYPALLY, JAYASHANKAR BHUPALAPPLY.
3. Mr. BIRUDU PUNNAM, S/o. SAMMAIAH, Age: 32 years, Occ: ARTISAN, O/O: K.T.P.P, CHELPUR, R/o. H.No: 1-85, PEDDAPUR, VENKATAPUR, MULUGU.
4. Mr. JANGILI SAMPATH KUMAR, S/o. RAJESHWAR, Age: 36 years, Occ: JR.PLANT ATTENDANT, O/o: K.T.P.P, CHELPUR, R/o. Q.No: T1-45, GENCO-QUARTERS, CHELPUR, JAYA SHANKAR BHUPALPALLY.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **18-10-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 755 of 2024**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA- Branch** ... Disputant

AND

**BUTTI SRINIVAS & Others** ... Opponents

1. Mr. BUTTI SRINIVAS, S/o. MALLAIAH, Age: 45 years, Occ: SR.ASST. O/o. IRRIGATION & C.A.D,MAHABUBAD,R/o.H.No:4-2-369, KOTHUR JENDA, HANUMAKONDA.
2. Mr. GANTA MADHUKAR REDDY, S/o. SAI REDDY, Age: 45 years, Occ: SR.ASST. O/o.IRRIGATION & C.A.D, NARSAMPET, R/o. H.No: 1-7-885/H, NANDI HILLS HUNTER ROAD, HANAMKONDA.
3. Mr. CHEPURI SRI RAMA RAO, S/o. LAXMI NARSIMHA RAO, Age: 58 years, Occ: S.A,O/o. Z.P.S.S, NARAYANAGIRI, DHARMASAGAR, HANUMAKONDA, R/o.H.No: 2-8-742, BHAVANI NAGAR, NEAR BHAVANI TEMPLE, HANAMKONDA.
4. Ms. SRIDHAR SARITHA, W/o. RAJASHEKAR. Age: 44 years, Occ: D.A, O/o. IRRIGATION & C.A.D, NARSAMPET, R/o. H.No: 4-2-369, KOTHURJENDA, HANUMAKONDA, WARANGAL.
5. Ms. BUTTI DHANALAXMI, W/o. SRINIVAS, Age: 43 years, Occ: Private Employee, R/o. H.No: 4-6-91/2, REDDY COLONY,HANUMAKONDA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **18-10-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 760 of 2024**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., WARANGAL-Branch** ... Disputant

AND

**NERELLA NAVEEN & Others** ... Opponents

1. Mr. Nerella Naveen, S/o, Rajaiah, Age: 40 Yrs, Occu: Advocate, R/o: H.No: 2-97, Gurrala Gandi, Rajapally, Narsampet, Warangal.
2. Mr. Muthyala Prasad, S/o, Komuraiah, Age: 50 Yrs, Occu: Police Constable, O/o: Police Commissioner Warangal, R/o: H.No: 2-4-909, Gokulnagar, Hanamkonda.
3. Mr. Pajulapati Kiran, S/o, Ilaiah, Age: 38 Yrs, Occu: Police Constable, O/o: Police Commissioner Warangal, R/o: H.No: 2-17/B, Lingapuram, Chennaraopet, Warangal.
4. Mr. Hatkar Ratansingh, S/o, Somlanayak, Age: 41 Yrs, Occu: S.G.T, O/o: M.P.P.S, Pedapur, Bhupalpally, R/o: H.No: 2-81/1, Ghanapuram, Mulugu.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **18-10-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 761 of 2024**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., WARANGAL-Branch** ... Disputant

AND

**NERELLA NAVEEN & Others** ... Opponents

1. Mr. Nerella Naveen, S/o, Rajaiah, Age: 40 Yrs, Occu: Advocate, R/o: H.No: 2-97, Gurrala Gandi, Rajapally, Narsampet, Warangal.
2. Mr. Majoju Ramesh Kumar, S/o, Venkat Narayana, Age: 55 Yrs, Occu: S.G.T, O/o: Z.P.H.S, Devannapet, Hasanparthy, Hanamkonda, R/o: H.No: 2-12-201, Vidyaranyapuri, Saiganesh Colony, Hanamkonda.
3. Mr. Kummari Nagaraju, S/o, Ramaswamy, Age: 48 Yrs, Occu: Lab technician, O/o: Govt. C.D.&T.B.Hospital, Hanamkonda, R/o: H.No: 15-4-73, Near Substation, Pothananagar, Warangal.
4. Mr. Banoth Saraiah, S/o, Anthya, Age: 53 Yrs, Occu: Higher Grade Asst. O/o: LIC of India, Warangal Branch, R/o: H.No: 2-11, Pathipally, Mulugu.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **18-10-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 742 of 2024**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA-Branch** ...Disputant

AND

**BUTTI SRINIVAS & Others** ... Opponents

1. Mr. BUTTI SRINIVAS, S/o. MALLAIAH, Age: 43 years, Occ: SENIRO ASST., O/o. EXECUITIVE ENGINEER, I AND CAD, DIVISION No: 3, HUSNABAD, SIDDIPET, R/o. H.No. 9-15/2, MAHATHMA NAGAR, THIMMAPUR, KARIMNAGAR.
2. Mr. GANTA MADHUKAR REDDY, S/o. SAI REDDY, Age: 43 years, Occ: SENIRO ASST.,O/o. EXECUITIVE ENGINEER, I AND CAD, SRSP K.C.COLONY, CHINTHAGATTUCAMP, HANAMKONDA, R/o: H.No: 2-12-296, VIDYARANYAPURI, HANAMKONDA, HANUMAKONDA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.18-10-2024 for your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 743 of 2024**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA- Branch** ... Disputant

AND

**ELUKATI MOGILI & Others** ... Opponents

5. Mr. Md. Rahimuddin, S/o, Rajab Ali, Age: 38 Yrs, Occu: Pvt. Employee, R/o: H.No: 2-11-12/A, 100ft Road, Saraswathinagar, Hanumakonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**18-10-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 744 of 2024**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA- Branch** ... Disputant

AND

**BOCHU RANAPRATHAP & Others** ... Opponents

1. Mr. BOCHU RANAPRATHAP, S/o. HAMSAIAH, Age: 29 years, Occ: Business, R/o. S.C COLONY, CHELPUR, GHANPUR, JAYA SHANKAR BHUPALPALLY.
3. Ms. BEERELLI DEEPIKA, D/o. BADRAIAH, Age: 28 years, Occ: House Wife, R/o: S.C COLONY, MULUGU GHANPUR, CHELPUR, JAYASHANKAR BHUPALPALLY.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **18-10-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 745 of 2024**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA-II-Branch** ... Disputant

AND

**KAKKERLA RAJU & Others** ... Opponents

2. Ms. KANUMALA BHAVANI, D/o. MALLESH, Age: 29 years, Occ: ASST ENGINEER, O/o: RWS & S, KODAKANDLA, JANGAON, R/o. H.No: 2-124, PARVATHAGIRI, CHOUTAPALLE, WARANGAL.
3. Ms. KOTAGIRI RAMADEVI, W/o. SWAMY, Age: 43 years, Occ: OFFICE SUB-ORDINATE, O/o. I (T) COMPOTECH, REGT NCC, WARANGAL, R/o. H.No: 5-104, GOUDA STREET, BEHIND GOUDA OFFICE, ARVAPALLI, AREPALLY, WARANGAL.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **18-10-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 746 of 2024**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., KAZIPET-Branch** ... Disputant

AND

**MOTHE KALYANI & Others** ... Opponents

1. Ms. Mothe Kalyani, W/o, Raghavendra Rao, Age: 42 Yrs, Occu: A.E.O, O/o: Mandal Agriculture Office, Elkathurthy, R/o: H.No: 2-12-333/3, Vijayanagar Colony, Opp: K.U.C, Gate, Hanamkonda.
6. Mr. Madanambedu Raghavendra Rao, S/o, Madhusudhan Rao, Age: 47 Yrs, Occu: Business, R/o:H.No:2-12-333/3, Vijayanagar Colony, Opp: K.U.C. Gate, Hanumakonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **18-10-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 747 of 2024**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., KAZIPET-Branch** ... Disputant

AND

**MADHANAMBEDU RAGHAVENDER & Others** ... Opponents

1. Mr. MADHANAMBEDU RAGHAVENDRA RAO, S/o. MADHUSUDHAN RAO, Age: 48 YRS, Occ: BUSINESS, R/o. H.No: 2-12-333/3, VIJAYANAGAR COLONY, OPP: K.U.C. GATE, HANUMAKONDA.
2. Ms. MOTE KALYANI, D/o. ASHOK KUMAR, Age: 43 years, Occ: A.E.O. O/o. MANDAL AGRICULTUREOFFICE, ELKATHURTH, R/o. H.No: 2-12-333/3, VIJAYANAGAR COLONY, HANAMKONDA.
4. Mr. BAVANLAPELLI VENU, S/o. BABU RAO, Age: 37 years, Occ: A.E.O, O/o. MANDAL AGRICULTUREOFFICE, BHEEMADEVARAPALLY, R/o. H.No: 2-25, ANKUSHAPUR, JAMMIKUNTA, KARIMNAGAR.
6. Ms. THOKKALA SUMALATHA, D/o. NADIPI NARSAIAH, Age: 33 years, Occ: A.E.O, O/o. MANDAL AGRICULTURE OFFICE, BHEEMADEVARAPALLY, R/o. H.No: 7-15, S.C. COLONY, MUPPARAM, DHARMASAGAR, HANUMAKONDA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **18-10-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 752 of 2024**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA- Branch** ... Disputant

AND

**SHANIGARAM ANIL & Others** ... Opponents

3. Mr. Valusa Gattaiah, S/o, Mallaiah, Age: 55 Yrs, Occu: Business, R/o: H.No: 39-697/2, Reddy Colony, Hanamkonda.
4. Ms. Shanigaram Rajitha, W/o, Anil, Age: 41 Yrs, Occu: House Wife, R/o: H.No: 2-52, Rudragudem, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**18-10-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 753 of 2024**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA- Branch** ... Disputant

AND

**ONTERU SAGAR & Others** ... Opponents

2. Mr. MADASI SAMBARAJU, S/o. LINGAIAH, Age: 40 years, Occ: JUNIOR ASST. O/o: POLYTECHNIC COLLEGE, PARKAL, R/o. H.No: 3-4, GUNDLA SINGARAM, NEAR LIKKER FACTORY, HANAMKONDA.
3. Mr. PANGA BHADRAIAH, S/o. DURGAIAH, Age: 48 years, Occ: ARTISAN GRADE-II, O/o: K.T.P.P, CHELPUR, R/o. H.No: 6-64/1, VAJINAPALLY, GORLAVEEDU, JAYA SHANKAR BHUPALPALLY.
4. Mr. JILLELA SRINIVAS, S/o. POCHAIAH, Age: 45 years, Occ: WATCHMEN, O/o: GOVT. S.W. BOYS HOSTEL, AZAMNAGAR, R/o. H.No: 3-314/1, MALLAREDDYPALLY, PARAKAL, WARANGAL.
5. Mr. ONTERU BABU, S/o. MONDAIAH, Age: 54 years, Occ: SWAPER,O/o. MPDO, PARKAL, R/o. H.No: 3-318, MALLAREDDYPALLY, PARAKAL, WARANGAL.
7. Mr. KOTHVALI PRADEEP KUMAR, S/o. NARAYANA, Age: 46 years, Occ: RECORD ASSISTANT, O/o: Z.P.H.S, KAMALAPUR, R/o. H.No: 3-136, PARAKAL, MALLAREDDYPALLY, WARANGAL.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **18-10-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

# ‘ఆధార్’ తరహాలో ఫ్యామిలీ హెల్త్ కార్డు

## వరంగల్‌లో పైలెట్ ప్రాజెక్టు సర్వేను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి:** ఆధార్ కార్డు స్థాయిలో త్వరలో ప్రభుత్వం అందించబోయే ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ కార్డులకు ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం వరంగల్ నగరంలోని దేశాయిపేటలో జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపడుతున్న డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వేను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్యామిలీ యూనిట్‌గా కార్డు అందజేయాలని సంకల్పించి సంబంధిత కుటుంబం సమగ్ర ఆరోగ్య సమాచారం అంతా కార్డులో నిక్షిప్తమై ఉండేలా సర్వే చేస్తున్నట్లు తెలిపారు. దేశ స్థాయిలో ఆధార్‌కార్డుకు ఎంతటి ప్రాముఖ్యం ఉందో అదే స్థాయిలో ఫ్యామిలీ కార్డు ఎక్కడి నుండైనా పనిచేసేలా రూపొందించనున్నట్లు తెలిపారు. సర్వే కోసం వరంగల్‌లో రెండు డివిజన్లను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నట్లు తెలిపారు. కుటుంబంలో మరణించిన వారి పేర్లను తొలగించడం, కొత్తగా చేరిన వారి పేర్లను నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి కుటుంబంలో వివాహాలు జరిగిన వారికి కుటుంబాల వారిగా కార్డులను అందించనున్నట్లు తెలిపారు. కార్డులో మహిళను కుటుంబ యజమానిగా పేర్కొంటారని తెలిపారు. దళారులను నమ్మవద్దని, ప్రభుత్వ సిబ్బంది మాత్రమే సర్వే చేస్తారని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు కావేటి కవిత, బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, టిపిఆర్‌ఓ రాజేష్‌కుమార్, తహసీల్దారు ఇక్బాల్, టిఎంసి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### చేప పిల్లల పంపిణీ



మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురవడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ ఉర్సు రంగసముద్రం చెరువులో వంద శాతం రాయితీపై చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. చెరువులో చేప పిల్లలను వదిలిన అనంతరం మంత్రి మాట్లాడుతూ మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ వరమని అన్నారు. కార్పొరేటర్లు మరుపల్ల రవి, చింతాకుల అనిల్, మత్స్యశాఖ అధికారి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ కార్డు సర్వేను పొరపాట్లు లేకుండా చేయాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/గణపురం:** డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం గణపురం మండలం బుర్రకాయలగూడెంలో జరుగుతున్న డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు, గణపురం మండలంలోని బుర్రకాయలగూడెం గ్రామాన్ని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో జరుగుతున్న సర్వే ప్రక్రియ పర్యవేక్షణకు నోడల్ అధికారిగా ఆర్డీఓ మంగిలాల్‌ను నియమించామని తెలిపారు. మున్సిపల్, బుర్రకాయలగూడెం లలో జరుగుతున్న సర్వే ప్రక్రియకు రెండు టీములు ఏర్పాటు చేశామని, ప్రతి టీముకు ముగ్గురు సిబ్బందిని నియమించి నట్లు తెలిపారు. అవసరం మేరకు సర్వేకు అదనపు టీములు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సర్వే ప్రకీయకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ సూచించారుఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఆర్డిఓ మంగిలాల్ గణపురం తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు దేవేందర్, రేమత్ పాషా, జూనియర్ అసిస్టెంట్లు అశోక్, కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి:రేవూరి



**ప్రజాపక్షం/సంగెం:** ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రజా గ్రంథాలయాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి రియాజ్ ప్రారంభించారు. రైతు వేదిక ప్రాంగణంలో మొక్కలను నాటారు. అంతకుముందు గ్రామస్థులు, మహిళలు కోలాటాలు, డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయ ఏర్పాటుకు ఒక గదిని కేటాయించాలన్నారు. నిరుద్యోగులకు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రంథాలయాలను గ్రామాల్లో ఏర్పాటుచేసుకోవాలి రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో గ్రంథాలయ ఏర్పాటుకు కృషి చేస్తానని, ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రవీందర్, పరకాల కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేశ్, మండలాధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టిపల్లి రమేశ్, నాయకులు అంజన్‌రావు, నరహరి, మంగ్యనాయక్, ఆగపాటి ఏపీఆర్‌తోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత రంగాన్ని ఆదుకోవాలి

### చేనేత సహకార సంఘం అధ్యక్షుడు పోరండ్ల కృష్ణ ప్రసాద్



**ప్రజాపక్షం/కమలాపూర్:** చేనేత రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని చేనేత సహకార సంఘం అధ్యక్షుడు పోరండ్ల కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వ్యవసాయం తర్వాత చేనేత రంగమే పెద్దదని, ప్రభుత్వాలు చిన్నచూపు చూడొద్దని, 23 లక్షల త్రిఫ్ట్ ఫండ్ డబ్బులు పంపిణీ చేయడం జరిగిందని, చేనేత రంగాన్ని చిన్న చూపు చూడకుండా అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. కమలాపూర్ మండల కేంద్రంలోని కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వద్ద చేనేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ డబ్బులను పంపిణీ చేశారు. 47 మంది కార్మికులకు 23 లక్షల 76 వేల డబ్బులను పంపిణీ చేయగా, చిందం అశోక్ అనే కార్మికుడు చనిపోగా కుటుంబానికి 5 లక్షల చేనేత భీమా డబ్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్మికుల కోసం త్రిఫ్ట్ ఫండ్ విడుదల చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, కమీషనర్ శైలజ కు కార్మికులు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ శ్యాం, జీఎం రియాజ్, ప్రశాంత్, కార్మికులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ ప్రపంచ కప్‌లో సత్తా చాటిన బంజారా యువతి



**ప్రజాపక్షం/రాయపర్తి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని పన్యానాయక్ తండా గ్రామానికి చెందిన ఆంగోత్ యాకు, మౌనికల కూతురు హోమ్ లెస్ ఫుట్బాల్ ప్రపంచకప్ లో భారతదేశం తరపున సత్తా చాటింది. ఫుట్ బాల్ ఆటలో భారతదేశం తరపున ఎంపికైన కావేరి విరోచితమైన పోరాట పటిమను ప్రదర్శించింది. ఈ ఫుట్బాల్ ప్రపంచకప్ లో భారతదేశం ప్రపంచంలో ఐదో స్థానంలో నిలిచింది. సౌత్ కొరియా రాజధాని సీయోల్‌లో 2024 హోమ్ లెస్ ఫుట్ బాల్ ప్రపంచ కప్ సెప్టెంబర్ 21 నుంచి 28 వరకు జరిగింది. ఈ ప్రపంచ కప్ లో అత్యుత్తమ ఆటను ప్రదర్శించి తొలిసారిగా తండాకు చేరుకుంది. ఈ సందర్భంగా క్రీడాకారిణి ఆంగోత్ కావేరిని తండా వాసులంతా ఘన స్వాగతం పలికారు. చిన్నప్పటినుంచి కావేరి గట్టి పట్టుదల కలిగి ఆటలలో చురుకుగా ఉండేదని తండా వాసులు గుర్తు చేశారు. మారుమూల నిరుపేద బంజారా కుటుంబంలో పుట్టిన కావేరి భారత దేశం తరపున ప్రపంచ కప్ లో ఆడటం చాలా గొప్ప విశేషమని కొనియాడారు. కిష్టాపురం ఎక్స్ రోడ్ దగ్గర ఆమెకు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. అనంతరం పన్యానాయక్ తండా గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శాంతి రాజ్, మాజీ సర్పంచ్ భూక్యా వెంకట్రాం పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తండావాసులు డాక్టర్ భూక్యా రాజారాం నాయక్ మాట్లాడుతూ, కావేరి సాధించిన ఘనత యావత్ క్రీడా లోకానికి స్ఫూర్తి పాఠం అన్నారు. ఈ కార్యక్రమంలో వీరు నాయక్, భూక్యా రవి, భూక్యా శ్రీను, ఆంగోత్ అనిల్ మీ, భూక్యా పాప, భూక్యా లక్పతి, భూక్యా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** రానున్న కొద్ది కాలంలోనే జిల్లాలోని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని, ఆయా శాఖల అధికారులు మంజూరైన రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలంలోని జంగాలపల్లి క్రాస్ నుండి ఎరుకల వాడ వరకు రూ.80లక్షలతో నిర్మించిన రోడ్డు పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఐటిడిఎ, ఆర్అండ్‌బి శాఖల ద్వారా దాదాపు రూ.140 కోట్లతో రోడ్డు పనులను చేపట్టడం జరుగుతుందని, 30 సంవత్సరాల గ్రామీణ ప్రాంతాల ప్రజల కల నెరవేరబోతున్నదని అన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టిన రోడ్డు పనులను రెండు మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా చొరవ చూపాలని, ఇటీవలనే రూ.33కోట్లతో జంగాలపల్లి నుండి అంకన్నగూడెం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ములుగు జిల్లా పర్యాటక ప్రసిద్ధికి ఎక్కడంతో పాటు యునెస్కో గుర్తింపు పొందిన రామప్పు, దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ లక్నవరం సరస్సు లాంటి ప్రాంతాలకు జాతీయ రహదారితో చేపట్టబోతున్నామని స్పష్టం చేశారు. అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరికి రోడ్డుతో అవసరం ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ములుగు నియోజకవర్గానికి గతంలో 3వేల 500 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నిరుపేదలకు అధిక మొత్తంలో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఉద్దేశ్యంతో 5వేల ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలో నిరుపేదలకు 5లక్షలతో ఇందిరమ్మ పేరుతో నిర్మించే ఇంట్లో నిర్మాణ పనులను పూర్తి చేసి స్వంత ఇంటి కలలు నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇన్‌చార్జి సంపత్‌రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ



ములుగు మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నూనేటి ఐలయ్య ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న మంతి సీతక్క బాధిత కుటుంబాన్ని గురువారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మృతి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి మహోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



**ప్రజాపక్షం/హనుమకొండ :** ఓరుగల్లు ఇలవేల్పు దైవం శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలపై అమ్మవారి అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి అమ్మవారి దేవాలయం ఈఓ శేషు భారతి, ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.అలాగే హనుమకొండలోని ఓం శ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవస్థానంలో దేశి శరన్నవత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం శ్రీ పద్మాక్షి అమ్మవారిని నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి దంపతులు సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యే దంపతులు శేయా గణపతి, అమ్మవారి పాదాలను దర్శించుకున్నారు. ఈ వేడుకలలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ ఫ్లో ర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కౌటిల్ రెడ్డి, తోట పవన్, డివిజన్ అధ్యక్షులు సైండ్ల శ్రీకాంత్, కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

## సిపిఐ హనుమకొండ జిల్లా సమితి డిమాండ్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ న్యూశాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బకాయి నిధులు వెంటనే కేటాయించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. 31డివిజన్ న్యూశాయంపేటలో స్థానిక సమస్యలపై సిపిఐ హనుమకొండ జిల్లా సమితి బృందం ఆధ్వర్యంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హాస్పిటల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందా, లేదా తెలుసుకుని హాస్పిటల్‌లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, హాస్పిటల్‌కి సంబంధించిన పరికరాలు గాని, వైద్యం, మందులకు సంబంధించిన సరఫరా ఎలా జరుగుతుంది అనే అంశాలపై హాస్పిటల్ డాక్టర్ మౌనిక, ఇతర సిబ్బందితో సర్వే నిర్వహించడం జరిగింది. గత 18 నెల నుండి హాస్పిటల్ కి సంబంధించిన నిధులు రావడం లేవని, కొన్ని సందర్భాల్లో విద్యుత్ బిల్లులు కట్టకపోవడంతో అధికారులు కరెంట్ కట్ చేసే పరిస్థితి కూడా ఏర్పడిందని, ఈ మధ్యకాలంలో ఆన్‌లైన్ వర్క్ వల్ల పని ఒత్తిడి ఎక్కువగా ఉందని, సిబ్బంది సరిపడా లేరని, అదే విధంగా హాస్పటల్ భవనానికి సంబంధించిన పై పెచ్చులు ఊడి కింద పడుతున్నాయని, ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని డాక్టర్ అనేక విషయాలు సిపిఐ బృందం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు ఎశబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి, మాట్లాడుతూ న్యూ శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత 18 నెలల నుండి బకాయి నిధులు వెంటనే కేటాయించాలని, అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, హాస్పిటల్ కి సంబంధించిన భవణాన్ని వెంటనే మరమ్మత్తు కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి మరమ్మతులు చేయాలని, హాస్పిటల్ కి సంబంధించిన వైద్య పరికరాలతో పాటు నాణ్యమైన మందులు సరఫరా చేయాలని, స్థానిక ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రాణాలు కోల్పోయిన కూలీల కుటుంబాలను ఆదుకోవాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పిడుగుపాటుతో ప్రాణాలు కోల్పోయిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇచ్చి అన్ని విధాల ఆదుకోవాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఉరుములు, మెరుపులు, వర్షంతో పిడుగులు పడడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముగ్గురు మహిళలు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామ వ్యవసాయ కూలీలు పత్తి ఏరడానికి కూలీ పనికి వెళ్లిన ఇటుకాల నిర్మల, సోలెంక రమా పిడుగులు పడి అక్కడికక్కడే మృతి చెందడం ఆ కుటుంబాలను శోకసంద్రంలో ముం చిందన్నారు. కూలి పనికి వెళ్తేగాని కుటుంబాలు గడవని దుస్థితిలో బతకమ్మ పండుగ ప్రారంభమైన రోజున కూడా వారు కూలీ పనికి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. వారి మృతితో భర్త, పిల్లలు కుటుంబ సభ్యులు ఆగమయ్యే విషాదకర పరిస్థితి ఏర్పడిందన్నారు. భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామంలో కూడా మిరప పంటకు మందు చల్లేందుకు వెళ్లిన కరట్లపల్లి లక్ష్మి పిడుగు పడి మరణించడంతో వారి పిల్లలు కుటుంబం తీరని దుఃఖానికి గురైందన్నారు. కూలీల మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు వెంకట్రాములు సానుభూతిని తెలియజేశారు. రెక్కలు ముక్కలు చేసుకొని బతుకుతున్న కష్టజీవులైన వ్యవసాయ కూలీలకు సమగ్రమైన కేంద్ర కార్మిక సంక్షేమ చట్టంచేసి అమలు పరచాలన్నారు.

## తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎస్సార్



**ప్రజాపక్షం/రేగొండ :** కొత్తపల్లి గోరి మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో గురువారం లంబాడీల తీజ్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ యొక్క వేడుకల్లో ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. తీజ్ ఉత్సవాలు ప్రతి ఏటా లంబాడీ కులానికి చెందిన పెళ్ళికాని యువతులు ఎంతో నిష్టతో నెలరోజులపాటు ఉపవాస దీక్షలతో గోధుమ విత్తనాలను పెంచుతారని, అవి మొలకెత్తిన తర్వాత యువతులు తమ తలపై పెట్టుకుని నా ట్యం చేస్తూ ఆటపాటలతో ఈ ఉత్సవాలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేతో లంబాడీ యువతులు, మహిళలు ఫోటోలు దిగి, పాటకు నృత్యాలు చేశారు. వారి నృత్యాలకు ఎమ్మెల్యే కూడా స్టెప్పులేసి వారిలో ఉత్సాహం నింపారు. అనంతరం ఎ మ్మెల్యే కు పలువురు శాలువాలు కప్పి ఘన సన్మానం చే శారు. ఈ కార్యక్రమాలల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజి కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఇప్ప కాయల నరస య్య, గ్రామ కమిటీ అధ్యక్షులు చిగురు మామి డి కుమారస్వామి, నాయకులు, ఓం ప్రకాష్, మటికి సంతోష్, మేకల బిక్షప తి, పాత పెల్లి సంతోష్, ప్రభాకర్, అంబాల చందు, పత్తి తిరుపతి, బ్రహ్మం, అమ్ముల సదయ్య, రాజయ్య, వెంకట్రావు, వీరన్న, వెంకష్, పాల్గొన్నారు.

## సర్వే సమగ్రంగా జరగాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** అర్హులైన ప్రతి కు టుంబానికి సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్ర భుత్వం చేపట్టిన ప్యామిలీ డిజిటల్ సర్వే అన్ని వివరాలను నమోదు చేస్తూ సమగ్రంగా నిర్వయించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం డిజిటల్ సర్వే ప్రారంభం కా గా జనగామ పట్టణంలోని 24వ వార్డుతో పాటు రఘునాథపల్లి మండలంలోని కన్నాయిపల్లి క్షేత్రస్థాయి స ర్వేలో పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేరు జెండర్ పుట్టిన తేదీ, వయస్సు, కుటుంబ పెద్దలతో ఉన్న సం బంధం, ఆదార్ కార్డు, అడ్రస్ తదితరవి అన్ని నమోదు చేయాలన్రాను. ప్రతి రోజు 50 కుటుంబాలకు తగ్గకుం డా సర్వే చేయాలని, ప్రభుత్వ నిర్ణయించిన గడువులో పు పూర్తి చేయాలన్నారు. కాగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ జనగామ మండలంలోని పెద్దతండాలో జరుగుతున్న సర్వేను పరిశీలించగా రోహిత్‌సింగ్ పాలకుర్తి మండలంలోని రాఘవాపురంలో పరిశీలించారు. సర్వే బృందాలకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు.

**ఉపాధ్యాయుల ఎంపిక ధృవపత్రాల పరిశీలన పక్కాగా జర-గాలి**

డిఎస్సిలో ఉపాధ్యాయుల ఎంపిక కోసం జరుగుతున్న ధృవపత్రాల పరిశీలన పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఆదేశించారు. 2024 డిఎస్సి ద్వారా ఉపాధ్యాయ పోస్టుకు ఎంపిక కానున్న వారి ధృవపత్రా లు ప్రిస్టన్ కళాశాలలో పరిశీలిస్తుండగా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. క్వాలిపై అభ్యర్థులో కలెక్టర్ మా ట్లాడారు. స్కూల్ అసిస్టెంట్లకు రెండు కౌంటర్లు, ఎస్‌జిటిలకు ఒకటి, తెలుగు, హింది పండింట్‌కు ఒకటి, పి ఇటిలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు డిఇఒ రాము తెలిపారు. వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిశీలకుల రాలువిజయలక్ష్మి ,విద్యాశాఖ అధికారి రాము, విద్యాశాఖ అధికారులు శ్రీధర్,రామరాజుపాల్గొన్నారు.

## ఉత్కంఠ పోరులో ఖమ్మందే విజయం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** హైదరాబాద్ క్రికెట్ అసియేషన్ సహకారంతో వరంగల్ కేంద్రంగా జరుగుతున్న అండర్ 19 అంతర్ జిల్లా పోటీల్లో పూల్ బి విభాగం లో కరీంనగర్ జట్టు ఆడిన మూడు మ్యాచ్ లో గెలిచి సెమీస్ చేరగా కీలకమైన మ్యాచ్లో చివరి వరకు నిజామాబాద్ జట్టుదే పైచేయి అయినా కూడా ఆఖరి బంతికి ఫలితం తారుమరై గెలిచి సెమీ ఫైనల్ లో ఖమ్మం జట్టు అడుగుపెట్టింది. మొదటి సెమీస్ నేడు మహబూబ్ నగర్, ఖమ్మం జట్ల మధ్య జరుగనుండగా, రెండో సెమీస్ కరీంనగర్, నల్గొండ జట్ల మధ్య జరుగునున్నదని వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ మీడియాకు తెలిపారు. ఆఖరి బంతి వరకు పోరాడి ఒక్క వికెట్ తేడాతో గెలిచి సెమీస్ చేరిన ఖమ్మం కోమటి పల్లి క్రీడా మైదానం లో నిజామాబాద్, ఖమ్మం జట్ల మధ్య జరిగిన కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న నిజామాబాద్ జట్టు నిర్ణీత 45 ఓవర్లు ఎదుర్కొని 207 పరుగుల భారీ స్కోరు చేసింది, నిజామాబాద్ జట్టు ఓపెనర్ ప్రతాప్ 48 పరుగులు చెయ్యగా విక్రాంత్ రెడ్డి 98 బంతులు ఎదుర్కొని 11బౌండరీలు, 11సిక్సర్ సహాయంతో తో 137పరుగులతో నాటౌట్‌గా నిలిచి 207భారీ పరుగులు విజయ లక్ష్యాన్ని ఖమ్మం జట్టు ముందు ఉంచింది. ఖమ్మం బౌలర్ ధృవ తేజ ఒక్కడే 4 వికెట్లతో ప్రత్యర్థి జట్టును కట్టడి చేసి బ్యాటింగ్‌లో 8వికెట్ లో వచ్చి 26పరుగుల పార్ట్నర్ షిప్ పరుగులు సాధించి జట్టు గెలుపులో కీలక భూమిక పోషించారు. 208 పరుగుల లక్ష చేదనలో ఖమ్మం బ్యాట్స్మెన్ దివిన్ 75 ప రుగులు, రత్న ఆర్యన్ 45 పరుగులతో రాణించగా ఆఖరి బంతి వరకు నిజామాబాద్ జట్టు పైపోరాడి గెలిచి 1 వికెట్ తేడాతో గెలుపొంది సెమీఫైనల్ చేరింది.

**63 పరుగుల తేడాతో గెలిచిన కరీంనగర్:**మొగిలిచర్ల క్రీడా మైదానంలో అదిలాబాద్, కరీంనగర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కరీంనగర్ జట్టు నిర్ణీత 50 ఓవర్లు కి గాను 46.3 ఓవర్లు ఎదుర్కొని 165 గౌరవ ప్రమైన పరుగుల సాధించి అల్ అవుట్ కాగా బ్యాట్స్మెన్ విఘ్నేష్ 59 పరుగులతో రాణించగా 166పరుగుల లక్ష్య చేదనలో బరిలోకి దిగిన అదిలాబాద్ జట్టు కేవలం 32.3 ఓవర్లు 102 పరుగులు చేసి అల్ కావడం తో 63 పరుగులతో ఓటమి చెంది సెమీస్ చేరలేక పోయింది.



## చైర్మన్ పీఠం.. కాంగ్రెస్ వశం

**ప్రజాపక్షం/ శాలిగౌరారం (నకిరేకల్):** నల్లగొండ జిల్లా పరిధిలోని నకిరేకల్ మున్సిపల్ ల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీ వశమైంది. 9వ వార్డు కౌన్సిలర్ చౌగోని రజిత శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డులకు 2021 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో బిఆర్ఎస్ నుండి 11 మంది, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (సింహం గుర్తు) ఆరుగురు, కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఒకరు కౌన్సిలర్లుగా గెలుపొందారు. గత కొన్ని నెలల క్రితం 16 మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పై అవిశ్వాసం పెట్టడంతో అవిశ్వాసం నెగ్గింది. గురువారం నల్లగొండ ఆర్‌డిఓ సమక్షంలో కొత్త చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. ఎన్నికలలో 17 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా 9వ వార్డు కౌన్సిలర్ చౌగోని రజిత శ్రీనివాస్‌కు మద్దతు తెలపడంతో చైర్మన్ గా చౌగోని రజిత గెలుపొందారు.

## మొబైల్ లైట్ వెలుగులో సర్టిఫికెట్ల వెరిఫికేషన్

### కొనసాగుతున్న డిఎస్‌సి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన



**ప్రజాపక్షం/నల్లగొండ:** విద్యుత్ అంతరాయం.. మొబైల్ లైట్ల వెలుగులే సర్టిఫికెట్ల వెర్ఫికేషన్‌కు దిక్కు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక డైట్ కళాశాలలో డిఎస్‌సి అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కొనసాగుతుంది. గురువారం 713 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేయాల్సివుండగా రాత్రి వరకు కొనసాగింది. అయితే మధ్యాహ్నం తరువాత జిల్లా కేంద్రంలో వర్షం రావడం వల్ల విద్యుత్ అంతరాయం జరిగింది. గురువారం 543 ఎస్‌జిటి, 130 స్కూల్ అసిస్టెంట్, 30 మంది లాంగ్వేజ్ పండిట్ , 10 మంది పిఈటిలు మొత్తం 713 మంది అభ్యర్థులు హాజరయ్యారు. సాయంత్రం నుంచి కొనసాగిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ విద్యుత్ లేకపోవడంతో అభ్యర్థుల సెల్‌ఫోన్ వెలుగులతోనే తమ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేయించుకున్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మరో రెండు రోజులు కొనసాగుతున్నాయని నల్లగొండ జిల్లాలో 1:3 నిష్పత్తిలో 1815 ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ పండిట, పిఈటి అభ్యర్థులు ఎంపికయ్యారని డిఈఓ బిక్షపతి తెలిపారు.

## సర్వేకు సహకరించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ సర్వేకు కావాల్సిన వివరాలను గృహ యజమానులు అందించి సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 37వ వార్డులో నిర్వహించిన సర్వేను ఆమె సూర్యాపేట ఆర్‌డిఓ వేణుమాధవరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేకు వచ్చే అధికారులకు గృహ యజమానులు తమ కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ కార్డు, వయస్సు, ఫోన్ నెంబర్‌లను అందించి పోటోలో దిగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బైరు శైలేందర్, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఆర్ఐ శ్రీధర్, ఎండి గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఇండ్ల మనోజ్, ఖదీర్, మెప్మా టిఎంసి శ్వేత, సిఓలు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

**పైలెట్ ప్రాజెక్టుగా నారాయణగూడ**

**పెన్‌పహాడ్:** మండలంలో నారాయణగూడ గ్రామాన్ని డిజిటల్ ఫ్యామిలీ కార్డులకు ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నట్లు సూర్యాపేట ఆర్‌డిఓ వేణుమాధవ రావు అన్నారు. గురువారం మండలంలోని నారాయణగూడలో ఇంటింటి సర్వే నిర్వహించి కుటుంబ సభ్యులను వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌లు శ్యాంసుందర్ రెడ్డి, బాణోతు లాలు నాయక్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## మూడు సంవత్సరాలైనా శిక్ష పడలేదు




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరిలో శాంతియుతంగా నిరసన వ్యక్త చేస్తున్న రైతుల మృతికి కారణమైన కేంద్ర మంత్రిపై చర్యలు తీసుకోవాలని ఎస్‌కెఎం జాతీయ కమిటీ పిలుపుతో గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ప్రజా సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, సిపిఐ జిల్లా నాయకులు బుర్ర వెంకటేశ్వర్లు, టిపిఎఫ్ జిల్లా కన్వీనర్ గుంజలూరి కోటయ్య, ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఎఐటియుసి నాయకుల దంతాల రాంబాబులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, గజ్జల మల్లారెడ్డి, ప్రవీణ్, బాణాల వినోద్ రెడ్డి, బొల్కా పవన్, మండడి శ్రీధర్, వీరబోయిన లింగయ్య పాల్గొన్నారు.

## యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి పట్టణ శివారులోగల రాయగిరి ప్రాంతంలో ఉన్న యూనిటీ ఫార్మసీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలతో కళాశాలకు చేరుకొని ఆటపాటలతో సందడి చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేసుకుంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. విద్యార్థినిలు సంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల బతుకమ్మలను కళాత్మకంగా పేర్చి విద్యార్థినులు మహిళా అధ్యాపకులు ఆడి పాడారు. కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ పి.గోవర్ధన్ రెడ్డి, ఫా ర్మసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత, ఏవో సునీత, ఏ.ప్రియాంక, అనిత, పారిజాత, దివ్య, అమూల్య, ఉమా, శ్వేత, సాహితి రెడ్డి, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### కృష్ణా జలాలతో చెరువులను నింపి ప్రజల రుణం తీర్చుకుంటా
### జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** ప్రతి గ్రామానికి, అన్ని మున్సిపల్ వార్డులకు రోడ్లు, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడం, చెరువులను కృష్ణ జలాలతో నింపడమే తన ధ్యేయమని, అప్పుడే ప్రజల రుణం తీర్చుకున్నట్లని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన జిల్లా కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కోటి రూపాయల వ్యయంతో చంద్రగిరి విల్లాస్ నుండి నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రకాశం బజార్లో 75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మటన్ మార్కెట్ ను ప్రారంభించారు. ఏఆర్ నగర్‌లో ముశంపల్లి రోడ్డు నుండి ఏఆర్ నగర్ వరకు 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణంలో 500 కోట్ల రూపాయలతో చేపట్టిన రహదారి, మురికి కాలువల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 6 కోట్ల రూపాయల వ్యయంతో తాళ్లాయిగూడెం, పిట్టంపల్లి వరకు సిసి రోడ్డు నిర్మించేందుకు టెండర్లు పిలిచామని, నెల రోజుల్లో పనులు మొదలు పెడతామని తెలిపారు. చంద్రగిరి విలాస్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి దసరా లోపు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని,పనులు నాణ్యతగా ఉండాలని, వేగంగా చేయాలని మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్లను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. బ్రాహ్మణ వెల్లెంల, ఎస్ఎల్ బిసిలు పూర్తయితే జిల్లాలోని చెరువులను కృష్ణా నీటితో నింపవచ్చని, ఇందులో భాగంగానే బ్రాహ్మణ వెల్లెముల ద్వారా నింపేందుకు నిధులు సైతం విడుదల చేయడం జరిగిందని వెల్లడించారు. ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని అందుకోసం 50 ఎకరాల స్థలాన్ని చూడడం జరిగిందని, 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు.

**పలు ప్రాంతాలను పరిశీలించిన మంత్రి**

పట్టణంలోని మాన్యం చెలక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను మంత్రి కోమటి రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అంతేకాక జైలుఖానా చౌరస్తాను పరిశీలించి, జంక్షన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని, జంక్షన్ విస్తరణతో పాటు, జంక్షన్ ను అందంగా తీర్చిదిద్దాలని ,అంతేకాక యాక్సిడెంట్లు కాకుండా నిరోధించేందుకు జైలు కాంపౌండ్. వాల్ ను కొద్దీ భాగం తొలగించాలని సూచించారు. మంత్రి వెంట అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,ఆర్అండ్‌బి ఎస్ఈ సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, ఆయా వార్డు కౌన్సిలర్లు, తదితరులు ఉన్నారు



# ప్రతి ఇంటికీ డిజిటల్ హెల్త్ కార్డు

### ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్





**ప్రజాపక్షం/తుంగతుర్తి(మద్దిరాల):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కార్డు తరహాలో ప్రతి ఇంటికి డిజిటల్ హెల్త్ కార్డు అందజేస్తున్నట్లు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్ అన్నారు. గురువారం తుంగతుర్తి నియోజకవర్గంలోని మద్దిరాల మండలం రామచంద్రాపురం గ్రామాన్ని ఫైలెట్ ప్రాజెక్టుగాలో భాగంగా సర్వే నిర్వహించగా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ హెల్త్ కార్డు సర్వే చేపడుతుందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఫైలెట్ ప్రాజెక్టు కింద ఒక గ్రామ పంచాయతీ, మున్సిపాలిటిలో ఒక వార్డును ఎంపిక చేసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన కొమెర సాయిబాబా, బుర్ర జమాలు, వెలుగు మణెమ్మ ఇళ్లలో కుటుంబ సభ్యుల వివరాల సేకరణను పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. సర్వే బృందాలు కుటుంబ సభ్యుల వివరాలను జాగ్రత్తగా నమోదు చేసుకోవాలని, ప్రజలు ఆధార్ కార్డుగాని, ఏదైనా గుర్తింపు కార్డు కాని సర్వే బృందాలకు చూపెట్టి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. రామచంద్రాపురంలో 158 గృహాలు గుర్తించామని, 5 బృందాల ద్వారా సర్వేనిర్వహించగా 50శాతం కుటుంబ సభ్యుల వివరాలు సేకరించినట్లు తెలిపారు. శుక్రవారం లేపు సర్వే పూర్తి అవుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి వివి అప్పారావు, తహసీల్దార్ అమీన్ సింగ్, ఎంపిడిఓ సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పుష్ప, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**డిజిటల్ కార్డు సర్వేను పకడ్బందీగా చేపట్టాలి: కలెక్టర్**

తుంగతుర్తి నియోజకవర్గంలోని మద్దిరాల మండలం రామచంద్రాపురం గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ కార్డుల సర్వేను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యుల వివరాలను సర్వే బృందం సభ్యులు పకడ్బందీగా సేకరించాలని చెప్పారు.

## రైతు ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు



**ప్రజాపక్షం/కోదాడ :** సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో లఖింపూర్‌కేరి రైతు ఉద్యమంలో అసువులు బాసిన రైతు అమరవీరులకు గురువారం పట్టణంలోని రంగాధియేటర్ వద్ద ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్‌కెం జిల్లా కన్వీనర్ దొడ్డా వెంకటయ్య పాల్గొని మాట్లాడుతూ 2021వ సంవత్సరంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో లఖింపూర్ కేర్‌లో రైతు వ్యతిరేక మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై కారుతో తొక్కించి కాల్పులు జరిపి ఏడు రైతులతో పాటు ఒక జర్నలిస్టు మృతికి కారణమైన నాటి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా కార్యదర్శి మేకల శ్రీను,ఐఎఫ్‌టియూ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహారావు, సిఐటియు పట్టణ కార్యదర్శి ముత్యాలు,అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి,కౌలు రైతు ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు ప్రసాద్, కామల్ల రవి,దాసరి శ్రీను,గోపి పాల్గొన్నారు.

## ఆరె కటిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక





**ప్రజాపక్షం/ సూర్యాపేట టౌన్:** సూర్యాపేట ఆరె కటిక సంఘం (మాంసం దుకాణందారుల సంక్షేమ సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 4332/92) నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం జిల్లా కేంద్రంలోని పద్మశాలిభవనంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సంఘం పట్టణ అధ్యక్షులుగా జమల్‌పురి పండరినాథ్, ప్రధాన కార్యదర్శిగా జమల్‌పురి రవీందర్, గౌరవ అధ్యక్షులుగా కామ్లేకర్ శంకర్ లాల్, జమల్‌పురి సజన్ లాల్, ఉపాధ్యక్షులుగా కె విఠల్, కోశాధికారిగా సురేష్, సహాయ కార్యదర్శిగా కె రఘుమోహన్, కార్యవర్గ సభ్యులుగా జమల్‌పురి రాజేష్, విజయ్, సంతోష్, శివ, శేఖర్, టి శ్రీనివాస్, మహేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జమల్‌పురి పండరినాథ్ మాట్లాడుతూ ఆరె కటికల మాంసం దుకాణదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో అశోక్, రామచందర్, బాబి, క్రిష్మ పాల్గొన్నారు.

## ధృవీకరణ పత్రాల పరిశీలన



**ప్రజాపక్షం/ సూర్యాపేట కలెక్టరేట్:** ఈనెల 5న డిఎస్‌సికి ఎంపికైన అభ్యర్థుల ధృవీకరణ పత్రాలను పరిశీలన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిఈఓ కార్యాలయంలో 8 కౌంటర్ల ద్వారా అభ్యర్థుల నుండి సర్టిఫికెట్ల తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో 386 మంది ఎంపికయ్యారని వారిలో 1:3 నిష్పత్తిలో సర్టిఫికెట్స్ విచారణ జరుగుతుందని, ఇప్పటి వరకు 206 మంది అభ్యర్థులు మాత్రమే వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. 5తేదీ వరకు కేవలం రెండు రోజులు మాత్రమే అవకాశం ఉన్నందున సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఈఓ అశోక్, ఎం ప్రకాష్, వెంకటేశ్వర్లు, వస్రం, ఉషారాణి, వెంకటయ్య, మల్లారెడ్డి, వెంకటరమణ, ఉపేందర్, శ్రీహరి, దీపాదేవి, నాగేశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## బయటి ధాన్యాన్ని కొనుగోలు చేయొద్దు



### కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ :** ధాన్యం వచ్చిన కొనుగోలు చేసేందుకు సిద్ధం కావాలని ఆయన చెప్పారు. ఈ వానాకాలం ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధం కావాలి ఎట్టి పరిస్థితులలో బయటి ధాన్యాన్ని కొనుగోలు చేయకూడదని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. 2024 25 వానకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, తీసుకోవాల్సిన చర్యలపై గురువారం ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ ధాన్యానికి రూ.2,320, సాధారణ రకానికి రూ. 2,300 మద్దతు ధర ప్రకటించిందని, సన్నధాన్యం ప్రాధాన్యత ఎక్కువగా ఇస్తూ రూ. 500 బోనస్ ను అదనంగా ఇస్తున్నదని, అందువల్ల ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, ఆయా శాఖల అధికారులు ధాన్యం కొనుగోలులో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం కలిపి కొనకూడదని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుండి, ఇతర ప్రాంతాల నుండి జిల్లాకు ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి జాగ్రత్తగా ధాన్యం కొనుగోలు చేయాలని , బయటి ప్రాంతాల నుండి ధాన్యం రాకుండా నిఘా ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, అంతేకాకుండా జిల్లా సరిహద్దులైన వాడపల్లి ,నాగార్జునసాగర్ ల లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ధాన్యం కొనుగోలుకై ప్రత్యేకించి డిఎస్‌ఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఏదైనా సమస్యలకు సంబంధించి 9963 407064 నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని చెప్పారు. అలాగే రాష్ట్రస్థాయిలో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన కంట్రోల్ రూమ్ వివరాలను ఆయన తెలియజేస్తూ 1967 లేదా 180042500333 నంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి, ఎఫ్‌సిఐ అధికారులు ఉన్నారు.

## పకడ్బందీగా డిజిటల్ కార్డు సర్వే





**ప్రజాపక్షం/(నల్లగొండ) కట్టంగూర్ :** కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన నకిరేకల్ నియోజకవర్గం, కట్టంగూర్ మండలం, రామచంద్రాపురం గ్రామంలో ప్రారంభించిన కుటుంబ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. సర్వే బృందాలకు ఇచ్చిన డేటాను ఆయన పరిశీలించి డేటా లో ఉన్న అన్ని కాలమ్స్ ను నింపాలని, ముఖ్యంగా వయస్సు విషయంలో ఆధార్ కార్డు ఆధారంగా ఇప్పటి వయసును రాయాలని బృందాల కు సూచించారు. కాగా రామచంద్రపురంలో 217 కుటుంబాలు ఉండగా, 2 సర్వే బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఒక బృందానికి తహసిల్దార్, మరో బృందానికి ఎంపీడీవోలు నాయకత్వం వహిస్తున్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కట్టంగూరు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి,ఆదాయ,కుల ధ్రువపత్రాల జారీ, తదితర అంశాలపై తహసిల్దార్, సిబ్బందితో సమీక్షించారు. తహసిల్దార్ కార్యాలయ పరిసరాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ధరణిలో మొత్తం 850 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, ఇప్పటివరకు 800 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, తహసిల్దార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. జిల్లా పరిషత్ సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ,ఎంపిడిఓ జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు.

**క్షేత్రస్థాయిలో పరిశీలించాలి : కలెక్టర్**

**ప్రజాపక్షం/బీబీనగర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుటుంబ సభ్యుల వివరాల సేకరణ, డిజిటల్ కార్డుల జారీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం బీబీనగర్ మండలంలోని మహాదేవ్ పూర్ గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫ్యామిలీ డేటా బెస్ ఆధారంగా అధికారులు నిర్వహిస్తున్న సర్వే తీరును కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మండల తహసిల్దార్ శ్రీధర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, పంచాయతీ సెక్రెటరీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెల్లముఖం వేసిన పత్తి రైతులు

### అతివృష్టితో పంట ఆగం
### పెట్టుబడి కూడా పూడని వైనం
### అప్పుల ఊబిలో పత్తిరైతులు



**చేతికి అందిన పంట దెబ్బతినడంతో పత్తి రైతులు తెల్లముఖం వేశారు. అతివృష్టితో పంట ఆగం కావడంతో సాగుకు పెట్టిన పెట్టుబడికూడా పూడని పరిస్థితి. దీంతో పత్తి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు.**

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా రైతులు ఈ ఏడాది 75వేల 425 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. గత ఏడాది అనావృష్టితో నష్టపోయిన రైతులు ఈ ఏడాది పత్తి సాగు తగ్గించారు. దాదాపు 15వేల ఎకరాల్లో పత్తి సాగు తగ్గినట్లు అధికారులు వెల్లడించారు. అయినా పత్తి రైతులకు ఈ ఏడాది కూడా కలిసి రాలేదు. అతివృష్టికారణంతో చేతికి అందిన పంటకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. నల్లరేగడి భూముల్లో సాగు చేయాల్సిన పత్తిని జిల్లాలో ఎర్ర నెల భూముల్లో కూడా రైతులు గత కొన్నిఎళ్లుగా విరివిగా సాగు చేస్తున్నారు. ఇటీవల కురిసిన వరుసగా కురిసిన భారీ వర్షాలతో పత్తిపంట దెబ్బతింది. వర్షాలకు ముందు పత్తి ఏపుగా పెరిగి పూత, కాయతో ఊడలుదిగి చేతికి వచ్చే దశకు చేరింది. అక్కడక్కడ కొంత పత్తి పగిలి ఉండగా తీసేందుకు రైతులు సిద్ధమవుతుండగా ప్రకృతి ఒక్కసారిగా కన్నెర్ర చేసింది. దీంతో చెట్టుపై ఉన్న పూత, కాయ కింద రాలిపోగా పగిలిన పత్తి చేతికి అందకుండానే నల్లబారింది. పత్తి చెట్లు మొత్తం నెలకు ఒరికి రంగు మారడంతో పంట దిగుబడి సగానికి పైగా తగ్గింది. అతివృష్టితో పత్తిపంట ఆగం కావడంతో రైతులకు పెట్టుబడి కూడా పూడని పరిస్థితి నెలకొంది. ఎకరాకు 8 నుండి 10 క్వింటాల వరకు పత్తి దిగుబడి రావాల్సి ఉండగా నేడు 4 నుండి 5క్వింటాలకు మించి వచ్చే అవకాశం లేదని రైతులు వాపోతున్నారు. తమ శ్రమ కాకుండానే పంట సాగుకు నుండి పత్తి తీసే వరకు ఎకరాని రూ. 25వేల నుండి 30వేల వరకు ఖర్చు చేశామని చెబుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం పత్తికి మద్దతు ధర క్వింటాకు రూ. 7521 ప్రకటించగా ప్రస్తుతం మార్కెట్‌లో రూ. 6500 నుండి 7వేల లోపే ధర పలుకుతుంది. ఈ లెక్కన చూస్తే పెట్టుబడి కూడా పూడడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక మంది చిన్న సన్నకారు రైతులు పంట సాగుకు పెట్టుబడి లేక ప్రైవేట్ వడ్డీల వ్యాపారులను ఆశ్రయించి అప్పు లు చేయగా అవి తీరని పరిస్థితి నెలకొని అప్పుల ఊబిలో కూరుకుపోయ్యారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని పత్తి రైతులతో పాటు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## పనిచేయని వివి ప్యాట్లు తరలింపు

**ప్రజాపక్షం / గద్వాల :** పార్లమెంట్ ఎన్నికల సమయంలో పనిచేయని వీవీ ప్యాడ్లను ఈ.సి.ఐ.ఎల్. హైదరాబాదుకు తరలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని గోడౌన్ ను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమక్ష్యంలో పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలసరి తనిఖీల్లో భాగంగా గోదాములో ఉన్న అన్నీ ఇవిఎం, వీవీ ప్యాట్లలను సమగ్రంగా పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు 2024 పార్లమెంట్ ఎన్నికల్లో సక్రమంగా పనిచేయని (8) వీవీ ప్యాట్లను హైదరబాదులోని (ఈసిఐఎల్)కు సురక్షితంగా తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లికార్జున్,ఎన్నికల విభాగం సూపరెండెంట్ నరేష్,వివిధ రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.



## కుటుంబాల వివరాలు నమోదు

### సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** కుటుంబంలో ఏ వ్యక్తి మిస్ కాకుండ అన్ని కుటుంబ వివరాలు పక్కగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సిద్దిపేట మున్సిపల్‌లోని 34వ వార్డు పారుపల్లి ప్యామిలి టిజిటల్ కార్డుల కొరకు అధికారులు నిర్వహిస్తున్న కుటుంబ సభ్యుల వివరాలు నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నమోదు కార్యక్రమాన్ని దగ్గర ఉండి పరిశీలించి కొన్ని కుటుంబాల్లో సభ్యుల వివరాలను కనుక్కున్నారు. కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ప్రజలకు ఏన్నో విధాలుగా లబ్ది చేకూర్చే విధంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు తయారికి అధికారులు తయారు చేస్తున్న జాబితా ఏలాంటి తప్పులకు తావులేకుండ ఏ ఒక్క వ్యక్తి కూడ మిస్ కాకుండ కుటుంబం వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు.సిద్దిపేట ఆర్డీఓ సదానందం, రెవెన్యూ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కుకునూర్‌పల్లి మండలం ముగ్దుంపూర్ గ్రామంలో కుటుంబ డిజిటల్ కార్డు మెంబర్ తయారు కొరకు కుటుంబసభ్యుల వివరాలు నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

## డిజిటల్ హెల్త్ కార్డుల సర్వే

### జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్



**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్:** జగిత్యాలరూరల్ మండలంలోని అంతర్గాం ఒడ్డెర కాలని గురువారం డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డుల సర్వేలో జగిత్యాల కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పాల్గొన్నారు. జిల్లాలో మొదటి గ్రామంగా ఎంపిక చేయబడ్డ ఒడ్డెర కాలనిలో సర్వేలో అధికారులతో కలిసి కలెక్టర్ స్వయంగా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డులకు కుటుంబ వివరాలు ప్రజల నుంచి సేకరించి పక్కాగా నమోదు చేయాలని తెలిపారు. జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల రూరల్ ఎంపిడిఓ రమాదేవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాణినికేతన్ కళాశాలలో సంబరాలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** తెలంగాణ సంస్కృతిలో భాగంగా కరీంనగర్‌లోని వాణినికేతన్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ ఐ.దీపిక ప్రారంభించి విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల విద్యార్థులు కూరగాయల బతుకమ్మ, గాజుల బతుకమ్మ, పెన్నుల బతుకమ్మలు పేర్చి వాల్ల ప్రతిభను చాటారు. కళాశాల సెక్రటరీ ఐ.దీపిక మాట్లాడుతూ తెలంగాణ మహిళలకు బతుకమ్మ పండుగ ఎంతో ఇష్టమని, మహిళల ఆత్మగౌరవాన్ని చాటే పండుగ బతుకమ్మ అన్నారు. తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ అన్నారు. ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అవకాశమిస్తే పట్టభద్రుల సమస్య పరిష్కరిస్తా : నరేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** రానున్న కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి కోరారు. గురువారం కరీంనగర్ పట్టణంలో పలు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలతో పాటు విద్యుత్ భవన్‌లో పలువురు విద్యుత్ ఉద్యోగులను కలిసి తనకు మద్దతు తెలపాలని కోరారు. ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని, పట్టభద్రులకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ఉద్యోగ విద్యారంగ సమస్యలపై పోరాడుతానని వెల్లడించారు. పలువురు కరెస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో బతుకమ్మ సంబరాలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినిలచే అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవతలను పూలతో పూజిస్తారని, అదే పూలను దేవతలుగా పూజించే గొప్ప సంస్కృతి మనది అని అన్నారు. మహిళలకుప్రీతిపాత్రమైన పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు. ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయండి : సిపిఐ వినతి

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలోని శాంతినగర్ పరిధిలో సర్వే నెంబర్ 1581ఏ లో 210 ఎకరాల భూమికి భూకబ్జాదారులు కబ్జా చేయకుండా దానికి ఫెన్సింగ్ చేపించాలని రాజన్న సిరిసిల్లజిల్లా సిపిఐ కార్యదర్శి గుంటి వేణు ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ ప్రభుత్వ భూమిని భూకబ్జాదారులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని, ఇట్టి భూమిని కబ్జాదారులు ఆక్రమించుకోకుండా కాపాడాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఆజ్జ వేణు, సోమ నాగరాజు, మీసం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముడుపులు ముట్టిందెవరికో?!

**పాలకవర్గంలేని సంఘంలో అడ్డదారిన కోట్ల లావాదేవీలు**
**ఇద్దరు కింగ్‌పిన్‌లను కాపాడేందుకేనా?**
**రెండు సంఘాలుగా విడిపోయిన రైస్‌మిల్లర్లు**




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘంలో జరిగిన రూ.2 కోట్ల గోల్‌మాల్ వ్యవహారంలో మరిన్ని కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల సంఘ ంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో లంచాలు అనే విషయంపై బాగోతం రచ్చకెక్కింది.ఆముడుపులనుఅధికారులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు ఇచ్చినట్లుగా సం ఘ నేతలు లెక్కలు చెప్పగా తాజాగా ఆ అధికారులు ఎవరు? ప్రజాప్రతినిధులుఎవరు? అనే చర్చ సాగుతుండగా అసలు లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని సంఘంలో నిలదీస్తున్నారు. కాగా సంఘంలో కీలకంగా వ్యవహరించే ఇద్దరు కింగ్ పిన్‌లను కాపాడడం కోసమే ఈ వ్యవహారం సాగినట్లు తెలిసింది. అసోసియేషన్‌లో చూపిన లెక్కలు సైతం బోగస్‌గా తేలినట్లు సమాచారం. గత ప్రభుత్వంలో అడ్డదారిన దోచుకున్న రూ.2 కోట్ల నగదు లావాదేవీలు కొందరి చేతుల్లోకి మాత్రమే చేరినట్లు తెలుస్తోంది. అందులో గత ప్రభుత్వంలో ఒక ప్రజాప్రతినిధికి చేరగా ఆయన అండతోనే సంఘ నేతలు చెలరేగినట్లు స్పష్టమవుతోంది. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ముడుపులపేరుతో రైస్‌మిల్లర్ల సంఘం నేతలు రైస్‌మిల్లర్ల యాజమాన్యాల నుంచి భారీగా డబ్బులు వసూలు చేశారు. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధి అండతో తమిళనాడుకు జిల్లాలోని రైస్‌మిల్లర్లు బియ్యం ఎగుమతి చేశారు. ధాన్యం, ర్యాకులు, బెడ్‌ల కేటాయింపులో అనేక రకాలుగా దోపిడీ చేశారు. ఈ క్రమంలో రైస్‌మిల్లర్ల యాజమాన్యాల నుంచి భారీగా వసూలు చేసి దాదాపు రూ.2 కోట్ల వరకు సేకరించినట్లు సమాచారం. రైస్‌మిల్లర్ల సంఘం నుంచి బైలా ప్రకారం రూ.5వేలకు మించి చేయాలంటే ఈసీ అనుమతి తప్పనిసరి అని నిబంధన ఉంది. అవన్నీ లెక్క చేయకుండా తప్పుడు రికార్డులు సృష్టించి రూ.2 కోట్లు గోల్‌మాల్ చేశారు. పౌరసరఫరాల శాఖ అధికారులకు రూ.25 లక్షలు ఇచ్చినట్లు రికార్డుల్లో రాసుకోగా అది అబద్ధమని అధికారులు తేల్చి చెబుతున్నారు. మామూళ్ల వ్యవహారంలో అసోసియేషన్‌లో తీవ్ర చర్చ జరుగుతుండగా అధికారుల పేరుతో వసూలు చేసింది ఎంత? వారికి ఇచ్చింది ఎంత? వీరు దాచుకుంది ఎంత? అనే లెక్కలపై లోతుగా ఆరా తీస్తున్నారు. అయితే అవన్నీ సంఘంలో కీలక నేతలుగా వ్యవహరించే ఇద్దరు కింగ్‌పిన్‌లను కాపాడేందుకేనని తెలుస్తోంది. వారు చెప్పిందే వేదంగా రైస్ మిల్లర్లను అదుపులో పెట్టుకున్నారు. వారి వ్యవహారంతో సంఘంలో రెండు వర్గాలయ్యాయి. రా రైస్ సంఘం పేరుతో మరొకటి పెట్టుకున్నారు.

**అడ్డదారిన కోట్ల లావాదేవీలు!**

గత 18 నెలలుగా పాలకవర్గం లేని అసోసియేషన్‌లో సంఘ నేతలుగా ప్రకటించుకుని అడ్డదారిన కోట్ల రూపాయల లావాదేవీలు నిర్వహించారు. గత ప్రభుత్వంలో ఓ ప్రజాప్రతినిధి అండతో పాలకవర్గం ప్రకటించుకోగా చెక్ పవర్ సంపాదించుకుని తాము ఆడిందే ఆట పాడిందే పాటగా కార్యకలాపాలు కొనసాగించారు. ఆ ఇద్దరు కీలక నేతలను కాపాడింది ఆ ప్రజాప్రతినిధే.. వారికి తోడు కొందరు అధికారులు జత కలిచినట్లు సమాచారం. ప్రజాప్రతినిధి పైరవీతో మామూల్ల మత్తులో సదరు ఆఫీసర్లు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వ్యవహారంలోనూ సంఘం నేతలు చెప్పిందే వేదంగా మారింది. కోట్ల రూపాయలు బకాయిలున్నా వీరిని ముట్టుకోరు.. అదే రైస్‌మిల్లర్ల సంఘంలోని మిల్లర్లకు సమస్య వస్తే లంచాలివ్వనిదే పనికాదన్నట్లు వ్యవహరిస్తారు.. ఇలా అన్నీ రకాలుగా కింగ్‌పిన్‌ల దోపిడీ సాగుతున్నా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం పట్ల యధేచ్ఛగా ఉంటున్నారు. రైస్‌మిల్లర్ల యాజమాన్యాల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తుండగా కేవలం ఇద్దరు కింగ్‌పిన్‌లను కాపాడుకునేందుకేనా?అనే చర్చ నడుస్తుండగా ఈ వ్యవహారంపై ఏసిబి ప్రత్యేక దృష్టిసారించింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా ఈ రైస్‌మిల్లర్ల వ్యవహారంపై ఎందుకు దృష్టిసారించడం లేదన్న వాదన వినిపిస్తోంది.

# కులవృత్తుల వారికి సాంకేతిక శిక్షణ

### మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కుల వృత్తుల వారికి సాంకేతిక శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అధ్యక్షతన లోయర్ మానేరు డ్యాంలో 100 శాతం సబ్సిడీతో చేప పిల్లలవిడుదల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి పొన్నం హాజరై ఎల్ఎండిలో గంగమ్మ తల్లికి పూజలు చేసి చేప పిల్లలు విడుదల చేశారు. పొన్నం మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీలో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనని, కొన్నేళ్లుగా చేపపిల్లల పంపిణీ చేసిన న్యాయబద్ధంగా బకాయిలు ఇప్పించడం, ఇప్పుడు సప్లై చేసిన వారికి త్వరగా బిల్లులు చెల్లించాలని ముఖ్యమంత్రి చెప్పడంతో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు.చేపలు ఆరోగ్యానికి మంచిదని, ఎంత ఉత్పత్తి జరిగితే అంత మత్స్యకారుల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందన్నారు. బడ్జెట్ సమావేశాల్లో రివ్యూ చేస్తుంటే చెల్లించాల్సిన బిల్లులు రూ.40 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, రూ.75 వేల కోట్ల పనులు సాంక్షన్ చేసి పెండింగ్ పెట్టారన్నారు. మానేరులో 30 లక్షల చేప పిల్లలు కాదని, 60 లక్షల చేప పిల్లల కెపాసిటీ ఉందన్నారు. చేప పిల్లల ఉత్పత్తిలో ఉత్తర తెలంగాణలోనే కరీంనగర్ అతి పెద్దదన్నారు. హుస్నాబాద్‌లోని అన్ని చెరువుల్లో చేప పిల్లలు పంపిణీకి మూడు జిల్లాల అధికారులతో మాట్లాడి ఉపాధి కల్పించేలా చేస్తున్నామన్నారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ ఎన్ని ఒడిదుడుగులు, ఎన్ని కష్టాలు ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అకుంఠిత దీక్షతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వం చేపపిల్లల పేరుతో దొంగ బిల్లులు పెట్టిందన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మేయర్ సునీల్‌రావు, ఫిషరీస్ కమిషనర్ ప్రియాంక అలా, కలెక్టర్ పమేలా సత్పతి, మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా చైర్మన్ పిట్టల రవీందర్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నేత వెలిచాల రాజేందర్‌రావు, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, హుజురాబాద్ ఇంచార్జి వొడితెల ప్రణవ్, కార్పోరేటర్లు, పట్టణ కాంగ్రెస్ నాయకులున్నారు.



ఇంటింటికీ వెళ్లి వివరాలు నమోదు

**కొత్తపల్లి:** డిజిటల్ కార్డు నమోదు కార్యక్రమాన్ని కరీంనగర్ నియోజకవర్గంలోని రూరల్ మండలం తాహెర్ కొండాపూర్‌లో గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు.స్వయంగా గ్రామంలో పలు నివాసాలకు వెళ్లి వివరాలు అడిగి ఫ్యామిలీ డిజిటల్ కార్డులో నమోదు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆధార్ కార్డు తీరుగా ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ కార్డుల ద్వారానే రేషన్ కార్డు, హెల్త్ కార్డు, పించన్‌పథకాలన్నింటికీ ప్రామాణికంగా చూస్తారన్నారు.డిజిటల్ గుర్తింపు కార్డు ఫ్యామిలీ పెద్దగా మహిళ పేరుమీదనే వస్తుందని, ఇబ్బందులుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆర్డీవో మహేశ్వర్‌రావు, తహసీల్దార్, ఎంపిడివో, పంచాయతీ కార్యదర్శులు, కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జిపురుమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 17వ బెటాలియన్‌లో స్పోర్ట్స్ మీట్




**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లా అర్బన్ పరిధి అయిన సర్దాపూర్ నందు గల 17వ పోలీస్ బెటాలియన్ లో అడిషనల్ డిజిపి సంజయ్ కుమార్ జైన్ ఐపిఎస్ టిజిఎస్‌పి బెటాలియన్స్ ఆదేశాల మేరకు బెటాలియన్ ఇంటర్ కంపెనీస్ అన్యువల్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్‌ను ముఖ్య అతిథిగా వచ్చినటువంటి బెటాలియన్ కమాండెంట్ ఎస్. శ్రీనివాస్ రావు. శాంతి కపోతాలను ఎగరవేసి స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. కమాండెంట్ మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది తీరిక లేకుండా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ సిబ్బంది మానసిక ఉల్లాసం కోసం అన్యువల్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్ ఈ నెల 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. అసిస్టెంట్ కమాండెంట్లు సాంబశివరావు, రాందాసు, ఉదయ భాస్కర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రమీల, ఆర్ఐలు పి. నారాయణ, బి. శ్రీధర్, బి. శ్రీనివాస్, పి. శ్రీనివాస్, సిహెచ్ నేమాజీ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాపర్‌వైర్ దొంగలముఠా గుట్టురట్టు



**ప్రజాపక్షం /సుల్తానాబాద్:** దొంగ తనాలని వృత్తిగా ఎంచుకొని లక్షల రూపాయల విలువగల కాపర్ వైర్ చోరీలకు పాల్పడుతూ వచ్చిన డబ్బుతో జలసాలు చేస్తూ జీవ నంసాగిస్తున్న దొంగల ముఠాను సుల్తానాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా పెద్దపల్లి మంచిర్యాల భూపాల్‌పల్లి జిల్లాలలో ట్రాన్స్ఫార్మర్ లో ఉన్న కాపర్ వైరు చోరీలకు పాల్పడే మూటగా ఏర్పడి మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ రిపేర్ షాప్ ను గమనించిన నిందితులు సెప్టెంబర్ 23 తేదీన అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో తాళాలు వేసి ఉన్న ట్రాన్స్ఫార్మర్ రిపేర్ షాప్ ను గమనించి వెనుక వైపు కిటికీ రాడ్లను యాక్సిడ్ బ్లేడ్ తో కట్ చేసి లోపలికి ప్రవేశించి లోపల ఉన్న 300 కేజీల కాపర్ వైర్లను సంచులలో నింపుకొని ఆటోలో పారిపోయారని పేర్కొన్నారు. షాపు యజమాని గాయం నరేందర్ రెడ్డి, ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై శ్రావణ్ కుమార్ బృందం దొంగల కోసం సిసి కెమెరాల ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టారు దొంగలించిన సొత్తును ఆటోలో బెల్లంపల్లికి తీసుకువెళ్లగా పసుపులేటి శ్రీనివాస్, షాపు వద్ద 250 కేజీల కాపర్ అమ్మడంతో లక్ష రూపాయలు రాగా వాటిని నిందితులు పంచుకున్నారని మరో 50 కేజీల కాపర్లు హైదరాబాద్ కు చెందిన రాము, అనే వ్యక్తికి విక్రయించేందుకు నిందితులు వెళ్లారని తెలిపారు. నిందితులు అందరూ మంచిర్యాల జిల్లా మందమరికి చెందినవారుగా పేర్కొన్నారు. నిందితులు ఏ వన్ గుర్రాల చిన్న భూమయ్య, మందమరి యాపిల్ ఏరియాకు చెందిన వ్యక్తి పరారీలో ఉన్నారని పేర్కొన్నారు, అలాగే రాము, సైతం అందుబాటులో లేదని వివరించారు నిందితులలో ఏ టు పిట్టల సురేందర్, పై గతంలో(9)కేసులు ఉండగా ఎ3 సిలివేరు శంకరయ్య, పై (7) కేసులు మందమరి కాటారం మంథని పోలీస్ స్టేషన్‌లో నమోదయి ఉన్నాయని పేర్కొన్నారు. జైలుకు వెళ్లి రావడం తిరిగి నేరాలకు పాల్పడడం వీరి ప్రవృత్తి అని పేర్కొన్నారు. నిందితులు ఎ టు పిట్టల సురేందర్, ఎ3 సిలివేరి శంకరయ్య, ఏ ఫోర్ గోశిక కార్తీక్, ఏ5 కడమండ శ్రీకాంత్, పసుపులేటి శ్రీనివాస్ అని తెలిపారు. నిందితులను గురువారం సుల్తానాబాద్‌కు తిరిగి పాల్పడేందుకు రాగా స్థానిక బస్టాండ్ సమీపాన అదుపులోకి తీసుకొని చోరీకి పాల్పడిన కాపర్ వైరు 2లక్షల నలభై వేల రూపాయల విలువ గల వైరు ద్విచక్ర వాహనం అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు పేర్కొన్నారు.. నిందితులను పట్టుకునేందుకు చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై సిహెచ్.శ్రావణ్‌కుమార్, ఏఎస్ఐ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ డి.రమేష్, జి రమేష్, జి రాజ్‌కుమార్, ఎండి ఇమ్రాజ్, లకు రివార్డులను అందించి అభినందించారు. సీఐ సుబ్బారెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలోరాజ్యసభ సభ్యులు దామోదర్‌రెడ్డి కేఆర్ సురేష్ రెడ్డి నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి గురువారం కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ భూమి పూజ చేశారు. అనంతరం ఎస్సీ కమ్యూనిటి హాల్‌కు వెళ్లి షెడ్డు ఏర్పాటు కోసం కృషి చేయాలని ఎస్సీ కమ్యూనిటి సభ్యులు వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, నేమూరి సత్యనారాయణ, మాజీ కో ఆప్షన్ సభ్యులుచిన్నారెడ్డి,దశరథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, కంతం రమేష్, ఎలుక అశోక్‌గౌడ్, బైన నడిపి మల్లయ్య, తోకల డేవిడ్, సుంకరి రాజేష్, దుద్దుల మైపాల్, సమ్మెట రఘు, కోటి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి నిరసన సెగ



**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి సొంత నియోజకవర్గంలో నిరసన సెగ తలిగింది. ఇటీవల దుబ్బాకలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై సామాజిక మాధ్యమాల్లో అసభ్య వ్యాఖ్యలతో ట్రోలింగ్ చేయడం వెనుక దుబ్బాక బిఆర్ఎస్‌నాయకులు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి హస్తముందని ఆరోపిస్తూ, దుబ్బాకలో ఎమ్మెల్యే పర్యటనను కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కోడిగుడ్లతో కాన్వాయ్‌లోని వాహనాలపై దాడికి పాల్పడ్డారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పోటాపోటీ నినాదాలతో దుబ్బాక పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ఇరువురి వర్గాల కార్యకర్తలను, నాయకులను కట్టడి చేశారు.

## ప్రతిపక్ష ఎమ్మెల్యేను అడ్డుకోవడం విడ్డూరం



**ప్రజాపక్షం/దుబ్బాక:** ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేను అడ్డుకునే పరిస్థితి అధికార పార్టీకి వచ్చిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం దుబ్బాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో స్థానిక కౌన్సిలర్ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలో 20 వార్డులలోఅభివృద్ధిపై సమీక్షించిన అనంతరం ఆయన మీడియాతోమాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నెరవేర్చ దమ్ములేక కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలను పాల్పడుతుందని ఎమ్మెల్యే విమర్శించారు. కేవలం 9 మాసాలలోనే రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందని, అన్ని వ్యవస్థ నిర్వీర్యమయ్యాయన్నారు. జిల్లా ఇంచార్జీ మంత్రి సోషల్ మీడియా పోస్ట్‌ల మూలంగా కంట తడిపెడితే బాధ అనిపించిందన్నారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రి మీద సోష ల్ మీడియాలో పోస్టులు పెడితే చట్టం ద్వారా చర్యలు తీసుకోవాల్సింది పోయి ఏడుస్తుంటే సామాన్య మహిళల పరిస్థితి ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నించారు.సోషల్ మీడియాలో కించపరిచే పోస్టులు పెట్టె వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికిఉంటే అసెంబ్లీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రులు, అధికారులు పని చేయడం లేదని అన్ని వ్యవస్థలు విఫలమయ్యాయన్నారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గంలోసమావేశం నిర్వహించుకునే హక్కు లేదా అని ప్రశ్నించారు. మున్సిపల్ చైర్మన్ గన్నె వనితభూంరెడ్డి, మాజీ జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఇల్లెందుల శ్రీనివాస్, ఆస యాదగిరి, నాయకులు తదితరులు ఉన్నారు.

# గోదాంపై విచారణకు డిమాండ్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సుల్తానాబాద్ రైల్వే ట్రాక్ పక్కన రాణి అండ్ కో గోదాంలో ప్రమాదవశాత్తు బీహార్ కార్మికుడు మృతిపై సమగ్ర విచారణ జరపకుండానే తూతూ మంత్రంగా యుద్ధ ప్రాతిపదికన పోస్టుమార్టం నిర్వహించి ఇక్కడే ఖననం చేయడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తుందని ఏఐటియుసి పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ అభిప్రాయపడ్డారు.కనీసం గోదాంలో వలస కార్మికులు పనిచేయాలని ఎన్ఓ సి కార్మిక శాఖ. అనుమతి గోదాం లైసెన్స్ఎటువంటిచట్టపరమైన అనుమతి పత్రాలు లేకుండానే గోదాంలో బీహార్ కార్మికులతో వెట్టి శ్రమ దోపిడీ చేయిస్తున్నారన్నారు. బీహార్ కార్మికుని మృతి అనేక అనుమానాలకు తావిస్తుందని ఈ విషయంలో గోదాం ఇన్చార్జ్ ఓనర్ ఎవరో కార్మిక శాఖకు తెలియదని చెప్పడం నిజంగానే మనం బీహార్ లో పనిచేస్తున్నామా అనే అనుమానాలకు తావిస్తుందని వెంటనే గోదాం పై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్. పౌరసరఫరాల శాఖ అధికారులు తక్షణమే గోదాంలో తనిఖీలు నిర్వహించి గోదామును వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గోదాము ముందు హమాలి ఫెడరేషన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రత్యక్ష పోరాటాలకు శ్రీకారం చుట్టవలసి వస్తుందనిహెచ్చరించారు. బీహార్ హమాలి మృతి పట్ల సంబంధిత జిల్లా కార్మిక శాఖ అధికారులు వెంటనే ప్రెస్ మీట్ పెట్టి విషయాలు వివరించాలని ఏఐటియుసి పెద్దపల్లి డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారీ సునీల్ డిమాండ్ చేశారు.

## 5రోజులలో కుటుంబాల వివరాల సేకరణ

### పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/ముత్తారం :** గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామాన్ని కలెక్టర్ సందర్శించి జరుగుతున్న సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి కుటుంబం వివరాలు పకడ్బందీగా సేకరించాలని, 5 రోజుల వ్యవధిలో కుటుంబ వివరాల సేకరణ పూర్తి చేయాలని, అక్టోబర్ 9న సేకరించిన వివరాల స్క్రూటినీ చేసి , అక్టోబర్ 10న ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు సంబంధించి సమాచారంతో కూడిన నివేదిక సమర్పించాలని తెలిపారు. అనంతరం ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముత్తారం తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో 356 ధాన్యం కొనుగోలు కేంద్రాలు



ప్రజాపక్షం/కామారెడ్డిప్రతినిధి: కామారెడ్డి జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్(2024 25) సంవత్సరంలో 356 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో సంబందిత అధికారులతో మాట్లాడారు. కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేసి వరి క్వింటాళుకు ఏ గ్రేడ్ ధాన్యానికి రూ 2320, కామన్ రకానికి రూ 2300 మరియు సన్న వడ్లు విక్రయించే రైతులకు అదనంగా క్వింటాల్‌కు రూ 500 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలుకేంద్రాల వద్ద సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కార్యాలయంలో టోల్‌ఫ్రీ నెంబర్ 08468220051 ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ జి.రాజేందర్, అసిస్టెంట్ జిల్లా పౌరసరఫరాల అధికారి కె.వై.ఎల్ నర్సింహా రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్, ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కోఆపరేటివ్, మార్కెటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల పట్టణంలోని గోదావరి నది తీరంలో ఎంసిహెచ్ ఆసుపత్రి పక్కన వైకుంఠదామం నిర్మాణానికి మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు గురువారం శంకుస్థాపన చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో వైకుంఠదామం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుడగా వర్షాలు కురిసిన సమయంలో గోదావరినది ఉప్పొంగినప్పుడు రోడ్డు పక్కనే అనేక సార్లు అంత్యక్రియలు నిర్వహించిన దాఖళాలు అనేకంగా ఉన్నాయి. వీటిన్నింటిని దృష్టిలో ఉంచుకుని మంచిర్యాల ఎమ్మెల్యే నాలుగు కోట్ల రూపాయల నిధులతో వైకుంఠ దామం నిర్మాణంకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్య డ్రైవింగ్‌తో యువకుడిని ఢీకొన్న టిప్పర్



ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధి: రోడ్డుపక్కన మోటార్ సైకిల్‌పై కూర్చుని మాట్లాడుతున్న యువకున్ని టిప్పర్ ఢీకొన్న ఘటన జిల్లాలోని మాచారెడ్డి మండలం భవానిపేట్ గ్రామ శివారులో గురువారం జరిగింది. గాంధారి మండలం యాచారం గ్రామానికి చెందిన మాలోత్ జైలెసింగ్(38) రోడ్డు పక్కన మోటార్ సైకిల్ నిలిపి ఫోన్ మాట్లాడుతున్నాడు. ఈ క్రమంలో వెనకాల మట్టి లోడ్‌తో వస్తున్న టిప్పర్ ఆయనను ఢీకొట్టి కొద్ది దూరం లాక్కుని పోయి పొలాల్లో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో జైలెసింగ్ శరీరం నుజ్జునుజ్జయింది. మాచారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసుకుని ఆంబులెన్స్‌లో అతన్ని హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. టిప్పర్ డ్రైవర్ అతివేగంగా నిర్లర్క్ష్యంగా డ్రైవింగ్ చేస్తుండడంతోనే రోడ్డు పక్కన ఉన్న మోటరిస్టు ప్రమాదానికి కారణమైందని పోలీసులు వెళ్ళడించారు. మాచారెడ్డి రహదారిలో మొరం, మట్టి, కంకర టిప్పర్లు అతివేగంగా వెళ్తూ నిర్లక్ష్యంగా నడపడం వలన పలువురి ప్రాణాలను బలిగొంటున్నాయని, ఇలాంటి ట ఇప్పర్లను అరికట్టాలని మాచారెడ్డి మండల వాసులు పోలీసును, రవాణాశాఖ, రెవెన్యూశాఖ అధికారులను కోరుతున్నారు.

## గంజాయి నిందితుల అరెస్ట్



ప్రజాపక్షం/నస్పూర్ : నిషేధిత గంజాయికి అలవాటు పడి జల్సాల కొరకు తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతున్న నిందితులను గురువారం నస్పూర్ ఎస్ఐ ఎన్ సుగుణాకర్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు నస్పూర్ తీగల్ పహాడ్ శివారులోని క్రషర్ మిల్ చెట్ల పొదలలోకి వెళ్లగా గంజాయి పంచుకుంటున్న ఏడుగురు నిందితులు పోలీసులను చూసి పారిపోతుండగా వారిలో ముగ్గురు నిందితులను గోదారి రాజు, జాడి వంశీ, సాయి కుమార్‌లను పట్టుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. 1.5 కిలోల గంజాయి, రెండు సెల్ ఫోన్లను స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు. భద్రాచలం నుండి నిందితులు గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

## జహీరాబాద్‌లో సినీతార రాశి ఖన్నా సందడి



ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: జహిరాబాద్ లో తెలుగు సినీతార రాశి ఖన్నా సందడి చేసి అభిమానులు ఊర్రుతలూగించింది. గురువారం పట్టణంలో ప్రముఖ వ్యాపార వేత్తలు అల్లాడి జుజు ఫ్యామిలీల ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్వీ మాల్ ను హీరోయిన రాశి ఖన్నా ప్రారంభించారు. మాల నూతన హంగులతో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసినప్పటికి వస్త్రాల దరలు సామాన్యులకు అందుబాటులోనే ఉంటాయన్నారు. రాశి ఖన్నా ను చేసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బర్దిపూర్ ఆశ్రమ పీఠాధి పతి అవదూత గిరి మహారాజ్ జ్యోత ప్రజ్వలనే చేసారు. మాజీ మంత్రి హరీష్‌రావు ,ఎంపి సురేష్ శట్కార్ సెట్విన్ చైర్మన్ గిరిదర్ రెడ్డి ఎంఎల్ ఏ మాణిక్ రావు , బీజేపి రాష్ట్ర నేత జైపాల్ రెడ్డి, మాజీ మంత్రి చంద్ర శేఖర్, మాజీ ఇండ్రస్ట్రీస్ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, డిసిఎం ఎస్ , చైర్మన్ శివకుమార్ తదితరులు మాల్ ను విజిట్ చేసారు. మాల్ యజమానులు అల్లాడి నర్సింలు ,అనిల్ ఖాజులు అతిధులను సన్మానించారు.

# రైతుల కోసమే కొనుగోలు కేంద్రాలు

ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



ప్రజాపక్షం/బోధన్: దళారులను నమ్మి రైతులు మోసపోవద్దనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో సోసైటీ చైర్మన్ శరత్ ఆధ్వర్యంలో సోయా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు సోయా పంట పండించి దళారులకు అమ్మి మోసపోతున్నారని రైతు శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రూ.4892 గిట్టుబాటు ధరను అందిస్తుందన్నారు. రైతులందరూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోని సోయా, వరి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్పెడ్ ఛైర్మన్ మార గంగారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ అంకు సంధ్య దామోదర్, టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, తహసీల్దార్ విఠల్, నాయకులు నరేందర్ రెడ్డి, శంకర్ మాజీ సర్పంచ్ నానా పటేల్ రైతులు పాల్గొన్నారు.

## చెక్కులతో ఆడబిడ్డలకు ఆసరా..

ప్రజాపక్షం/నేరడిగొండ : మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి , రూ.1,00,116/ చొప్పున గురువారం 23 మంది లబ్ధిదారులకు బోథ్ శాసన సభ్యులు అనిల్ జాధవ్ చేతుల మీదుగా అందజేయడం జరిగిందని మండల తహసీల్దార్ కలీం, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ పథకాలు పేదింటి ఆడ బిడ్డలకి ఆసరాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అందించి దేశానికి దిక్సూచిగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఎంపీపీ రాథోడ్ సజన్, నారాయణ సింగ్, నాయకులు, అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## డిఎస్‌సి అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించాలి

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధి: డీఎస్సీ 2024 లో క్వాలిఫై అయిన అభ్యర్థుల ధృవపత్రాల ధృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్‌లో ధృవీకరణ పత్రాల పరిశీలన తీరును గురువారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1240 మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అందరి ధృవీకరణ పత్రాలు పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. అక్టోబర్ 5 లోగా పరిశీలన పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నందునా సర్టిఫికేట్ల పరిశీలనకు 10 టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తదితరులున్నారు.

## ఆర్థిక మోసాలపై ప్రజలకు అవగాహన

కలెక్టర్ వెంకటేష్ దోత్రే




ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : వివిధ పద్ధతులలో జరుగుతున్న ఆర్థిక మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, రిజర్వ్, బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఎజిఎం రాధిక భరత్‌లతో కలిసి అన్ని శాఖల అధికారులు ఉద్యోగులకు ఆర్థిక మోసాలు, నగదు రహిత లావాదేవాలు, ఆర్థిక అక్షరాస్యత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పద్దతులతో జరిగే ఆర్థిక మోసాలపై ప్రజలు అవగాహన కల్గి ఉండి, మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అపరిచితుల నుండి వచ్చే ఫోన్ కాల్స్‌లకు ఎట్టి పరిస్థితులో స్పందించకూడదని, మన బ్యాంకు ఖాతా వివరాలు, ఎటిఎం కార్డు పిన్ నెంబర్ వివరాలు ఇతరులకు తెలువకూడదని, వాటి వివరాలు క్కడ వ్రాసి ఉంచకూడదని అన్నారు. సాంకేతిక అభివృద్ధి చెందడంతో సాంకేతికతను వినియోగంచుకుని మోసాలు కూడా వేగంగా జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో ప్రజలు తాము నగదు ఆన్‌లైన్‌లో బదిలీ చేసే సమయంలో లబ్దిదారులు వివరాలు సరిచేసుకొని పంపించాలని అన్నారు. ఆర్థిక మోసానికి గుఐనట్లయితే వెంటనే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోట్ ఫ్రి నెంబర్ 1930లో తెలియపర్చాలని, సమీప బ్యాంకుకు వెళ్లి వెంటనే ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అనంతరం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎజిఎం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆర్థక మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, జిల్లా అధికారులు, కలెక్టరేట్‌లోని వివిధ శాఖల సిబ్బంది, అధికారులు, పాల్గొన్నారు.

## పుదీనా పండే నేల, నీరున్న భూముల్లో ఫార్మా చిచ్చా?

డప్పూర్ అంటేనే పుదీనాకు ప్రసిద్ధి గాంచిన ప్రదేశం

మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు మండిపాటు



ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి: జహిరాబాద్ నియోజకవర్గం నాల్కల్ మండలం డప్పూర్ గ్రామంలో పార్మా సీటి ఏర్పాటకు వ్యతిరేకంగా రైతులతో నిర్వహిస్తున్న రచ్చబండ కార్యక్రమంకకు మాజీ మంత్రి ,సిద్దిపేట ఎమ్మెల్యే టీ. హరీష్ రావు ఎమ్మెల్యేలు కె. మాణిక్ రావు ,చింత ప్రభాకర్ ,సునీతా లక్ష్మారెడ్డి,కొత్త ప్రభాకర్ రెడ్డి ,డిఇఎంఎస్ చైర్మన్ శివకుమార్ ,మాజీ చైర్మన్ దేవి ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. రైతుల పోలాల్లో తిరిగి పంటలను హరీష్‌రావు పరిశీలించారు. ఫార్మా కంపెనీలకు తమ భూములు ఇవ్వమని హరీష్‌రావు ముందు రైతులు తేల్చి చెప్పారు. రైతుల పోరాటానికి అండగా ఉండి న్యాయం జరిగే వరకు రైతులతోనే ఉంటాని హరీష్‌రావు భరోసా నిచ్చిమాట్లాడారు. రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందన్నారు. ఫార్మా సిటీ ఇంతకు ముందు మంజూరై అన్ని అనుమతులు వచ్చిన చోట పెట్టకుండా రియల్ స్టేట్ వ్యాపారం చేయటానికి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. రియల్ స్టేట్ వ్యాపారం చేసి బ్రోకరా లేక ముఖ్య మంత్రి అని ప్రశ్నించాడు. నిన్ను ముఖ్య మంత్రిని చేసింది పేదల్లో భూములను గుంజుకోవడానికా అని నిలదీశారు. ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ పేరుతో అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తాను అని రాహుల్ గాంధీ సమక్షంలో అన్న ముఖ్య మంత్రి రేవంత్ ఇప్పుడు ఆ మాటను మర్చిపోయాడన్నారు. ఋణ మాపీ కూడ ఇంత వరకు అమలు కాలేదని దేవుళ్ల మీద ఓట్టు బెట్టి ఋణ మాఫీ పూర్తిగా చేయకుండా దేవున్ని సైతం మోసం చేసిండని విమర్శించారు. రాళ్ల ,గుట్టలు ఉన్న స్థలాలలో పార్మా కంపెనీ ఆ పేరుతో రేవంత్ రెడ్డి విషం కులుపటానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. అవసరం వస్తే నేను మీ ఎమ్మెల్యే ఇక్కడే ఉంటాం ఎవరు వస్తారో చూస్తాం అన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హాయాంలో మీ గ్రామంలో చెరువు పనులు చేయించాం, సబ్ స్టేషన్ ఏర్పాటు చేశాం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మీ భూములను గుంజుకోవటానికి ప్రయత్నిం చేస్తుందన్నారు. డప్పూర్ అంటేనే పుదీన్‌కు ప్రసిద్ది గాంచిన ప్రదేశమని ఆలాంటి భూములో పార్మా కంపెనీ ఏర్పాటు చేయడం అన్యాయమన్నారు.

## డిజిటల్ కార్డుల సర్వేలో సమగ్రతకు ప్రాధాన్యం

ప్రజాపక్షం/కంది: సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని తోపుకొండ గ్రామంలో కుటుంబ సభ్యులు వివరాల సేకరణ డిజిటల్ కార్డుల జారీ కోసం చేపట్టిన సర్వేను గురువారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. సర్వే ప్రక్రియను సమగ్రంగా పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని ఆమె అధికారులకు కఠిన సూచనలు చేశారు. కలెక్టర్ క్రాంతి వల్లూరు సర్వే నిర్వహణ పద్దతులను పరిశీలించేందుకు అధికారులతో కలసి గ్రామాన్ని సదర్శించారు. అదికారులు కుటుంబ డేటా బేస్ ఆధారంగా సర్వే చేస్తుండగా ఆమె పలు సూచనలు చేశారు. సర్వేలో ప్రతి కుటుంబానికి సంబందించిన సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలన ఏలాంటి తప్పిదాలకు తావు లేకుండా సవ్యంగా సేకరణ జరగాలని సూచించారు.



## బిసి హాస్టల్ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ప్రజాపక్షం/ఆసిఫాబాద్: బిసి హాస్టల్స్‌లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల 12 నెలల వేతనాలు చెల్లించాలని ఐఎన్‌టియూసి రాష్ట్ర నాయకులు బ్రహ్మానందం డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ముందు వేతనాలు చెల్లించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఇంచార్జి సజీవన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ కు గత 12 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, చాలీ చాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియూసి నాయకులు తిరుపతి, కొమురయ్య, అన్సర్, లక్ష్మి , శారద, పార్వతి, శకుంతల, పాల్గొన్నారు.




## తప్పిదాలకు తావు లేకుండా డిజిటల్ కార్డుల సర్వే



కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి: కుటుంబ సభ్యుల వివరాల సేకరణ, డిజిటల్ కార్డుల జారీ కోసం పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని డిచ్‌పల్లి మండలం సాంపల్లిలో, ఆర్మూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని మున్సిపల్ వార్డు నెంబర్ 2 పరిధిలో కొనసాగుతున్న డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యామిఈ డేటా బేస్ ఆధారంగా అధికారులు సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా పొందుపర్చాలన్నారు. ఇంటి నెంబర్, చిరునామా, కుటుంబ యజమాని ఎవరు, ఇతర కుటుంబ సభ్యులకు యజమానితో గల సంబంధం వంటి వివరాలను పక్కాగా సేకరించాలని కలెక్టర్ సూచించారు. నిర్ణీత సమయంలోపు పైలెట్ సర్వేను పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఏ ఒక్క కుటుంబం కూడా తప్పిపోకుండా నూటికి నూరు శాతం డిజిటల్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియను పకడ్బంధీగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాగా డిజిటల్ కార్డుల పైలెట్ సర్వే కోసం జిల్లాలోని ఆర్మూర్ నియోజకవర్గానికి సంబంధించి రాంపూర్ గ్రామంతో పాటు ఆర్మూర్ మున్సిపల్ పట్టణంలోని వార్డు నెం. 2 ఎంపిక చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బాల్కొండ సెగ్మెంట్‌లో బాల్కొండ మండలం శ్రీరాంపూర్, భీమ్‌గల్ మున్సిపల్ 7వ వార్డును బోధన్ నియోజకవర్గంలో బోధన్ మండలం లంగ్డాపూర్, బోధన్ మున్సిపాలిటీలోని 25వ వార్డును, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి 38, 45వ డివిజన్లను, రూరల్ నియోజకవర్గ పరిధిలో డిచ్‌పల్లి మండలం సాంపల్లి ,నిజామాబాద్ నగరపాలక సంస్థ పరిధిలోని 3వ డివిజన్‌ను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి డిజిటల్ సర్వే ప్రక్రియ జరిపిస్తున్నామని కలెక్టర్ వివరించారు. బోధన్ ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



ప్రజాపక్షం/పాపన్నపేట: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గ మాత సన్నిధిలో గురువారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆలయ ఈవో చంద్రశేఖర్ పట్టు వస్త్రలు సమర్పించగా, రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. పల్లకి సేవలో ఉత్సవ విగ్రహాన్ని గోకుల్ షెడ్ వరకు భాజా భజంత్రాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టాపించారు. ఆలయం నుండి మంజీరా నది ప్రవహించ దంతో నది వరకు మాదా నంద సరసతి స్వామి పూజారులతో కలిసి వెళ్లి గంగా హారతి ఇచ్చారు. అనంతరం దేవి శరన్నవ రాత్రుల సందర్భంగా ఉత్సవ పండితులు సనాతన శర్మ, ఆలయ పూజారులు శంకర్ శర్మ, పార్థివ శర్మ, మురళి శర్మ, వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారు మొదటి రోజైన గురువారం (శైలిపుత్రి) బాలా త్రిపుర సుందరి దేవిగా ముదురు పసుపు వర్ణంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చింది. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు అందజేశారు. నవరాత్రుల సందర్భంగా ఏడుపాయలకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మంచిర్యాల ఐబిలో సమీకృత మార్కెట్ భవన నిర్మాణం కూల్చివేత

ప్రజాపక్షం/మంచిర్యాలటౌన్: మంచిర్యాల పట్టణంతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు ఇబ్బందిగా మారిన గోదావరినది సమీపంలో కట్టిన మాతా శిశు ఆసుపత్రి నిర్మాణంను అతి త్వరలో మంచిర్యాల పట్టణం ఐబి చౌరస్తాలోని సమీకృత మార్కెట్ భవనం నిర్మిస్తున్న స్థలంలోనే నిర్మించి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చేస్తామని మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. గురువారం మంచిర్యాల ఐబి చౌరస్తాలో గత ఎమ్మెల్యే హయాంలో నిర్మాణంలో ఉన్న సమీకృత మార్కెట్ భవనం నిర్మాణంలో ఉండగా దాన్ని కూల్చివేసే పనులు ప్రారంభించారు. అనంతరం లాంచనంగా సమీకృత భవనం నిర్మాణంను జెసిబిలతో కూల్చివేసే కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మంచిర్యాల నడిబొడ్డున సూపర్ స్పెషాలిటి మాతా శిశు ఆసుపతి నిర్మించడం వల్ల నా జన్మ చరిత్రాత్మమవుతుందన్నారు. అనాలోచితంగా మాతా శిశు ఆసుపత్రిని గోదావరి నది తీరంలో నిర్మించి మార్కెట్‌ను నడిబొడ్డున నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. ఏడు అంతస్తులలో ఆధునిక సదుపాయాలు ఉంటాయని పేర్కొన్నారు. రెండు అంతస్తులో తుక్కవ పేమెంట్‌తో ఉన్నత స్థాయి వైద్యం అందిస్తారని, ఇప్పటికే ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు తొలివిడతగా కేటాయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు సురేఖ, మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్యణ తదితరులు పాల్గొన్నారు.



## క్లోరో హైడ్రేట్, ఆల్ఫ్రాజోలం పట్టివేత



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లా కేంద్రంలోని ద్వారక నగర్,శాంతి నగర్ లో స్టేట్ ఎక్సైజ్ టాస్స్ ఫోర్స్,నిర్మల్ ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు గురువారం రోజున చేపట్టారు.ఈ తనిఖీల్లో భాగంగా 26 సంచులలో 728 కేజీల క్లోరో హైడ్రైడ్,మూడు కిలోల ఆల్ఫోజోలం స్వాధీనం చేసుకున్నారు.హైదరాబాదులోని హెడ్ ఆఫీస్ నుంచి వచ్చిన సమాచారం ప్రకారం గా జిల్లా కేంద్రంలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎక్సైజ్ ఎస్ టి.ఎఫ్ సూపర్డెంట్ ప్రదీప్ రావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విటీ విలువ సూమరు.రూ.43లక్షలు ఉంటుందని ఎక్సైజ్ అధికారులు అంచనా వేస్తున్నామని,ఈ మత్తు పదార్థాలు సరఫరా లో ఎవరెవరి ప్రాత ఉందో అని వివరాలు తెలుసుకుంటామని,నిషేదిత పదార్థాలు అమ్మడం చట్టరీత్య నేరమని,అన్ని తెలిసి కూడా ఇలా చేయడం నేరమే అవుతుందని,శాంతినగర్ లోని గోడౌన్ లో దంపు చేసుకొని,చుట్టుపక్కల గ్రామాలకు,సరఫరా చేసేవాడని,ఎక్కడెక్కడ చేశాడో వాటి వివరాలు కూడా తీసుకుంటున్నామన్నారు.నిందితుడు గంధం శ్రీనివాస్ గౌడ్ అదపులోకి తీసుకోని పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

# క్రీడ



## ఆస్ట్రేలియా కొంపముంచిన కివీస్..

### రేసులో శ్రీలంక!

బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను భారత్ 2–0తో కైవసం చేసుకుంది. కాన్పూర్ వేదికగా జరిగిన ఆఖరి టెస్టులో వర్షం కారణంగా దాదాపు రెండున్నర రోజుల ఆట కోల్పోయినప్పటికీ టీమిండియా గొప్పగా పోరాడి మ్యాచ్‌ను గెలుచుకుంది. 173.2 ఓవర్లలో ముగిసిన రెండో టెస్టులో ఏడు వికెట్ల తేడాతో బంగ్లాను చిత్తుగా ఓడించింది. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది నాలుగో చిన్న మ్యాచ్. ఈ విజయంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్తును టీమిండియా మరింత పదిలం చేసుకుంది. డబ్ల్యుటిసి పాయింట్ల పట్టికలో ప్రస్తుతం భారత్ 74.24 శాతంతో అగ్రస్థానంలో ఉంది. అయితే ఫైనల్ బెర్తు సాధించడానికి భారత్‌కు అవకాశాలు మెరుగ్గా ఉన్నప్పటికీ గ్యారెంటీ అయితే లేదు. మరో రెండు వారాల్లో ప్రారంభం కానున్న న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్, నవంబర్ ఆఖర్లో మొదలుకానున్న ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఫలితంపై భారత్ ఆధారపడాల్సి ఉంది. ఈ ఎనిమిది టెస్టు లో భారత్ విజయం సాధిస్తే 85.09 శాతంతో అ గ్రపీఠాన్ని కైవసం చేసుకుంటుంది. మిగిలిన జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా ముచ్చటగా మూడోసారి డబ్ల్యుటిసి ఫైనల్ చేరుకుంటుంది. అ యితే టీమిండియా నాలుగు విజయాలు, రెండు డ్రాలతో ఈ సైకిల్ ముగిస్తే 67.54 విజయ శాతానికి పడిపోతుంది. అప్పుడు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. మరోవైపు శ్రీలంక అనూహ్యంగా ఫైనల్ రేసులోకి వచ్చింది. ఇంగ్లండ, న్యూజిలాండ్ జట్లపై కలిపి హ్యాట్రిక్ విజయాలు సాధించి 55.56 విజయ శాతంతో మూడో స్థానానికి ఎగబాకింది. కివీస్ 0–2 ఓటమి ఆస్ట్రేలియాను పరోక్షంగా ప్రమాదంలోకి నెట్టింది. లంక ఫైనల్ బెర్తు అవకాశాలు గణనీయంగా పెంచుకుంది. శ్రీలంక ఇంకా నాలుగు టెస్టులు ఆడాల్సి ఉంది. స్వ దేశంలో ఆస్ట్రేలియాతో రెండు, దక్షిణాఫ్రికాలో రెండు మ్యాచ్‌లు ఆడనుంది. ఈ నాలుగింట్లో శ్రీ లంక 3–1తో గెలిచినా 61.54 విజయ శాతంతో ఈ డబ్ల్యుటిసి సైకిల్‌ను ముగిస్తుంది. ఈ గెలుపు శాతం టాప్2లో ఉండటానికి ఛాన్స్ ఉంది. ఈ నే పథ్యంలో ఫైనల్ బెర్తు కోసం ఆస్ట్రేలియా తప్పక విజయం సాధించాల్సిన పరిస్థితి ఏర్పడిం ది.ప్రస్తుతం ఆసీస్ 62.5 శాతం తో రెండో స్థా నంలో ఉంది. ఆడాల్సిన ఏడింట్లో గెలిస్తే 76.32 శాతంతో ముగిస్తుంది. అయితే శ్రీలంక చేతిలో ఆ సీస్ 0–2తో ఓడితే.. భారత్ చేతిలో ఒక్క టెస్టు కూ దా పరాజయం చవిచూడకుండా కనీసం 4–0తో కంగారూలు గెలవాల్సి ఉంటుంది. లంకపై కివీస్ గెలిస్తే ఆస్ట్రేలియాకు ఇంత ఒత్తిడి ఉండేది కాదు. టాప్2 కోసం భారత్, ఆసీస్ మధ్యే పోటీ ఉండేది.

## మనీలాండరింగ్ కేసులో అజహరుద్దీన్‌కు ఇడి సమన్లు



టీమిండియా మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజహరుద్దీన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) పరిధిలో జరిగిన అవకతవకల వ్యవహారానికి సంబంధించి గురువారం ఈడీ సమన్లు జారీ చేసింది. హెచ్‌సిఎ ప్రెసిడెంట్‌గా ఉన్న కాలంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు అజహరుద్దీన్ ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఉప్పల్ స్టేడియంకు సంబంధించి జనరేటర్లు, అగ్నిమాపక వ్యవస్థలు, ఇతర సామగ్రి కొనుగోళ్లకు సంబంధించి రూ.20 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో మనీలాండరింగ్ కేసులో ఇడి నుంచి తొలిసారి అజహరుద్దీన్ సమన్లు అందుకున్నారు. విచారణకు హాజరు కావాలని ఇడి నోటీసులు జారీ చేసింది. ఎసిబి నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి దర్యాప్తు మొదలుపెట్టింది. గతేడాది ఫిబ్రవరిలో అజహరుద్దీన్‌ను హెచ్‌సిఎ అధ్యక్ష పదవి నుంచి సుప్రీంకోర్టు తప్పించిన విషయం తెలిసిందే. అంతేగాక హెచ్‌సిఎ పనితీరును పరిశీలించేందుకు, సమస్యలను పరిష్కరించేందుకు రిటైర్డ్ జస్టిస్ ఎల్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీ ఏర్పాటు చేసింది. కాగా, గత హెచ్‌సిఏ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా అజహరుద్దీన్ పై కమిటీ అనర్హత వేటు వేసింది. ఏకకాలంలో హెచ్‌సిఎ, డెక్కన్ బ్లూస్ క్లబ్ అధ్యక్షుడిగా వ్యవహరించి నిబంధనలు ఉల్లంఘించినందు అనర్హత వేటు వేస్తున్నట్లు తెలిపింది. కాగా, మాజీ క్రికెటర్‌తో పాటు కాంగ్రెస్ నేత అయిన అజహరుద్దీన్ గత అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఇక క్రికెట్ కెరీర్ విషయానికొస్తే అజహరుద్దీన్ టీమిండియా సారథిగా కూడా బాధ్యతలు నిర్వర్తించాడు. 99 టెస్టులు, 334 వన్డేలు ఆడాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో 6,215 పరుగులు, వన్డేల్లో 9,378 పరుగులు సాధించాడు.

## బాబర్ అజామ్ రిటైర్మెంట్

### ఆ ఇద్దరిలో ఒకరికి కెప్టెన్సీ పగ్గాలు



పాకిస్థాన్ స్టార్ క్రికెటర్ బాబర్ అజామ్ తాజాగా రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఇప్పుడు ఆ జట్టు తదుపరి సారథిగా ఎవరు బాధ్యతలు చేపడుతారనే విషయం క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే టీ20 ప్రపంచకప్‌లో పేలవ ప్రదర్శన చేసిన పాక్ సేన, అమెరికా చేతిలో కూడా ఓడి సూపర్8కు కూడా చేరుకోలేక పోయింది. దీంతో ఈ గాయం నుంచి కోలుకుని తమను గట్టెక్కించే కెప్టెన్‌ను తమ జట్టుకు ఎంచుకోవాలని పాక్ చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇద్దరు ప్లేయర్ల పేర్లు ప్రస్తుతం పరిగణలో తీసుకోవాంటూ వాదనలు కూడా వస్తున్నాయి. అయితే తాజాగా ఈ విషయమై పాక్ మాజీ కెప్టెన్ యూనిస్ ఖాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు.ఫకార్ జమాన్ లేదా మహ్మద్ రిజ్వాన్ లలో ఒకరు కెప్టెన్ అవుతారంటూ అభిప్రాయపడ్డాడు. 'కెప్టెన్సీ నుంచి వైదొలగటం బాబర్ అజామ్‌కు ప్రయోజనకరంగా ఉంటుంది. సాధారణంగా మనం చాలాసార్లు పెద్ద ప్లేయర్‌కి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తాం కానీ అది తప్పు అని నేను నమ్ముతున్నాను. పాక్ తదుపరి సారథిగా మహ్మద్ రిజ్వాన్ లేకుంటే ఫకార్ జమాన్‌ను పరిగణించాల్సిందని నా అభిప్రాయం. పాక్ టీమ్ ఆస్ట్రేలియా పర్యటనలో బాగా రాణిస్తుందని నేను ఆశిస్తున్నాను. ప్రస్తుత జట్టులో యంగ్ ప్లేయర్లు కూడా ఉన్నారు. జట్టు ఎంపికలో కొన్ని సమస్యలను కచ్చితంగా పరిష్కరించాల్సిన అవసరం కూడా ఉంది. టెస్టు కోచ్‌గా ఉన్న జాసన్ గిల్లెస్పీతో కలిసి ఆడాను. అతను పాకిస్థాన్ జట్టును మెరుగుపరిచేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాడు' అని యూనిస్ ఖాన్ పేర్కొన్నాడు. మరోవైపు, పాకిస్థాన్ మూడు ఫార్మాట్లకు వేర్వేరు కెప్టెన్లను నియమిస్తుందనే ప్రచారం జరుగుతోంది. అక్టోబర్ 7 నుంచి ఇంగ్లాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌లో తలపడనున్న పాకిస్థాన్.. నవంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఆతిథ్య జట్టుతో మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడనుంది.

# రీల్

## నాని సినిమాలో 'కెజిఎఫ్' బ్యూటీ



నాచురల్ స్టార్ నాని నటిస్తున్న సీక్వెల్ మూవీ 'హిట్3' ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమాను దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కిస్తుండగా, ప్రేక్షకుల్లో ఈ సీక్వెల్ మూవీపై అప్పుడే అంచనాలు ఏర్పడ్డాయి. గతంలో వచ్చిన హిట్, హిట్2 చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్లుగా నిలిచాయి. దీంతో ఇప్పుడు హిట్3 ఎలాంటి విజయాన్ని అందుకుంటుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇక ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తున్నాడు. కాగా, ఈ సినిమాలో 'కేజీయఫ్' బ్యూటీ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా ఈ విషయాన్ని చిత్ర యూనిట్ అనౌన్స్ చేయడమే కాకుండా, ఆమెకు సంబంధించిన ఓ పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. నాని, శ్రీనిధి శెట్టిల జోడీ సూపర్‌గా ఉంటుందని అభిమానులు అంటున్నారు. ఇక ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, ఈ చిత్రాన్ని 2025 మే 1న వరల్డ్‌డ్‌గా గ్రాండ రిలీజ్ చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు.

## గేమ్ ఛేంజర్ రిలీజ్ పై నో క్లారిటీ!?




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియారా అద్వానీ అలాగే అంజలి హీరోయిన్స్ గా దర్శకుడు శంకర్ తెరకెక్కించిన భారీ చిత్రమే గేమ్ ఛేంజర్. మరి ఎన్నో అంచనాలు సెట్ చేసుకున్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్ అంతా చాలా ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్నారు. ఇక ఫైనల్ గా ఇప్పుడు వరుస అప్డేట్స్ వస్తుండడంతో వారంతా ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఇక ఈ సినిమా రిలీజ్ ని ఆల్రెడీ డిసెంబర్ కి ఫిక్స్ చేసేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ రిలీజ్ పై తుది క్లారిటీ మాత్రం రానున్న టీజర్ తో ఉంటుంది అని తెలుస్తోంది. అప్పటికి వచ్చే సినిమా ఔట్ పుట్ ని బట్టి సినిమా డిసెంబర్ క్రిస్మస్ బరిలో ఉంచాలా లేక సంక్రాంతికి విడుదల చెయ్యాలా అనేది డిసైడ్ చేయనున్నారట. మరి దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.




## 5న 'మట్కా' టీజర్

మెగా హీరో వరుణ్ తేజ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మట్కా' ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమాను దర్శకుడు కరుణ కుమార్ ప్రెస్టీజియస్ మూవీగా తెరకెక్కిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా రానున్న ఈ సినిమాలో వరుణ్ తేజ్ సరికొత్త మేకోవర్‌తో కనిపించనున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన ఈ మూవీ పోస్టర్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. కాగా, ఇప్పుడు ఈ సినిమా నుంచి టీజర్‌ను రిలీజ్ చేసేందుకు మేకర్స్ సిద్ధమయ్యారు. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను అక్టోబర్ 5న రిలీజ్ చేస్తున్నట్లు చిత్ర యూనిట్ తాజాగా ఓ పోస్టర్ ద్వారా వెల్లడించారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్ పాత్ర అల్టిమేట్‌గా ఉండబోతుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఇక ఈ సినిమాను అత్యంత భారీ బడ్జెట్ మూవీగా మేకర్స్ తెరకెక్కిస్తున్నారు ఈ సినిమాలో అందాల భామలు మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. జి.వి.ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డా.విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని నవంబర్ 14న గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు.

# తెలంగాణను స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతాం

✻ ఎల్ బి స్టేడియంలో ''సిఎం కప్ 2024''ను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ✻ మస్కట్..లోగో..పోస్టర్ల విడుదల



ప్రజాపక్షం / హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రాన్ని రాబోయే రోజుల్లో స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎల్ బి స్టేడియంలో గురువారం క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులతో కలిసి ''సిఎం కప్ 2024'' ను ప్రారంభించి మస్కట్..లోగో..పోస్టర్లను సిఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం కామన్వెల్త్ ,ఆఫ్రో ఏషియన్ గేమ్స్‌నిర్వహించి క్రీడలకు హైదరాబాద్ తలమానికంగా నిలబడిందన్నారు. తెలంగాణ వచ్చిన పదేళ్లలో రాష్ట్రంలో క్రీడలను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఈ క్రమంలో హైదరాబాద్ నగర యువత క్రీడల వైపు వెళ్లకుండా వ్యసనాలకు బానిసలుగా అవుతున్నారు.. ఇది తనకు బాధ కల్గిస్తోందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే క్రీడలకు వేదికగా తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ప్రముఖ క్రీడాకారిణి నిఖత్ జరీన్ ఓ మారుమూల ప్రాంతం నుంచి వచ్చి ఇండియాకు బాక్సింగ్‌లో తలమానికంగా నిలిచారని, ఈ క్రమంలో నిఖత్ జరీన్‌కు డిఎస్‌పి ఉద్యోగం కూడా ఇచ్చామన్నారు. తెలంగాణలో క్రీడల్లో రాణిస్తే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో అనడానికి నిఖత్ జరీనే నిదర్శనమన్నారు. నిఖత్ జరీన్ కే కాకుండా మరో క్రీడాకారుడిని ప్రొత్సహించామని, నిబంధనలు సడలించి మహ్మద్ సిరాజ్ కు డిఎస్పి ఉద్యోగం ఇచ్చామన్నారు. పివి సింధు, అజారుద్దీన్ లాంటి హైదరాబాదీలు దేశానికే పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టారన్నారు. ఫుట్ బాల్ కోచ్ రహీమ్ హైదరాబాద్ నగరానికి చెందిన వారు కావడం గర్వకారణంగా ఉందన్నారు. హైదరాబాద్ నగరం క్రీడలకు వేదిక కావాలని అండర్ 17 ఫుట్ బాల్ నేషనల్ టీం ను తెలంగాణ దత్తత తీసుకుంటోందని తెలిపారు. చిన్న దేశమైన దక్షిణ కొరియా ఒలంపిక్స్‌లో 36 పతకాలు సాధించిందని ఈ క్రమంలో తెలంగాణలో క్రీడలను ప్రోత్సహించడం కోసం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటిని ఏర్పాటు చేసి యంగ్ ఇండియా కోచింగ్ సెంటర్లను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మరీ ముఖ్యంగా దక్షిణ కొరియా కోచ్ లను ఇక్కడికి రప్పించి శిక్షణ ఇప్పిస్తామని సిఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. మతాలకు అతీతంగా అందరూ కలిసేది క్రీడా మైదానంలోనేనని, దేశ ప్రతిష్ఠను పెంచేది క్రీడా మైదానాలేనన్నారు. ఎల్బీ స్టేడియాన్ని అద్భుతమైన స్టేడియంగా తీర్చిదిద్దుతామని సిఎం వెల్లడించారు. యువత వ్యసనాల వైపు వెళ్లొద్దని, క్రీడల్లో రాణిస్తే దేశ ప్రతిష్టను ప్రపంచంలోనే పెంపొందించే అవకాశం ఉంటుందని పిలుపునిచ్చారు. 2028 ఒలింపిక్స్‌లో దేశం తరుపున తెలంగాణ క్రీడాకారులు గోల్డ్ మెడల్స్‌తీసుకురావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర క్రీడాకారులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చే బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిదేనన్నారు. 2018 ఎన్నికల్లో ఎంఎల్ఎ గా ఓడిపోయిన తాను అత్యంత పెద్ద లోక్ సభ నియోజకవర్గం మల్కాజ్ గిరి నుంచి ఎంపిగా విజయం సాధించానని, అదే 2018 న శాసన సభ్యుడిగా ఓడిపోయిన తాను 2023 న తెలంగాణ కు ముఖ్యమంత్రిని అయ్యానని, తెలంగాణకు సిఎం కావాలని తాను ఓ లక్ష్యం పెట్టుకుని దానిని సాధించానని , ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే లక్ష్యాన్ని పెట్టుకొని కష్టపడి పనిచేస్తే సాధించలేనిది ఏదీ లేదని వెల్లడించారు. క్రీడాకారులకు పూర్తి సహకారం రాష్ట్ర ప్రభుత్వం నుంచి వస్తుందని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు చెక్కులు అందజేశారు.

## ఇజ్రాయెల్ కాల్పుల విరమణ చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేయాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ



పట్నా : పాలస్తీనా, లెబనాన్‌లపై యుద్ధాన్ని ఆపి, ఇ జ్రాయెల్ కాల్పుల విరమణ ప్రకటించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞపి చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ డిమాండ్ చేశారు. యుద్ధోన్మాది ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడుతున్న పాలస్తీనా, లెబనాన్ దేశాలకు ఆయన సంఘీభావం ప్రకటించారు. సిపిఐ బిహార్ రాష్ట్ర కార్యదర్శి రామ్ నరేశ్ పాండేతో కలిసి పట్నాలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితిలో అనేక తీర్మానాలు చేసినప్పటికీ ఇజ్రాయెల్ మొండిగా వ్యవహరిస్తూ పాలస్తీనాపై, దానికి మద్దతు పలికే దేశాలపై క్షిపణులు ప్రయోగిస్తున్నదని విమర్శించారు. పునరావాస కేంద్రాలు, పాఠశాలలను కూడా లక్ష్యంగా చేసుకొని దాడి చేస్తోందని మండిపడ్డారు. దీంతో తీవ్రమైన ప్రాణ, ఆస్తి నష్టాలు వాటిల్లుతున్నాయన్నారు. నేపాల్ విధ్వంసం సృష్టించిన భారీ వర్షాలతో బిహార్‌లో వరదలు పోటెత్తాయని, దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధాని మోదీని నారాయణ డిమాండ్ చేశారు. వరద ప్రాంతాలలో మోదీ పర్యటించాలని కోరారు. ఇది అంతర్జాతీయ అంశమైనందున ప్రధానిపై మరింత బాధ్యత ఉన్నదన్నారు. బిహార్‌లోని 22 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని, ఈ ప్రభావం 12 లక్షల మందిపై పడిందన్నారు. గండక్, గోసీ, భాగమతి, మహానందా నదులతో పాటు ఉత్తర్ బిహార్‌లో మరికొన్ని నదుల వరదలతో లక్షల ఎకరాలలో పంటనష్టం జరిగిందని, అనేక మంది నిరాశ్రయులయ్యారని తెలిపారు. గత సెప్టెంబర్ మాసంలో 13 జిల్లాలు గంగానది వరద బారిన పడ్డాయన్నారు. నేపాల్‌ను నిందించడం తప్ప కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరద బాధితులకు సాయం పట్ల ఏమీ మాట్లాడడం లేవన్నారు. వరద పీడిత జిల్లాల్లో పర్యటించిన మొట్టమొదటి రాజకీయ పార్టీ సిపిఐ అని నారాయణ తెలిపారు. వరద ప్రాంతాలలో పర్యటించిన సిపిఐ బృందంలో తనతో పాటు బిహార్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రమోద్ ప్రభాకర్, మధుబని జిల్లా కార్యదర్శి మిథిలేశ్ ఝా, జాతీయ సమితి సభ్యులు రాజశ్రీ కిరణ్, దర్భంగా జిల్లా నేత నారాయణ్‌జీ ఝా ఉన్నారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించి, ఎకరానికి రూ.50వేలు పరిహారం ఇవ్వాలని, నిరాశ్రయులైన కుటుంబానికి పక్కా ఇల్లు ఇవ్వాలని, డిమాండ్ చేశారు.

## నయా దందా

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పుడు ఎలా మోసం చేస్తున్నారో అర్థం కాక కొత్త పథకంతో మోసం చేసే స్థాయికి సైబర్ నేరగాళ్లు ఎదుగుతున్నారు. తాజాగా యువకులను ఆకర్షించే ఓ విచిత్రమైన ఉద్యోగ ప్రకటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ధనిక కుటుంబాలకు చెందిన యువతులకు ప్రెగ్నెంట్ చేస్తే రూ.5 లక్షలు ఇస్తామని కొందరు బంపరాఫర్ ప్రకటించారు. ఇలాంటి ఆఫర్‌ను చాలామంది మగవాళ్లు, ముఖ్యంగా యువకులు కాదలనలేరు. ఈ విచిత్రమైన ప్రకటన చూసి ఒక యంగ్‌స్టర్ ఆ ప్రకటనలపై ఆసక్తి చూపించాడు. అయితే ఆ యువకుడికి తెలియని విషయం ఒకటి ఉంది. సైబర్ నేరగాళ్లు సృష్టించిన నకిలీ జాబ్ ఆఫర్ ఇది, పురుషులను సులభంగా బుట్టలో వేసుకోవచ్చని ఇలాంటి జాబ్ నోటిఫికేషన్ను పోస్ట్ చేశారు. ఆ విషయం తెలియని యువకుడు సైబర్ నేరగాళ్ల చేతిలో నిండా మోసపోయాడు. చివరికి చేసేదేమీ లేక ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.
యూపిలోని బకర్‌గంజ్ ఏరియాకు చెందిన అల్తాఫ్ అనే యువకుడు సోషల్ మీడియాలో ఒక ప్రకటన చూశాడు. ఆ అడ్వటైజ్‌మెంట్ ధనవంతుల కుటుంబాలకు చెందిన అమ్మాయిలను గర్భవతి చేస్తే రూ.5 లక్షలు ఇస్తామని, ఇతర సౌకర్యాలు కూడా కల్పిస్తామన్నారు. ఆ యాడ్లో ఫోన్ నంబర్ కూడా ఇచ్చారు. అల్తాఫ్ నంబర్కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.800 ముందుగా చెల్లించాడు. తర్వాత స్కామర్లు విదేశాలకు తీసుకెళ్లేందుకు అనుమతి తీసుకుని పేపర్ వర్క్ పూర్తి చేసేందుకు అంగీకరించారు. ఈ ప్రక్రియకు డబ్బులు అవసరమవుతాయని తెలిపారు. వారి మాటలు నమ్మిన అల్తాఫ్ మరో రూ.24 వేలు ఇచ్చాడు. ఆ తర్వాత మోసగాళ్లు మళ్లీ అల్తాఫ్‌ను సంప్రదించగా.. రూ. 3 లక్షలు ఇవ్వాలని బెదిరించారు. తాను మోసపోయానని గ్రహించాడు. రూ. 3 లక్షలు డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో అతనిపై కేసు పెట్టి జైలుకు పంపుతామని సైబర్ నేరగాళ్లు బెదిరించారు. పోలీసు అధికారులుగా నటించి భయపెట్టారు. దీంతో అల్తాఫ్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. యువకుడి ఫిర్యాదు విని పోలీసులు కూడా ఆశ్చర్యపోయారు. ఇలాంటి ఉద్యోగ ప్రకటనలను అంగీకరించవద్దని సైబర్ క్లెయిమ్ పోలీసులు ప్రజలను హెచ్చరిస్తున్నారు.

## 'నిఘా' రాబందు

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత వీడియోలు, ఫొటోలను చూస్తున్న స్థానికులకు దాని కాలికి జీపిఎస్ ట్రాకింగ్ ఉన్నట్లు గమనించారు. దీంతో ఆ రాబందు ఎక్కడిది, ఇక్కడికి ఎవరు పంపారు. అనే చర్చ పెద్ద ఎత్తున మొదలైంది. ఈవిషయం అటవీ అధికారుల దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. ఫొటోలు, వీడియోలు ఆధారంగా జిపిఎస్ ట్రాకింగ్ ఆధారంగా అడవుల్లో గాలింపు చర్యలు చేపట్టిన అటవి ఆధికారులు సమీప గుట్టల్లో రాబందు సంచారాన్ని గమనించి ఎట్టకేవకు పట్టుకుని చర్లలోని అటవీ కార్యాలయానికి తీసుకొచ్చి సంరక్షణలో ఉంచారు.
నిఘా రాంబందా ?
జిపిఎస్ ట్రాకింగ్, ఉన్న రాబందు చర్ల అటవీ ప్రాంతాల్లో సంచరించడంతో ఒక్క సారిగా అంతా ఆశ్చర్యానికి గురయ్యారు. ఎన్నడూ లేని విధంగా ఓ పక్షి జిపిఎస్ తో ఈ అడవుల్లో సంచరించడం ఇదే తొలిసారి అని అంతా అంటున్నారు. ఇది మావోయిస్టులు పంపినా పక్షా లేక, ఇతర ప్రాంతాలకు సంబంధించిన రాబందు దారితప్పి ఇక్కడి అడవుల్లోనికి చేరుకుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. ఈ మధ్య కాలంలో వరుస నష్టాలతో ఉన్న మావోయిస్టులు చర్ల మండలంతో పాటు ఆనుకుని ఉన్న ఛత్తీస్‌గడ్ అడువుల్లో ఉన్న సిఆర్‌పిఎఫ్ క్యాంపుల నిఘాను తెలుసుకునేందుకు పక్షికి శిక్షణ ఇచ్చి జిపిఎస్ ట్రాకింగ్‌ను అమర్చి పంపించారా అనేది అంతు పట్టడం లేదు. రాబందును ఆసీఫాబాద్ జిల్లా పావురాలగుట్టల వద్ద ఉన్న రాబందుల సంరక్షణ కేంద్రానికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## పేదలు ఎవరూ నష్టపోకుండా చూస్తాం:మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



ప్రజాపక్షం / హైదరాబాద్ : మూసీ రివర్ ఫ్రంట్ సుందరీకరణ పథకం వల్ల పేదలు ఎవరూ నష్టపోకుండా చూస్తామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. గురువారం ఆయన పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తో కలిసి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో 20 కి పైగా స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ మూసీ సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో అందరి అభిప్రాయాలను గౌరవిస్తామని తెలిపారు. ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసకోకుండా ఏకపక్షంగా వ్యవహరించవద్దని అధికార యంత్రాంగాన్ని ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని శ్రీధర్ బాబు గుర్తు చేసారు. మూసీ నదీ గర్భంలో ఇళ్లు నిర్మించుకున్న వారికి పునరావాసం కల్పిస్తామని, ఎవరినీ రోడ్ల పైకి పంపించే ప్రసక్తే లేదని అన్నారు. తెలిసో తెలియకో కొంత కాలంగా వారంతా మురుగునీటి ప్రవాహం పక్కన నివాసాలు నిర్మించుకున్నారని తెలిపారు. మూసీకి లక్ష క్యూసెక్కులకు పైగా భారీ వరద వచ్చినప్పుడు రివర్ బెడ్ లో ఉన్న ప్రజానీకానికి ప్రాణాపాయం, ఆస్తి నష్టం జరుగుతుందనేదే తమ ఆందోళన అని వివరించారు. బఫర్ జోన్ లో ఆక్రమణల తొలగింపు విషయంలో కూడా అందరి అభిప్రాయాలను సానుకూలంగా వింటామని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవనంతో పాటు రెండు వైపులా ఉన్న పురాతన ఆలయాలు, సంసకృతి చిహ్నాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని శ్రీధర్ బాబు అన్నారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు వల్ల నదీ పరివాహక ప్రాంతమంతా పర్యాటక కేంద్రంగా మారుతుందని తెలిపారు. వేల మంది స్థానికులకు ఉపాధి దొరుకుతుందని వివరించారు. ఎవరు రెచ్చగొట్టినా, ప్రలోభ పెట్టాలని చూసినా అనవసర ఆవేశాలకు పోవద్దని మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు హితవు చెప్పారు. వారికి ఏ ఆపద వచ్చినా ఆదుకోవాల్సింది ప్రభుత్వమేనని, రాజకీయంగా వాడుకోవాలని చూసేవారి వల్ల నష్టపోవడం తప్ప ఎటువంటి ఒరిగేది ఏమీ ఉండదని తెలిపారు. సమావేశంలో తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండరెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, ప్రొ. హరగోపాల్, ప్రొ. శాంతాసిన్హా, సజయ, సంధ్య, బ్రదర్ వర్ఘీస్, మీరా సంఘమిత్ర, బిలాల్ తదితరులు పాల్గొన్నారు

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com